
సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు
4th ANNIVERSARY



అయోధ్య రాంలాలా ఆలయంలోకి ముసుగుతో వచ్చిన మహిళ..

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | ఆదివారం 04 మే, 2025 | సంపుటి : 04 / సంచిక : 91/ పేజీలు : 8 / వెల : రూ.5/-

# ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద 'ముప్పు'..!!

**ఉగ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం**

- ఉగ్రవాదులు, వారి మద్దతుదారులపై కఠిన చర్యలు
- పహల్గాం దాడిపై మోదీ వ్యాఖ్యలు
- అంగోలా అధ్యక్షుడు జువా లోరెన్సోతో ప్రధాని మోదీ భేటీ
- సీమాంతర ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న
- పోరాటానికి అంగోలా మద్దతు పలికింది
- కఠినమైన, నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడానికి
- మేం కట్టుబడి ఉన్నాం : ప్రధాని మోదీ



**దిల్లీ:** ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు అని ప్రధాని మోదీ అన్నారు. దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. భారత పర్యటనలో ఉన్న అంగోలా అధ్యక్షుడు జువా లోరెన్సోతో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. అనంతరం వీరిద్దరూ కలిసి సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనను మోదీ ప్రస్తావించారు. "ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు. పహల్గాం దాడి నేపథ్యంలో సీమాంతర ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటానికి అంగోలా మద్దతు పలికింది. అందుకు ఆ దేశానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఉగ్రవాదులు, వారికి మద్దతు ఇచ్చేవారిపై కఠినమైన, నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడానికి మేం కట్టుబడి ఉన్నాం" అని మోదీ పునరుద్ఘాటించారు.

# సభకు జగన్ వచ్చుంటే...

**రాజధాని అమరావతి పనులు వెంటనే మొదలవుతాయి**

- జగన్ సభకు హాజరై ఉంటే రాజధాని అభివృద్ధిలో భాగస్వాములయ్యేవారు
- రాజధాని పనులకు ఇప్పటికే టెండర్లు పూర్తయ్యాయి
- ప్రధాని మోదీ ప్రారంభించడంతో పనులు రేపటి నుంచే మొదలవుతాయి
- రాజధాని విషయంలో ఆయన గతంలో చేసిన తప్పులు సరిదిద్దుకునే అవకాశం ఉండేది

అమరావతి పనులు త్వరలో ప్రారంభమవుతాయని మంత్రి టీజీ భరత్ తెలిపారు. జగన్ సభకు హాజరై ఉంటే రాజధాని అభివృద్ధిలో భాగస్వాములయ్యేవారని పేర్కొన్నారు ..2వ పేజీలో



## ఫ్యూచర్ సిటీగా రాజధాని అమరావతిని..

# నిర్మిస్తాం..!!


**అమరావతి అభివృద్ధిపై సీఎం చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు**

- అమరావతిపై ప్రజల నమ్మకాన్ని నిలబెడతా..
- ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు
- ప్రధానిమోదీ పర్యటన ఆసక్తికరంగా సాగింది
- అమరావతి సభ వేదిక నుంచి ఏపీలో రూ.58 వేల కోట్ల
- పనులకు మోదీ శ్రీకారం చుట్టారు
- ఏపీలో పలు ప్రాజెక్ట్‌లకు శకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- అమరావతి సభ కోసం ఏపీ ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టింది
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

2 లో

**అమరావతి :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతులమీదుగా రాజధాని అమరావతి పనులు పున: ప్రారంభమయ్యాయని ఆంధ్ర ప్ర దేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజలకు, రాజధాని రైతులకు, కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన ప్రభుత్వ యంత్రాంగానికి, అధికారులు, మంత్రులు, ప్రజాప్రతినిధులకు, కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లిన మీడియా, సోషల్ మీడియా వారికి కృతజ్ఞతాపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నానని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. ప్రజల సహకారంతో, కేంద్ర ప్రభుత్వ మద్దతుతో, పక్కా ప్రణాళికతో అందరికీ అవకాశాలు సృష్టించేలా, రాష్ట్రానికి చోదక శక్తిగా నిలిచేలా ఫ్యూచర్ సిటీగా రాజధాని అమరావతిని నిర్మిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి సాధించి తమకు అండగా ఉన్న ప్రజల నమ్మకాన్ని నిలబెడతామని అన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి పేరుపేరునా సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. కాగా.. అమరావతిలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిన్న(శుక్రవారం) పర్యటించారు. ప్రధానిమోదీ పర్యాటన ఆసక్తికరంగా సాగింది. అమరావతి సభ వేదిక నుంచి ఏపీలో రూ.58 వేల కోట్ల

అమరావతి అభివృద్ధిపై సీఎం చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అమరావతిపై ప్రజల నమ్మకాన్ని నిలబెడతామని ఉద్ఘాటించారు. ఫ్యూచర్ సిటీగా రాజధాని అమరావతిని నిర్మిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.





## నా మిత్రుడు చంద్రబాబుకు అమరావతిపై ఉన్న

# దార్శనికతను అభినందిస్తున్నా..

**అమరావతి భవిష్యత్ పట్టణ కేంద్రంగా ఆవిర్భవిస్తుంది**

- ఆంధ్రప్రదేశ్‌లోని నా సోదర, సోదరీమణుల మధ్య ఉండటం ఆనందంగా ఉంది
- ఇది ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథాన్ని మెరుగుపరుస్తుందని నేను విశ్వసిస్తున్నాను
- ఆంధ్రప్రదేశ్ ప్రజల సంక్షేమం పట్ల ఆయనకున్న నిబద్ధతను అభినందిస్తున్నాను
- రాష్ట్రానికి చోదక శక్తిగా నిలిచేలా ఫ్యూచర్ సిటీగా రాజధాని అమరావతిని నిర్మిస్తామన్నారు
- అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి సాధిస్తా..తమకు అండగా ఉన్న ప్రజల నమ్మకాన్ని నిలబెడతా..
- భారత ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా పోస్టు

**అమరావతి:** అమరావతి పనుల పునఃప్రారంభోత్సవం చేసిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. "అమరావతి అభివృద్ధిలో నూతన, చరిత్రాత్మక అధ్యాయాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోని నా సోదర, సోదరీమణుల మధ్య ఉండటం ఆనందంగా ఉంది. అమరావతి భవిష్యత్ పట్టణ కేంద్రంగా ఆవిర్భవిస్తుందని, ఇది ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథాన్ని మెరుగుపరుస్తుందని నేను విశ్వసిస్తున్నాను. నాకు మంచి మిత్రుడు, ముఖ్యమంత్రి చంద్రబాబుకు అమరావతి పట్ల ఉన్న దార్శనికత, ఆంధ్రప్రదేశ్ ప్రజల సంక్షేమం పట్ల ఆయనకున్న నిబద్ధతను అభినందిస్తున్నాను" అని మోదీ పేర్కొన్నారు రాజధాని అమరావతి పనుల పున: ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ఏపీ సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజలకు, రాజధాని రైతులకు, కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన ప్రభుత్వ యంత్రాంగానికి, అధికారులకు, మంత్రులకు, ప్రజాప్రతినిధులకు, కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లిన మీడియా, సోషల్ మీడియా వారికి కృతజ్ఞతాపూర్వక నమస్కారాలు తెలుపుతున్నట్లు చెప్పారు. ప్రజల సహకారంతో, కేంద్ర మద్దతుతో, పక్కా ప్రణాళికతో అందరికీ అవకాశాలు సృష్టించేలా, రాష్ట్రానికి చోదక శక్తిగా నిలిచేలా ఫ్యూచర్ సిటీగా రాజధాని అమరావతిని నిర్మిస్తామన్నారు. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి సాధిస్తామని చెప్పారు. తమకు అండగా ఉన్న ప్రజల నమ్మకాన్ని నిలబెడతామని అన్నారు.

## రేషన్‌కార్డుదారులకు నో చింత..

# గడువు పెంచిన సర్కార్



# అమరావతి అభివృద్ధి చెందడం తథ్యం

- ఐదేళ్ల వైకాపా పాలనలో అప్పుల కుప్పగా మారిన రాష్ట్రాన్ని తిరిగి స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మార్చే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంది
- అమరావతి పునఃప్రారంభ వేడుక విజయవంతం కావడం పట్ల సంతోషం వ్యక్తం
- ఏపీని అన్ని విధాల ఆదుకుంటామని ప్రజలకు భరోసా ఇచ్చిన ప్రధానికి కృతజ్ఞతలు
- కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూనే.. అభివృద్ధికి పెద్దపీట

: భాజపా ఎమ్మెల్యేలు

**విజయవాడ:** ఐదేళ్ల వైకాపా పాలనలో అప్పుల కుప్పగా మారిన రాష్ట్రాన్ని తిరిగి స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మార్చే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుందని భాజపా ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఆదినారాయణ రెడ్డి స్పష్టం చేశారు. మరో ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజుతో కలిసి ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడారు. అమరావతి పునఃప్రారంభ వేడుక విజయవంతం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఏపీని అన్ని విధాల ఆదుకుంటామని రాష్ట్ర ప్రజలకు భరోసా ఇచ్చిన ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో అమరావతి అభివృద్ధి చెందడం తథ్యమని విష్ణుకుమార్ రాజు తెలిపారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూనే.. అభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు.

## పాక్‌పై భారత్

# కఠిన చర్యలు

**అన్ని రకాల మెయిల్స్, పార్సిళ్ల ఎక్స్ఛేంజీ నిలిపివేత**

పాకిస్థాన్ నుంచి భారత్‌కు వచ్చే అన్ని రకాల మెయిల్స్, పార్సిళ్ల ఎక్స్ఛేంజీ నిలిపివేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

పూర్తి వివరాలు 2వ పేజీలో

# రేషన్‌కార్డుదారులకు నో చింత.. గడువు పెంచిన సర్కార్

**ఏపీలో రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. ఈ కేవైసీ చేసుకునేందుకు గడువును పెంచుతూ నిర్ణయం తీసుకుంది సర్కార్.**

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో రేషన్‌కార్డు దారులకు ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. కొత్త రేషన్‌కార్డులను జారీ చేసేందుకు కసరత్తు చేపట్టిన సర్కార్.. కార్డుల జారీకి ముందు రేషన్‌కార్డుకు ఈ కేవైసీ ప్రక్రియను మొదలుపెట్టింది. ఇందుకోసం ఓ గడువును కూడా విధించింది. ఏప్రిల్ 30 వరకు రేషన్ కార్డు ఈ కేవైసీ చేసుకునేందుకు గడువు విధించింది సర్కార్. అయితే ఏప్రిల్ 30 తేదీ దాటినప్పటికీ కొందరు ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయలేదు. పలు కారణాలతో ప్రజలు ఈ కేవైసీని పూర్తి చేయలేకపోయారు. ఈ క్రమంలో ఇలాంటి వారికి కోసం ప్రభుత్వం తీపికబురు చెప్పింది. ఈ కేవైసీనీ చేసుకునేందుకు గడువును పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ గడువును జూన్ 30 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు చేసింది. ఆ గడువు లోపు ఈకేవైసీని పూర్తి చేయాలని స్పష్టం చేసింది. కాగా.. బోగస్ కార్డులను ఏరివేయడంతో పాటు రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఉండేందుకు ఈ కేవైసీ ప్రక్రియను తీసుకువచ్చింది ప్రభుత్వం. అందులో భాగంగానే జనవరిలోనే ఈకేవైసీపీ ప్రక్రియను ప్రారంభించింది. ఈకేవీసీ పూర్తి చేసుకునేందుకు ఏప్రిల్ 30 వరకు గడువు విధిస్తూ.. ఆలోపు ఈ ప్రక్రియను పూర్తి చేయని పక్షంలో రేషన్ సరుకులు నిలిపివేస్తామని అధికారులు ప్రకటనలు ఇచ్చారు. రేషన్‌కార్డులు ఉన్న వారు రేషన్ డీలర్లు, ఎండీయూ వాహనాల వద్దకు వెళ్లి ఈ కేవైసీ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. అలాగే ఆన్‌లైన్‌లో కూడా ఈ కేవైసీని చేసుకునే



విధానాన్ని కూడా అమలులోకి తీసుకొచ్చారు. అయితే కొన్ని కారణాల వల్ల చాలా మంది ఈకేవైసీని పూర్తి చేయలేకపోయారు. అలాంటి వారి కోసమే మరో రెండు నెలల పాటు గడువును పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది ఏపీ ప్రభుత్వం.

**కారణాలు ఇవే..** ఆన్‌లైన్‌లో ఈకేవైసీని చేసుకునేందుకే చాలా మంది ముందుకు వచ్చారు. అయితే చాలా గ్రామాల్లో ఇంటర్నెట్ సౌకర్యం సరిగా లేక ఇబ్బందులు పడ్డారు. దీంతో రేషన్ డీలర్లపైనే ఆధారపడాల్సి వచ్చింది. కానీ ఈకేవైసీ చేసేందుకు కొందరు రేషన్ డీలర్లు డబ్బులు డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. అలాగే ప్రజలు వెళ్లే సమయానికి రేషన్ షాపులు క్లోజ్ అవడం కూడా ఒక కారణమనే చెప్పుకోవచ్చు. అంతే కాకుండా చాలా మంది విద్యార్థులు వేరే ప్రాంతాల్లో ఉంటూ చదువకోవడం వల్ల కూడా వారు ఈ కేవైసీని చేసుకోలేకపోయారు. ఈ సమస్యలన్నీ ప్రభుత్వం దృష్టికి రావడంతో ఈకేవైసీ చేసుకునేందుకు గడువు పెంచాలని నిర్ణయించింది. అందులో భాగంగా జూన్ 30 వరకు ఈకేవైసీ చేసుకునేందుకు వెసులుబాటు కల్పించింది. ప్రతీ ఒక్కరు కూడా ఈ కేవైసీ చేసుకునేలా చూస్తామని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు చెబుతున్నారు. అంతే కాకుండా చాలా ప్రాంతాల్లో ప్రజలు వేరే ఇళ్లకు వెళ్లిపోవడంతో వీరంతా కూడా ఈ కేవైసీ చేసుకోవాల్సి ఉంది. వీరంతా కూడా వారు ఎక్కడైతే రేషన్ తీసుకుంటారో అక్కడే ఈ కేవైసీ చేసుకోవచ్చని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జూన్ 30 లోపు ఈ కేవైసీని మీ దగ్గరలోని రేషన్ డీలర్ల వద్ద లేదా ఎండీయూ వాహనాల వద్దకు వెళ్లి పూర్తి చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ముమ్ముందు ఈ కేవైసీ ఉంటే రేషన్ సరుకులు పొందే అవకాశం ఉంటుందని.. లేకపోతే రేషన్ సరుకులు నిలిచిపోయే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. సో.. ఇప్పటి వరకు ఈకేవైసీ చేసుకోని వారు వెంటనే ఆ ప్రక్రియను పూర్తి చేసి రేషన్ సరుకులు పొందండి.

## ఫ్యూచర్ సిటీగా రాజధాని అమరావతిని నిర్మిస్తాం

**(మొదటిపేజి తరువాయి)** పనులకు మోదీ శ్రీకారం చుట్టారు. ఏపీలో పలు ప్రాజెక్ట్‌లకు శకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అమరావతి సభకు ఏపీలోని వివిధ జిల్లాల నుంచి రైతులు, ప్రజలు భారీగా తరలివచ్చారు. అమరావతి సభ కోసం ఏపీ ప్రభుత్వం పటిష్ఠ భద్రతా చర్యలు చేపట్టింది. జిల్లాల నుంచి ప్రజలను తీసుకురావడానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## సభకు జగన్ వచ్చుంటే...

**రాజధాని అమరావతి పనులు వెంటనే మొదలవుతాయి**

**జగన్ సభకు హాజరై ఉంటే రాజధాని అభివృద్ధిలో భాగస్వాములయ్యేవారు**

**రాజధాని పనులకు ఇప్పటికే టెండర్లు పూర్తయ్యాయి**

**ప్రధాని మోదీ ప్రారంభించడంతో పనులు రేపటి నుంచే మొదలవుతాయి**

**రాజధాని విషయంలో ఆయన గతంలో చేసిన తప్పులు సరిదిద్దుకునే అవకాశం ఉండేది**

**అమరావతి పనులు త్వరలో ప్రారంభమవుతాయని మంత్రి టీజీ భరత్ తెలిపారు. జగన్ సభకు హాజరై ఉంటే రాజధాని అభివృద్ధిలో భాగస్వాములయ్యేవారని పేర్కొన్నారు**



**అమరావతి :** రాజధాని అమరావతి పనులు వెంటనే మొదలవుతాయని మంత్రి టీజీ భరత్ చెప్పారు. 'రాజధాని పనులకు ఇప్పటికే టెండర్లు పూర్తయ్యాయి. ప్రధాని మోదీ ప్రారంభించడంతో పనులు రేపటి నుంచే మొదలవుతాయి. ప్రధాని సభకు వైఎస్ జగన్ వచ్చి ఉంటే.. అమరావతి నిర్మాణంలో భాగస్వాములయ్యే వారు. రాజధాని విషయంలో ఆయన గతంలో చేసిన తప్పులు సరిదిద్దుకునే అవకాశం ఉండేది' అని మంత్రి భరత్ మీడియాతో వ్యాఖ్యానించారు.


## హైదరాబాద్-విజయవాడ మధ్య ఆరులైన్ల రహదారికి ప్రయత్నాలు : కిషన్‌రెడ్డి

**హైదరాబాద్:** మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రోడ్ల నిర్మాణం వేగవంతమైందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గత పదేళ్లుగా జాతీయ రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ 33 జిల్లాల్లో 32 జిల్లాల నుంచి జాతీయ రహదారులు వెళ్తున్నట్లు చెప్పారు. "రోడ్లు అభివృద్ధి చెందినప్పుడే పెట్టుబడులు వస్తాయి. రహదారుల అనుసంధానం అన్నిటికంటే ముఖ్యమైనది. అందుకే వాజ్‌పేయీ హయాంలో ఎన్డీయే ప్రభుత్వం 'స్వర్ణ చతుర్భుజి' పథకాన్ని తీసుకొచ్చింది. 2004లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దానిని నిలిపివేసింది. రోడ్ల నిర్మాణంపై రూ.లక్షల కోట్లు ఎందుకని ఆనాడు విమర్శించారు. 2014లో తెలంగాణలో 2,500 కి.మీ మేర జాతీయ రహదారులు ఉండేవి. పదేళ్ల తర్వాత అవి 5,200 కిలోమీటర్లకు చేరుకున్నాయి. తెలంగాణలో రింగ్ రోడ్ల అభివృద్ధి జరుగుతోంది. అనుసంధానం కోసం మోదీ ప్రభుత్వం ఎక్కువ నిధులు ఖర్చు పెడుతోంది. పెట్టుబడులు వచ్చే అవకాశం ఉన్న అన్ని ప్రాంతాలకు రహదారులు నిర్మిస్తున్నాం. హైదరాబాద్-శ్రీశైలం మధ్య ప్రయాణ సమయం తగ్గించేలా రోడ్ల నిర్మాణం చేపడుతున్నాం. హైదరాబాద్-విజయవాడ మధ్య ఆరు లైన్ల రహదారికి యత్నిస్తున్నాం" అని కిషన్‌రెడ్డి తెలిపారు

## అయోధ్య రాంలాలా ఆలయంలోకి ముసుగుతో వచ్చిన మహిళ..

**ఆరా తీయగా..!**

పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత దేశవ్యాప్తంగా ప్రముఖ ప్రాంతాల్లో భద్రతా కట్టుదిట్టం చేశారు. ఈ క్రమంలోనే ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలోని రామ జన్మభూమి ఆలయం వద్ద భద్రత



మరింత కఠినతరం చేశారు. అయితే, అయోధ్యలో శుక్రవారం(మే 2) అనుమానాస్పదంగా ఉన్న ఒక ముస్లిం మహిళను భద్రతా సిబ్బంది అదుపులోకి తీసుకోవడం కలకలం రేపింది. మహారాష్ట్రకు చెందిన ఇరిమ్ అనే మహిళ రామ్ లల్లాను చూడటానికి అయోధ్యకు వచ్చింది.

అయోధ్య రాంలాలా ఆలయంలోకి ముసుగుతో వచ్చిన మహిళ.. ఆరా తీయగా..!

పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత దేశవ్యాప్తంగా ప్రముఖ ప్రాంతాల్లో భద్రతా కట్టుదిట్టం చేశారు. ఈ క్రమంలోనే ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలోని రామ జన్మభూమి ఆలయం వద్ద భద్రత మరింత కఠినతరం చేశారు. అయితే, అయోధ్యలో శుక్రవారం(మే 2) అనుమానాస్పదంగా ఉన్న ఒక ముస్లిం మహిళను భద్రతా సిబ్బంది అదుపులోకి తీసుకోవడం కలకలం రేపింది. మహారాష్ట్రకు చెందిన ఇరిమ్ అనే మహిళ రామ్ లల్లాను చూడటానికి అయోధ్యకు వచ్చింది. అయోధ్య పోలీసులు రామమందిర ప్రాంగణంలో అనుమానాస్పద ముస్లిం మహిళను అదుపులోకి తీసుకున్నారు. ఆమె రాంలాలా దర్శనం తర్వాత ప్రాంగణం నుండి బయటకు వెళుతుండగా, భద్రతా అధికారులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఎగ్జిట్ గేట్ వద్ద భద్రతా సిబ్బంది ప్రశ్నించినప్పుడు ఆ మహిళ దురుసుగా ప్రవర్తించింది. దీంతో ఏదో అనుమానాస్పద కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు కనిపించింది. దీంతో ఇది గమనించిన భద్రతా సిబ్బంది అనుమానం వచ్చింది. వెంటనే సదరు మహిళను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఇరిమ్ అనే ఈ మహిళ శుక్రవారం మధ్యాహ్నం ఇతర భక్తులతో కలిసి రాంలాలాను సందర్శించడానికి వచ్చింది. ఆమె దర్శనం తర్వాత తిరిగి వస్తుండగా, నిష్క్రమణ మార్గంలో ఉన్న భద్రతా సిబ్బంది ఆమె ప్రవర్తనలో ఏదో వింతను గమనించారు. తల, ముఖం నీలిరంగు వస్త్రంతో కప్పుకున్న ఈ మహిళ కదలికలు సాధారణంగా అనిపించలేదు. భద్రతా సిబ్బంది ఆమెను ప్రశ్నించినప్పుడు, ఆమె అసౌకర్యానికి గురై భద్రతా సిబ్బందితో వాగ్వివాదానికి దిగింది. ఈ విషయం అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే, అధికారులకు సమాచారం అందించారు. సదరు మహిళను రామ జన్మభూమి పోలీస్ స్టేషన్‌కు తరరలించారు. అక్కడ పోలీసులు, నిఘా సంస్థలు ఆమెను విచారించడం ప్రారంభించాయి. విచారణ సమయంలో, స్పష్టమైన సమాధానాలు ఇవ్వడానికి బదులుగా, ఆ మహిళ అస్పష్టమైన సమాధానాలు ఇవ్వడంతో అనుమానం మరింత బలపడింది. పోలీసులు ఆమె విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకున్నారు. అయితే, ఈ మొత్తం సంఘటనపై, రామ జన్మభూమి పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జ్ ఇన్‌స్పెక్టర్ అభిమన్యు శుక్లా ఒక ప్రకటన చేస్తూ, ఏ మహిళను పోలీస్ స్టేషన్‌కు తీసుకురాలేదని, విచారణ ఆవరణలోనే జరిగే అవకాశం ఉందని అన్నారు. అదే సమయంలో ఆ మహిళ పేరు, చిరునామాను ధృవీకరిస్తున్నట్లు ఏరియా ఆఫీసర్ అయోధ్య అశుతోష్ తివారీ ధృవీకరించారు. ఇప్పటివరకు ఎటువంటి అభ్యంతరకరమైన వస్తువు లేదా కార్యాచరణ గుర్తించలేదు, కానీ పూర్తి జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం, పోలీసులు, నిఘా సంస్థలు ఆ మహిళ నిజంగా భక్తురాలా లేదా ఏదైనా కుట్రలో భాగమా అని తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు

# పాక్‌పై భారత్ కఠిన చర్యలు..

## అన్ని రకాల మెయిల్స్, పార్సిళ్ల ఎక్స్ఛేంజీ నిలిపివేత

**పాకిస్థాన్ నుంచి భారత్‌కు వచ్చే అన్ని రకాల మెయిల్స్, పార్సిళ్ల ఎక్స్ఛేంజీ నిలిపివేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.**


పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ పాకిస్థాన్‌పై దౌత్య, వాణిజ్య పరమైన పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా పాక్‌కు మరో షాక్ ఇచ్చింది. ఆ దేశం నుంచి వాయు, ఉపరితల మార్గాల ద్వారా భారత్‌కు వచ్చే అన్ని రకాల మెయిల్స్, పార్సిళ్ల ఎక్స్ఛేంజీ నిలిపివేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆ దేశం నుంచి భారత్‌కు వచ్చే అన్ని ప్రత్యక్ష, పరోక్ష దిగుమతులపై నిషేధం విధించిన అనంతరం ఈ నిర్ణయాన్ని వెల్లడించింది. మరోవైపు, పాకిస్థాన్‌తో సముద్ర రవాణా మార్గాలను భారత్ మూసివేసింది. ఆ దేశ జెండాతో ఉన్న ఓడలు భారత పోర్టుల్లోకి రాకుండా కేంద్రం నిషేధం విధించింది. ఈ ఆంక్షలు తక్షణమే అమల్లోకి వస్తాయని వెల్లడించింది. అటు భారత ఓడలు కూడా పాక్ పోర్టుల్లోకి వెళ్లకూడదని స్పష్టం చేసింది. ఇప్పటికే పాక్ విమానాలకు మన గగనతలాన్ని మూసివేసిన సంగతి తెలిసిందే. అంతే కాకుండా పాకిస్థాన్‌కు ఎలక్ట్రానిక్స్, ఈ-కామర్స్ వస్తువుల ఎగుమతిని పరిమితం



చేయాలని భారత్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. వాటిపై ఆంక్షలు విధించే దిశగా యోచన చేస్తున్నట్లు సమాచారం. పహల్గాంలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోవడంతో భారత్ ఈ చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా మొదట సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడంతో పాటు పాక్ పౌరులు తక్షణమే భారత్‌ను విడిచివెళ్లాలని ఆదేశించింది. దాయాది దేశంపై ఆర్థిక దాడులకూ ప్రణాళికలు రచిస్తోంది. ఎఫ్ఏటీఎఫ్ గ్రే లిస్టులోకి మళ్లీ పాకిస్థాన్‌ను తీసుకువచ్చేలా చేయడం అందులో ఒకటి కాగా.. పాకిస్థాన్‌కు సహాయ ప్యాకేజీ ప్రకటించిన అంతర్జాతీయ ద్రవ్య నిధిపై ఒత్తిడి పెంచడం మరొకటి. ఈ రెండింటిలో భారత్ విజయం సాధిస్తే.. అది పాకిస్థాన్‌కు శరాఘాతమే అవుతుందని నిపుణులు పేర్కొంటున్నారు

## రాగి పాత్రల్లో నీరు తాగితే...

# 7 అద్భుతమైన ప్రయోజనాలు



**మన ఆరోగ్యానికి తాగునీరు ఎంత ముఖ్యమో దానిని నిల్వ చేసే విధానం కూడా అంతే ముఖ్యం. రాగి పాత్రలో ఉంచిన నీరు తాగితే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..**

వేసవిలో హైడ్రేటెడ్‌గా ఉండటం చాలా ముఖ్యం. మన ఆరోగ్యానికి తాగునీరు ఎంత ముఖ్యమో దానిని నిల్వ చేసే విధానం కూడా అంతే ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. రాగి పాత్రలో ఉంచిన నీరు తాగితే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**క్యాన్సర్‌ను నివారిస్తుంది**

రాగి కేవలం మెరిసే లోహం మాత్రమే కాదు. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉంది. ఒక అధ్యయనం ప్రకారం, క్యాన్సర్‌ను నివారించడంలో రాగి కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు చెబుతున్నారు. రాగి క్యాన్సర్ అభివృద్ధి ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. ఈ ప్రాణాంతక వ్యాధికి వ్యతిరేకంగా పోరాటంలో రాగి ఎంతగానో ఉపయోగపడుతుంది.

**గుండె ఆరోగ్యానికి మంచిది**

అధిక రక్తపోటు అనేది ఒక సాధారణ సమస్య, ముఖ్యంగా వేసవి నెలల్లో వేడి వల్ల రక్త నాళాలు కుంచించుకుపోతాయి. రాగి రక్త నాళాల విస్తరణకు సహాయపడటం ద్వారా రక్తపోటును నియంత్రిస్తుందని నిపుణులు కనుగొన్నారు. గుండెపై ఒత్తిడిని తగ్గిస్తుంది. మీ హృదయ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి రాగి ఎంతగానో సహాయపడుతుంది.

**థైరాయిడ్ గ్రంథికి ప్రయోజనాలు**

థైరాయిడ్ గ్రంథి సరైన పనితీరుకు రాగి చాలా అవసరం. ఎందుకంటే, ఇది థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తిని సులభతరం చేస్తుంది. రాగి పాత్రల నుండి నీరు తాగడం ద్వారా మీ థైరాయిడ్ గ్రంథి ఉత్తమంగా పనిచేయడానికి అవసరమైన మద్దతును ఇస్తుంది. తద్వారా మెరుగైన జీవక్రియ, శక్తి సమతుల్యతను ప్రోత్సహిస్తుంది.

**రక్తహీనతను నివారిస్తుంది**

రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలు తక్కువగా ఉండటం వల్ల కలిగే రక్తహీనత మిమ్మల్ని అలసట, నీరసంగా అనిపించేలా చేస్తుంది. మీరు తీసుకునే ఆహారం నుండి ఇనుమును గ్రహించడంలో రాగి కీలక పాత్ర పోషిస్తుంది. మీ శరీరం అంతటా ఆక్సిజన్‌ను రవాణా చేయడానికి బాధ్యత వహించే అణువు అయిన హిమోగ్లోబిన్ ఉత్పత్తికి ఇనుము చాలా అవసరం. ఇనుము శోషణను పెంచడం ద్వారా, రాగి రక్తహీనత లక్షణాలను నివారించడానికి, తగ్గించడానికి సహాయపడుతుంది.

**ఆర్థరైటిస్‌కు సహాయపడుతుంది**

వేసవి వేడి ఆర్థరైటిస్ లక్షణాలను పెంచుతుంది. కీళ్ల నొప్పులు, వాపులను మరింత స్పష్టంగా చేస్తుంది. రాగిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి ఆర్థరైటిస్‌తో సంబంధం ఉన్న కీళ్ల నొప్పులు, దృఢత్వాన్ని తగ్గించడంలో సహాయపడతాయి.

**సహజ యాంటీబయాటిక్**

రాగి శక్తివంతమైన యాంటీమైక్రోబయల్ లక్షణాలను ప్రదర్శిస్తుంది. ఇది సహజ యాంటీబయాటిక్‌గా మారుతుంది. రాగి పాత్రలలో నీటిని నిల్వ చేయడం వల్ల హానికరమైన బ్యాక్టీరియా చనిపోతుంది.

**జీర్ణక్రియకు సహాయపడుతుంది**

మంచి జీర్ణక్రియ అనేది మొత్తం ఆరోగ్యం, శ్రేయస్సుకు మూలస్తంభం. ఆహారాన్ని విచ్ఛిన్నం చేయడానికి, పోషకాలను గ్రహించడానికి అవసరమైన జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తికి రాగి సహాయపడుతుంది. రాగి పాత్రల నుండి నీరు తాగడం ద్వారా, మీరు మెరుగైన జీర్ణక్రియను ప్రోత్సహించవచ్చు. అజీర్ణం, ఉబ్బరం, మలబద్ధకం వంటి సాధారణ జీర్ణ సమస్యలను తగ్గించవచ్చు.

## వారికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు..

**తప్పు జరిగిందని తెలిస్తే...**

**రాష్ట్రంలో ఇళ్లు లేని నిజమైప నిరుపేదలకు ఇళ్లు కట్టించే లక్ష్యంతోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నిజమైన అర్హులకు మాత్రమే ఈ పథకం వర్తించాలని అధికారులకు తెలిపారు. ఇళ్ల కేటాయింపులో ఎక్కడ తప్పు జరగకుండా చూసే బాధ్యత ఇంజనీర్లదేనని మంత్రి అన్నారు.**



రాష్ట్రంలో ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్లు కట్టించాలనే లక్ష్యంతోనే తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అయితే నిజమైన అర్హులకు మాత్రమే ఈ పథకం వర్తించాలని అధికారులను మంత్రి పొంగులేటి సూచించారు. ఇందులో ఎక్కడా తప్పు జరగకుండా చూసే బాధ్యత ఇంజనీర్లదేనని మంత్రి అన్నారు. న్యాక్‌లో శిక్షణ పూర్తి చేసుకొని రిజిస్ట్రేషన్ల శాఖలో పదోన్నతి పొందిన వారికి ఆర్డర్ కాపీలు అందజేసి సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. న్యాక్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న 390 మంది అసిస్టెంట్ ఇంజనీర్లు రిజిస్ట్రేషన్ల శాఖలో పదోన్నతలు పొందారు. ఈ సందర్భంగా న్యాక్ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి తెలంగాణ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. న్యాక్‌లో శిక్షణ పూర్తి చేసుకొని రిజిస్ట్రేషన్ల శాఖలో పదోన్నతల పొందిన వారికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆర్డర్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ శాఖలో పదోన్నతి పొందిన ఇంజనీర్లు గృహ నిర్మాణ శాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. తప్పు జరిగిందని తెలిస్తే చర్యలు తీసుకుంటాం అన్నారు. ఇక ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు విషయంలో అధికారులు బాధ్యతతో పనిచేయాలన్నారు. నిజమైన నిరుపేదలు, లబ్ధిదారులకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలన్నారు. ఇళ్ల కేటాయింపుయ విషయంలో ఎక్కడా, ఎలాంటి తప్పు జరగకుండా చూసుకునే బాధ్యత ఇంజనీర్లదేనని ఆ యన తెలిపారు. తప్పు జరిగిందని తెలిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ మేరకు ఒక టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. ఎక్కడైనా తప్పు జరిగితే ఆ టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయాలని మంత్రి సూచించారు.

## ఓదెలలో అనుమానాస్పదంగా ఆరుగురు వ్యక్తులు..

**ఆపి బ్యాగులు చెక్ చేయగా..**




జల్సాలకు అలవాటు పడి మత్తు పదార్థాలు అమ్మి, సొమ్ము చేసుకుంటున్న ముఠాను పట్టుకున్నారు పెద్దపల్లి పోలీసులు. వివరాల్లోకి వెళ్తే.. పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం పోత్కపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో 4,80,000 రూపాయలు విలువ గల తొమ్మిదిన్నర కేజీల గంజాయిను తరలిస్తున్న ఆరుగురు వ్యక్తులను చాకచక్యంగా పట్టుకున్నామని అన్నారు పెద్దపల్లి డిసిపి కరుణాకర్. గంజాయి విక్రయిస్తున్న ఆరుగురు నిందితులను పోత్కపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని, అంతర్గాం సమీప గ్రామాలకు చెందిన ఆరుగురు వ్యక్తులు ఒడిస్సా రాష్ట్రం నుండి 2500 రూపాయలకు కిలో చొప్పున గంజాయిని కొనుగోలు చేసి, రైలు మార్గంలో తరలించి, పెద్దపల్లి జిల్లాలో విక్రయించేందుకు వెళుతుండగా పోత్కపల్లి పోలీసులు వల పన్ని పట్టుకున్నారు. కూలీలు, విద్యార్థులను టార్గెట్‌గా చేసుకొని ఒడిస్సా రాష్ట్రం నుండి గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి ఈ ప్రాంతానికి తీసుకొచ్చి వ్యాపారంగా మలుచుకున్నారు ఈ ఆరుగురు వ్యక్తులు. కాగా, వీరి వద్ద నుండి 9. 64 కిలోల గంజాయి, మోటార్ సైకిల్, రెండు సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు డిసిపి కరుణాకర్.

మంత్రి సత్య కుమార్ కు పీఎం మోడీ చిత్రపటాన్ని అందించిన

# మండల టిడిపి నాయకులు

**సీతారామపురం మే 03 సూర్య న్యూస్** వింజమూరు మండల కేంద్రంలో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించడానికి శనివారం



వింజమూర్ కి వచ్చిన రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ ను ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యుడు కాకర్ల సురేష్ సమక్షంలో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటాన్ని మండల టిడిపి నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా మండల టిడిపి కోఆర్డినేటర్ చింతల శ్రీను సీతారామపురం ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది కొరత మరియు ఆరోగ్య కేంద్రంలో అసంపూర్ణంగా ఉన్న పరికరాలు ఆక్సిజన్ కు సంబంధించిన పరికరాలు మొదలగు వస్తువులు సమకూర్చి మారుమూల మెట్ట ప్రాంతమైన సీతారామపురం మండల ప్రజలకు ఆరోగ్యం పరంగా అన్ని అవసరాలను అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ నాయకుడు నేలటూరి జాషువా, మండల టిడిపి నాయకుడు గాజులపల్లి చంద్ర రెడ్డి, మండల జనసేన నాయకుడు భోగినేని కాశిరత్తయ్య (గాంధీ), మండల యువ నాయకుడు పసుపులేటి వికాస్ బాబు తదితరులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ సొసైటీ నూతన మేనేజింగ్

# కమిటీ సభ్యుల నియామకం

**గోరంట్ల మే 03 సూర్య న్యూస్** పట్టణానికి చెందిన ముగ్గురికి రెడ్ క్రాస్ సొసైటీ కమిటీ సభ్యులుగా అవకాశం కల్పించారు. జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ జిఎం శేఖర్ మరియు







జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ చే 14 మంది ని శ్రీ సత్యసాయి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కి మేనేజింగ్ కమిటీ సభ్యులుగా నియమించడం జరిగింది. అందులో గోరంట్ల కు చెందిన ఎస్ పి వి ఎం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ భక్తవత్సలం, రాష్ట్ర ఉత్తమ అవార్డ్ గ్రహీత దేవాంగం జగదీష్ మరియు ఎస్సీ ఎస్టీ డివిజనల్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ పవిత్ర ని ముగ్గురికి రెడ్ క్రాస్ సొసైటీ కమిటీలో సభ్యులుగా అవకాశం కల్పించారు. ఈ నియామకం పట్ల వీరు సంతోషం వ్యక్తం చేస్తూ తమ బాధ్యత మరికొంత పెరిగిందని సమాజానికి మరింత సేవ చేయుటకు అవకాశం కల్పించిన జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ కి , జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ జిఎం శేఖర్ కి మరియు స్టేట్ కమిటీ సభ్యులు శ్రీ విశ్వనాథ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# మద్దిలేటి స్వామికి పూజలు

**బేతంచెర్ల మే03 సూర్య న్యూస్** మండలంలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివార్లలో వెలసిన మద్దిలేటి లక్ష్మీనరసింహ స్వామి, మహాలక్ష్మి అమ్మవార్ల క్షేత్రంలో శనివారం భక్తులతో కిటకిటలాడింది. స్వామి అమ్మవార్లకు అభిషేకాలు, ఆకుపూజ, కుంకుమార్చనలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల తలనీలాల సమర్పణ, మెట్ల పూజలు, గరుడ ధీపాలు స్వామివారికి సమర్పించి మొక్కుబడులను తీర్చుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని ఆలయ కార్యనిర్వహణాధికారి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

ఘనంగా 66వ ఏఐవైఎఫ్

# ఆవిర్భవ దినోత్సవం

**రాయదుర్గం మే 03 సూర్య న్యూస్ :** ఘనంగా 66వ ఏఐవైఎఫ్ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగాఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్న






ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు కావలికోట్రేష్ మాట్లాడుతూ.1959 మే 3న ఆవిర్భవించి యువత హక్కుల కోసం నిరుద్యోగ సమస్యలు తీర్చడానికి సమ సమాజ స్థాపనకై నిరంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తున్న అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ కృషి చేస్తున్నది అన్నీ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తున్నాం అదేవిధంగా ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలను తిరుపతిలో నిర్వహించడం కూడా జరిగింది దీనికి యువతీ యువకులు నిరుద్యోగులు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది బెంగా చట్టాన్ని అమలు చేయాలని. ప్రైవేట్ సెక్టార్లలో రిజర్వేషన్స్ అమలు చేయాలని మతసామరస్యాన్ని కాపాడడం అందరి బాధ్యత అని తెలియజేయడం జరిగింది. దేశవ్యాప్తంగా ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని ఎం స్ ఎం ఈ కంపెనీలు ఏర్పాటు చేస్తూ స్థానిక నిరుద్యోగులకే అవకాశం ఇవ్వాలని. కంపెనీల ద్వారా భూములు నష్టపోతున్న రైతులకు తగిన నష్టపరిహారాన్ని అందించి వారికి సత్వరమే న్యాయం చేయాలని. కల్తీ ఆహార పదార్థాలను నిలువరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని రాష్ట్రవ్యాప్తంగా బెట్టింగ్ గంజాయి మాదక ద్రవ్యాల అసాంఘిక శక్తులు రెచ్చిపోతున్న ప్రభుత్వం కట్టడం చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని అన్నారు. వాలంటీరు ఉద్యోగాలు భర్తీ చేయకపోవడం పదివేల గౌరవ వేతనంతో వాలంటీర్లను కొనసాగిస్తామని చెప్పి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మాట తప్పారని ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరుతున్నాం ఎన్నికల హామీల్లో భాగంగా ఈ ఆంధ్రప్రదేశ్ యువతీ యువకులకు నిరుద్యోగ భృతి పథకం ద్వారా ప్రతినెల తగినంత నిధులను అందించి ఆదుకుంటామని హామీ ఇచ్చి ఇప్పటివరకు 11 నెలలు అవుతున్న ప్రభుత్వం ఎక్కడ ఉసేతకోపోవడం దుర్మార్గం తక్షణమే ఈ రాష్ట్ర యువతను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. అనంతరం ఏఐవైఎఫ్ జండా ఆవిష్కరణను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సమితి సభ్యులు నాగయ్య, గంగాధర్, దినాకర్, ప్రశాంత్, కిషోర్, రామంజి, మల్లికార్జున, వినయ్, మంజు, రమేష్ కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

# చినుకు పడితే చిత్తడే

**వాహనదారులు ప్రజల అవస్థలు... ఆర్ అండ్ బి అధికారులారా జర మారోడ్డు వైపు చూడండి...రోడ్డు బాగు చేయండి ప్రయాణికుల ప్రాణాలు కాపాడండి**

**మహానందిమే 03 సూర్య న్యూస్** మండల పరిధిలో ని గాజులపల్లె గ్రామ పరిధిలోని మహాదేవపురం వెళ్లే రహదారి యందు చిన్నపాటి వర్షం కురిసిన రోడ్డుపై వర్షపునీరు నిలవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం జిల్లా నాయకులు టి .రామచంద్రుడు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ..చిన్నపాటి వర్షానికి రోడ్డుపై మోకాళ్ళ లోతు నీళ్లు నిలబడిపోయి ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారుతుందన్నారు. మహాదేవపురం వెళ్ళు ఆర్ అండ్ బి రహదారిలో రోడ్డు పూర్తి తగ్గు ఉండటంవల్ల నీళ్లన్నీ ఒకే చోట నిలిచిపోయి , స్కూల్ కెళ్లే టటువంటి పిల్లలు, వృద్ధులు, ద్విచక్ర వాహనాలపై వెళ్లే ప్రయాణికులు అనేకమంది చాలాసార్లు నీళ్లలో కింద పడిపోయి గాయాల పాలవుతున్నారన్నారు. పాలకులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు.ఈ రహదారి బురదమయంగా



తయారు కావడంతో, ప్రయాణం చేయాలంటే ప్రయాణికులు విసుగెత్తిపోతున్నారని,ఈ వర్షాలతో ప్రయాణ కష్టాలు తప్పడం లేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారని తెలిపారు. జిల్లా ఆర్ అండ్ బి శాఖ మంత్రి,ఆర్ అండ్ బి అధికారులు వెంటనే జోక్యం చేసుకొని పూర్తి గుంతమయంగా ఉన్నటువంటి రోడ్డును ఎత్తు లేపాలని, నీళ్ల నిలవకుండా చేయాలని, ప్రయాణికులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రోడ్డు వేయించాలని కోరారు.ప్రజలందరూ మోకాళ్ళ లోతు నీళ్లలో నిలబడి రోడ్డుపైన నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు గౌసియా, నూర్జహాన్, సావిత్రి, మాబు, శీను, రవి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

వేసవి సెలవులు బైక్ రైడింగ్ లో ఎంతమంది...

# మృత్యువు వాతకి గురౌతారో

**నాయకుల సిఫార్సుల వల్ల యువతకి భయం లేకపోవడం**
**బైక్ రైడింగ్‌తో ప్రమాదాలకు గురౌతున్నారా**

**ఎన్టీఆర్ బ్యూరో మే 03 సూర్య న్యూస్** జగ్గయ్యపేట పట్టణంలో ఆకతాయి యువకులు బైకుల పై త్రిబుల్ రైడింగ్,సైలెన్సర్ తీసి తోలటం,కనీసం 18 సంవత్సరాల నిండని



యువకులు స్పీడ్ గా ద్విచక్ర వాహనాలను నడుపుతున్న విషయం ప్రజలందరికి,పోలీసు నిఘా నేత్రాలకు సైతం తెలిసిన విషయమే. అసలే వేసవి సెలవులు మరో వైపు పరీక్షల ఫలితాలు వెలువడటంతో నూనూగు మీసాల కుర్రకారు హుషారై బైక్ పై ఇష్టానుసారంగా ఎటువంటి ట్రాఫిక్ నిభందనలు లేకుండా చక్కర్లు కొట్టడం జరుగుతున్నదృశ్యాలు కనబడుతున్నాయి.పోలీసు ట్రాఫిక్ సిబ్బంది అటువంటి వారిని అడ్డుకుంటున్నప్పటికి స్థానిక ప్రజాప్రతినిధులు వారి అన్యాయిలలో ఎవ్వరో ఒక్కరి సిఫార్సు లతో పోలీసు లు వారిని వదిలివేయడం జరుగుతుంది.దీనితో ఎవ్వరు భయం లేకపోవడం అదు అదుపు లేకుండా బైక్ రైడింగ్ చేయడంతో ప్రతి ఒక్కరు కళ్ళప్పగించి చూడాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి.దీనితో చెలరేగిపోతున్న మైనర్ యువకులు బైక్ రైడింగ్ లో తరచు ప్రమాదాలకు గురౌతూ ప్రాణాల మీదికి తెచ్చుకుంటూ తల్లిదండ్రులకుశోకాన్ని మిగులుస్తున్నారు.ఇటువంటి మరణాలకు కారకులు ప్రజాప్రతినిధులు సిఫార్సులేనా లేక పోలీసుల వైఫల్యమేనా లేక తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపించకుండా గాలికి వదిలేయడమేనా ఏఏ కారణాలు వెతికిన ప్రమాదాల వల్ల పోయిన ప్రాణాలను ఎవ్వరు తీసుకొని రాలేరనేది నిజం.ఇప్పటికైన యువత బైక్ రైడింగ్ చేసేటప్పుడు పోలీసు తీసుకొనే చర్యల వల్ల యువత ప్రాణాలు పోకుండా కాపాడటానికి ఉపయోగపడుతుంది.కాబ్బట్టి ఈ వేసవి సెలవులు యువత బైక్ రైడింగ్ వల్ల ఎవ్వరి ఇంట్లో విషాద చాయలు లేకుండా సంతోషంగా గడపాలంటే మైనర్లకు తల్లిదండ్రులు నడపడానికి బైక్ లను ఇవ్వవద్దని మనవి చేసుకుంటున్నాము.

కార్మిక చట్టాలు కార్మికులకు న్యాయ సేవలుపై

# అవగాహన సదస్సు

**జూనియర్ సివిల్ జడ్జి మధుబాబు**

**చింతలపూడి ఏప్రిల్ 03 సూర్య న్యూస్** అంతర్జాతీయ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన వారోత్సవాల్లో భాగంగా ఈరోజు జూనియర్ సివిల్ జడ్జి



కోర్టు హాల్ లో చింతలపూడి మండల ఆటో యూనియన్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ ప్రెసిడెంట్ చేకూరి వెంకట రమణారావు ఆధ్వర్యంలో కార్మిక చట్టం కార్మికులకు న్యాయ సేవలు అసంఘీత రంగ కార్మికులు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇ- శ్రమ్ పోర్టల్ లో పేరు నమోదు చేయించుకుంటే ప్రమాదం జరిగినప్పుడు ఇన్సూరెన్స్ వర్తిస్తుందని ఇదివరకే పేరు నమోదు చేయించుకుని సంవత్సరం దాటిన వారు గ్రామ సచివాలయంలో రెన్యువల్ చేయించుకోవచ్చని అదేవిధంగా ఆర్థిక స్తోమత లేని వారు మండల న్యాయ సేవా సంస్థ ను సంప్రదించి ఉచిత న్యాయ సహాయం పొందవచ్చుఅని రమణ రావు అన్నారు. ఈ కార్యక్రమానికి చింతలపూడి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కం జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్ మధు బాబు మాట్లాడుతూ అందరూ కార్మిక చట్టం బాల కార్మికుల చట్టంపై అవగాహన కలిగి ఉండాలి డ్రైవర్లకు తప్పకుండా లైసెన్స్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి మొబైల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకుండా శ్రద్ధ వహించాలన్నారు వార్షిక ఆదాయం మూడు లక్షల లోపు ఉన్నవారు ఉచిత న్యాయ సహాయం పొందే అవకాశం ఉందని వృద్ధ తల్లిదండ్రులను చూడవలసిన బాధ్యత వారి పిల్లలకు ఉంది వారిని చూడలేకపోతే తల్లిదండ్రులు ఆర్టీవో వద్ద అర్జీ చేసుకుని పిల్లల నుండి భరణం పొందవచ్చు అని అన్నారు ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని ప్రయాణం చేస్తే ఫైన్ విధించి కేసులు పెట్టడం జరుగుతుంది అని మీ కుటుంబాలతో సంతోషంగా జీవించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ మెంబర్లు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సూపర్నెంట్ పి. జి నాయుడు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో....

# అంతర్జాతీయ పత్రిక స్వేచ్ఛ దినోత్సవ వేడుకలు

**గుంతకల్లు మే 03 సూర్య న్యూస్ :** ఏపీ.యూ.డబ్ల్యూ.జే ఆధ్వర్యంలో అంతర్జాతీయ పత్రికా స్వేచ్ఛ దినోత్సవ కార్యక్రమం నిర్వహించాము.ఈ కార్యక్రమాన్ని ఏపీయూడబ్ల్యూజే నియోజవర్గం అధ్యక్షులు జి.మొహమ్మద్ రఫీక్ అధ్యక్ష




తన వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గుంతకల్లు ఒకటవ పట్టణ సిఐ బోయ మనోహర్ ,గుంతకల్లు రెండవ పట్టణ సిఐ మస్తాన్,ఆ నలుగురు సేవాసమితి వ్యవస్థాపకులు మంజుల వెంకటేష్ ,సీనియర్ న్యాయవాది నాగరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వక్తలు మాట్లాడుతూ అంతర్జాతీయ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం 1991 లో నామిబియాలోని విండ్హోక్ పట్టణంలో నిర్వహించిన యునెస్కో సదస్సులో విండ్హోక్ డిక్లరేషన్ అనే ప్రకటన వెలువడింది.ఈ ప్రకటనలో స్వతంత్ర స్వేచ్ఛాయుత,బహుళ వేదికల మీడియా అవసరాన్ని పేర్కొన్నారు.ఈ డిక్లరేషన్ ను బేస్ చేసుకుని 1993 లో ఐక్యరాజసమితి ప్రధాన అసెంబ్లీ మే 03 ను ప్రపంచ ప్రెస్ స్వేచ్ఛా దినోత్సవంగా ప్రకటించిందని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గుంతకల్లు ఏపీయూడబ్ల్యూజే ప్రింట్ మీడియా అధ్యక్షులు శేషగిరి,పట్టణ ప్రధాన కార్యదర్శి బోయ.వెంకటరాముడు, ఏపీయూడబ్ల్యూజే ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి శివారెడ్డి, కోశాధికారి రమేష్ రావు, సీనియర్ పాత్రకేయులు హరి గోపాలరావు, అక్బర్, పాత్రికేయులు శశిధర్, రామంజి, శ్రీనివాసులు, ప్రకాష్ ,హరి,గుడిసి చిన్న,ఖాజావలి, గుమ్మనూరు హరి,సుబ్బయ్య,రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుతో...

# రాష్ట్రం అభివృద్ధి సాధ్యం

**మండలంలో ప్రతి గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణాలు చేపడతాం**
**జిల్లా జడ్పిటిసిల సంఘం మాజీ అధ్యక్షులు మీనాక్షి**

**రాయలసీమ కోఆర్డినేటర్ మే 03 సూర్య న్యూస్** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సాధ్యమని ఉపాధి హామీ రాష్ట్ర కన్వీనర్, జిల్లా జడ్పిటిసి సంఘం మాజీ అధ్యక్షుడు ఏరూరు మీనాక్షి నాయుడు పేర్కొన్నారు. శనివారం చిప్పగిరి మాజీ జెడ్పిటిసి సభ్యుడు ఏరూరుమీనాక్షి నాయుడు 49వ జన్మదిన వేడుకలను కర్నూలు, అనంతపురం జిల్లాల టిడిపి నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జన్మదిన వేడుకలను పురస్కరించుకొ ని మీనాక్షి నాయుడుకి శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా జడ్పిటిసిల సంఘం మాజీ అధ్యక్షుడు టిడిపి సీనియర్ నాయకుడు ఏలూరు మీనాక్షి నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. అన్ని కులాల మతాల వారికి తెలుగు దేశం పార్టీలో సమ న్యాయం జరుగుతుందన్నారు.







పార్టీలో పనిచేసిన ప్రతి కార్యకర్తకు నామినేటెడ్ పదవులు దక్కుతున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. చిప్పగిరి మండలంలో ప్రతి నాయకుని కార్యకర్తలును కలుపుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. మొన్న పర్యటనలో నీటిపారుదల శాఖ మంత్రి అనంతపురం జిల్లాలో పర్యటించగా ఆలూరు బ్రాంచ్ కెనాల్ కు తూమును ఏర్పాటు చేయాలని, అలాగే నగర డోన రిజర్వాయర్ నిర్మాణం చేపట్టి రైతులను ఆదుకోవాలని నీటిపారుదల శాఖ మంత్రిని కోరినట్లు తెలిపారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందిస్తూ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దికేర, చిప్పగిరి, గుంతకల్లు, విడపనకల్లు, గడేకల్లు, ఉరవకొండ, తదితర మండలాల టిడిపి నాయకులు పాల్గొన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు అమరప్ప, నీటిసంఘం అధ్యక్షులు దానప్ప, టిడిపి నాయకులు మిరపకాయల చంద్ర, యువత నాయకులు హరి, దళిత నాయకులు రామాంజనీ, సర్పంచ్లు కొండా పురుషోత్తం, బంటనహాళ్ సురేష్, కోనంకి సతీష్, రాజేష్ శెట్టి, జనార్ధన స్వామి, రాజా, తో పాటు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ కాలేజీ విద్యార్థులను అభినందించిన బండారు

**కొత్తపేట మే 03 సూర్య న్యూస్:** ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో మార్కులు సాధించిన ఆత్రేయపురం మహాత్మా గాంధీ జూనియర్ కాలేజీ విద్యార్థులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వాడపాలెం కార్యాలయం వద్ద అభినందించారు. ఇంటర్ మొదటి సంవత్సర ఫలితాల్లో ఎంపీసీ లో అధిక మార్కులు సాధించిన బి కవిత(464),డి పూజిత (463) లను,సీఈసీ లో 479 మార్కులు సాధించిన జి మమతశ్రీ లను అలాగే ఇంటర్ రెండవ సంవత్సర విద్యార్థులలో 982 మార్కులు సాధించిన భూపతిరాజు ప్రియాంక,సిఈసి లో 936 మార్కులు సాధించిన కొటారి నాగేశ్వరి లకు జ్ఞాపికలు అందజేసి అభి నందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఎమ్మెల్యే సత్యానందరావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ కరస్పాండెంట్ పీఎస్ రాజు,ప్రిన్సిపాల్ బీవీఆర్, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.





గుడి లోపలికి వెళ్లిన వెళ్లినందుకు బుడగజంగా సామాజిక వర్గానికి చెందిన

## ఒక వ్యక్తిని తీవ్రంగా హింసించిన వారికి

# తగిన శిక్ష పడాలి

**బహుజన సమాజ్ పార్టీ ఇంచార్జ్ జుత్తుక నాగేశ్వరరావు డిమాండ్**

**జగ్గంపేట మే 03సూర్య న్యూస్:** మండల పరిధిలో ని రామవరం గ్రామంలో ఎన్హెచ్ 16 రోడ్డు ప్రక్కనగల అంబేద్కర్ నగర్ వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద బహుజన్ సమాజ్ పార్టీ



జగ్గంపేట ఇంచార్జ్ జుక్తకనాగేశ్వర రావు మాట్లాడుతూ చేర్యాల మండలం వెచరేణి గ్రామములో దళిత యువకునిపై కొంతమంది యువకులు నడి రోడ్డు మీద బట్టలు విప్పి విచక్షణా రహితంగా Vhp భజరంగ్ దళ్ బీజేపీ RSS నాయకులు దాడి చేయడం జరిగింది.ఈ దాడికి ఎలాంటి కారణం లేదు ఒక సామాజిక వర్గానికి చెందిన బుడగజంగాల వ్యక్తి ఆంజనేయ స్వామి గుడి లోపలికిపోయి మ్రొక్కినందుకు మాత్రమే. ఇటువంటి దురాగతానికి ఇటువంటి దారుణమైన సంఘటనలు మన తెలుగు రాష్ట్రాలలో కాక ఇదివరకు ఇటువంటివి ఉత్తర ప్రదేశ్ సంస్కృతి మన తెలుగు రాష్ట్రాలలోవీర వనితలను కన్న గడ్డ తెలంగాణ రాష్ట్రం.అలాంటి గడ్డమీదకి మత టెర్రరిస్టులు రావడం జరిగింది.మతం పేరిట, దేవుళ్ళ పేరిట, హింస అనేది జరుగుతుంది యువకుడు దళిత సామాజిక వర్గానికి చెందిన బుడిగ జంగాల వ్యక్తి జై శ్రీరామ్ అనే నినాదం అనమని తీవ్రంగా చిత్రహింసలు పెడుతున్నారు. తెలుగు రాష్ట్రాలలో ఉన్నటువంటి అంబేద్కర్ సంఘాలు రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్నటువంటి దళితులంతా ఏకమై పోరాడవలసిన సమయం ఆసన్నమైనది.ఈ యొక్క మతోన్మాదుల కులతత్వ మత 40 ఇటువంటి దురాగతాలను రాబోయే రోజుల్లో దళితులను పూర్వస్థితికి తీసుకువచ్చే బజరంగ్దళ్ ఆర్ఎస్ఎస్ బిజెపి లాంటి పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని బహుజన సమాజ పార్టీ జగ్గంపేట ఇన్చార్జ్ జుత్తుక నాగేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామవరం యూత్ సభ్యులు అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐవైఎఫ్ 66

# ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కాకినాడ బ్యూరో మే 03సూర్య న్యూస్ :** ఉగ్రవాదానికి మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటాలకు యువత సిద్ధం కావాలి ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వై బాబి



నిరుద్యోగులను మోసం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఖరి మార్చుకోవాలి కాకినాడ జిల్లా కాకినాడ అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కాకినాడ ఆర్టీవో ఆఫీస్ ఆవరణలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వై బాబి ఏఐవైఎఫ్ జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఐ వై ఎఫ్ 1959లో మే 3న ఆవిర్భవించిందని నాటి నుంచి నేటి వరకు యువజన హక్కులపై నిరుద్యోగ సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేసిన ఏకైక సంఘం ఏఐవైఎఫ్ అని అన్నారు. నేడు నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే కారణమన్నారు.కేంద్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాలు అవుతున్న ఆ ఊసే లేదన్నారు. నిరుద్యోగం మరింత పెంచారని విమర్శించారు. అలాగే రాష్ట్రంలో రెండు లక్షల 36వేల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే 16,300 మెగా డీఎస్సీ మాత్రమే విడుదల చేశారన్నారు. మెగా డీఎస్సీ 25 వేలకు పెంచాలని అభ్యర్థుల వయోపరిమితి 47కు పెంచాలని మిగతా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కాశ్మీర్ లో జరిగిన ఉగ్రవాది దాడులను ఖండించారు యువత ఉగ్రవాదాలకు మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం 15 వేల రూపాయలు వెంటనే విడుదల చేయాలని ప్రతి నిరుద్యోగి 3000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు మే 15, 16, 17, 18 తేదీలలో తిరుపతిలో జరగబోయే ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభల ద్వారా కార్య చరణ సిద్ధం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోండా మైఖేల్, గోనెల నాగభూషణం, ఈ మధు, కొండేలు నాగేష్, సిహెచ్ అశోక్, కె అజయ్, వీరబాబు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా లో యదేచ్ఛగా పిడిఎస్ రైస్

# తరలిస్తున్న మాఫియా

**జగ్గంపేట మే 03సూర్య న్యూస్:** కూటమి ప్రభుత్వం వచ్చాక పిడిఎస్ రైస్ తరలింపుపై ప్రత్యేక నిఘా నిర్వహించి, కాకినాడ పోర్టు వద్ద కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టడం



తో పిడిఎస్ రైస్ ను లోకల్ మిల్లులు కు తరలించి సొ మ్ము చేసుకుంటున్న మాఫియా, అధికారులు పోర్టు వద్ద నిఘా పెట్టినప్పటికి,కాకినాడ జిల్లా లో పిడిఎస్ రైస్ మాఫియా దందా కొనసాగు తూనే ఉంది, జిల్లా లోని జాతీయ రహదారి పై ప్రతీ రోజు డీసీఎం వ్యాన్ ల పై టన్నులు కొద్దీ పిడిఎస్ రైస్ లోకల్ మిల్లులకు తరలించి అధిక మొత్తం లో ప్రభుత్వ బియ్యాన్ని సొమ్ము చేసుకుంటున్న రైస్ మాఫియా, కిర్లంపూడి, ఏలేశ్వరం, శంఖవరం, ప్రాంతాల నుండి అధిక మొత్తం లో పిడిఎస్ రైస్ ని జాతీయ రహదారి మీదుగా, జగ్గంపేట, గండేపల్లి, రాజానగరం రైస్ మిల్లులకు రాత్రి సమయాల్లో యదేచ్ఛగా వ్యాన్ ల పై టన్నులు కొద్దీ రైస్ ని తరలిస్తున్నారు, సామాన్యులు పిడిఎస్ తరలిస్తున్న వారిని ప్రశ్నిస్తే, మా వాహనాలును ఎవరు ఆపరని,వారికి నెలవారీ బిల్లులు చెల్లిస్తున్నామని వారు తెలపడం జరుగుతుంది, అంతే కాకుండా మాకు ఎవరైనా అడ్డు వస్తే వారి పై వాహనం ఎక్కించి, వారిని అడ్డు తొలగిస్తామని బదిరిస్తూ రెచ్చిపోతున్న పిడిఎస్ మాఫియా, అక్రమంగా పిడిఎస్ రైస్ ను తరలిస్తున్న వారి పై ప్రత్యేక నిఘా పెట్టి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,కూటమి ప్రభుత్వం మొదటి నుండి అక్రమంగా పిడిఎస్ రైస్ ని అరికట్టెందుకు ప్రతేక చర్యలు చేపట్టి నప్పటికీ లోకల్ మిల్లులుకు పిడిఎస్ రైస్ ను యదా విధిగా తరలిస్తూనే ఉన్నారు,అక్రమంగా పిడిఎస్ రైస్ ను తరలిస్తున్న వారి పై ప్రత్యేక నిఘా పెట్టి ప్రత్యేక చర్యలు తీసుకొని రైస్ మాఫియా ఆగడాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# బూర్గంపాడు సంత వేలం రూ.6.17లక్షలు

**బినామీలు అధికం... పాటదారులు స్వల్పం...చూసీ చూడనట్లు అధికారుల తీరు...వేలం పాట దక్కించుకున్న భూక్య కృష్ణ కుమార్**

**బూర్గంపాడు మే 03 సూర్య న్యూస్:** బినామీలను పెట్టడం..వారికి ఎంతో కొంత ముట్టజెప్పి బడా బాబులు ఎప్పటి లాగే వేలం పాటను చేజిక్కించుకోవడం ఇక మాములైపోయింది.ఇప్పుడు దాన్నీ విలేఖర్లు భూతద్దంలో చూపిస్తే...ఇంకా వీళ్ల క్రీస్తు పూర్వంలో బతుకుతున్నారని నవ్వి ఆ కథనాలనూ కొట్టి పారెస్తున్నారు అధికారులు..





అలాంటిదే మరోసారి బినామిలదే హవా కొనసాగింది. వివరాల్లోకి వెళితే...ఏజెన్సీ ప్రాంతాల్లో సంతలకు అధిక ప్రాధాన్యత ఉంటుంది. బూర్గంపాడు మండలంలో అధిక జనాభా ఉన్న ప్రాంతం సారపాక గ్రామం. ఈ గ్రామంలో అన్ని రాష్ట్ర, వివిధ జిల్లాల ప్రజలు నివసిస్తున్నారు. అధిక శాతం కర్మాగారాల్లో పని చేసే కార్మికులున్నారు. ఈ నేపథ్యంలో ప్రతి ఆదివారం రోజు ఉదయం నుండి రాత్రి వరకు పెద్ద సంత సారపాక లారీ ఆర్డి సమీపంలో ఉన్న రోడ్డుపై జరుగుతూ ఉంటుంది. దీనికి ప్రతి ఏడాది వేలంపాట నిర్వహించి గ్రామ పంచాయతీ అనుమతులు ఇస్తూ ఉంటుంది. కానీ ఇక్కడ జరిగే ఆదివారం సంత ప్రమాదభరితంగా తయారైంది. ఈ ప్రాంతంలో పలుమార్లు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలో స్థానికులు కాంగ్రెస్ నేతలు ఈ సంతను వేరే ప్రాంతాలకు తరలించాలని అధికారులకు పలుమార్లు తెలియజేశారు. కానీ గ్రామ పంచాయతీ అధికారులు మాత్రం అదే ప్రాంతంలో మరలా సంత నిర్వహిస్తున్నట్లు అందుకు విరుద్ధంగా వేలం పాట నిర్వహించారు. గతంలో ఒకరు పాట పాడి డబ్బులు కట్టకుండా డిఫాల్ట్ గా ఉన్నారు. తర్వాత పాట పెట్టడం పాడిన పాటదారుడు ఇటీవల జరిగిన వరకు కూడా నిబంధనలు ఏ మాత్రం పాటించకుండా బేఖాతరు చేస్తూ తనకి ఇష్టానుసారంగా సంత నిర్వహిస్తూ ముస్లింలకు మాత్రమే పరిమితమయ్యాడనే విమర్శలున్నాయి. విచిత్రం ఏమిటంటే ఇక్కడ పాటలో అంత సిండికేట్ గా మారి గిరిజనులు బినామీలుగా పెట్టుకొని మధ్య దళారులు ఈ పాట దక్కించుకుంటూ గతంలో నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా సంత నిర్వహించారు. ప్రస్తుతం వేలం పాటలో దక్కించుకున్న పాటదారుడు నియమ నిబంధనలు పాటించాలని బాండ్ పేపరు ద్వారా వారితో అగ్రిమెంట్ రాయించుకుంటామని నిబంధనలు పాటించకుంటే పాట దారుని తొలగిస్తామని చర్యలు కఠినంగా ఉంటాయని, ఈ సారి పదే పదిలం పాటలు అధికారులు చెప్పారు. ఆ విధంగా చర్యలు తీసుకుంటారా... లేదా రాబోయే రోజుల్లో చూడాల్సిందే. గ్రామపంచాయతీకి ఆదాయం వస్తుంది కానీ అక్కడ జరిగే ఇబ్బందులు సమస్యలు పరిష్కరించే దిశగా గ్రామపంచాయతీ గాని పాటదారుడు గాని లేదని ప్రస్తుతం గతంలో జరిగిన సంఘటన బట్టి తేటతెల్లమైంది. ఇక్కడ బినామిలదే హవా సాగుతున్నట్లుగా విమర్శలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. సంత జరిగే ప్రాంతం మార్చాలని అది ప్రమాదాలకు కేంద్రంగా మారుతుందని పలు మార్లు గ్రామస్తులు పలు పార్టీలు ఫిర్యాదు చేసిన ఆ దిశగా చర్యలు మాత్రం ఏమీ జరగడంలేదు. సంత మాత్రం కేవలం గ్రామపంచాయతీకి ఆదాయ వనరుగా వాడుకున్న వారికి లాభాలు కేంద్రంగా మాత్రమే ఉంది. దాని వల్ల వచ్చే సమస్యలను ప్రజలు మాత్రమే భరించాల్సిన అవసరం కనిపిస్తుంది. పాట పాడుకున్న వారు తాము ఆ ప్రతి ఆదివారం వసూలు చేసుకుని జేబులను నింపుకుంటూ లాభాలు పొందుతూ ఉన్నారు. గ్రామ పంచాయతీ వారికి ఆదాయం లభిస్తుంది. అటు గ్రామపంచాయతీ గాని వేలం పాటదారుడు గాని లాభ పడుతున్నారు. కానీ సమస్యలు ఇబ్బందులు పడుతున్న మాత్రం స్థానికులు వాహనదారులు మాత్రమే. ఇప్పటికైనా ఆ సంస్థ స్థలం మార్చి ఆ ప్రాంతంలో జరిగే సంతలో నిర్వాహకులు నిబంధనలు పాటించే విధంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పాటించని నేపథ్యంలో వారిని డిఫాల్ట్ గా పేర్కొని తొలగించే చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రజలందరి అభిప్రాయం మేరకు సంతను నేషనల్ హైవే పైకి రాకుండా తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎన్ హెచ్ అధికారులు, పోలీసు అధికారులకు గ్రామపంచాయతీకి ఉందని పలువురు సూచిస్తున్నారు. 6"ఐ6 సైజులో గదులు ఏర్పాటు చేసి రూ.100లు మాత్రమే వసూలు చేయాలని నిబంధన... ఉన్నా పట్టించు కునే నాథుడే కరువయ్యాడు. సంతలో ఇన్ని చిత్రాలు జరుగుతున్న అధికారులకు మాత్రం తెలియనట్టుగా చూసిచూడనట్టుగా ఉండటం పలు అనుమానాలకు తావిస్తూ ఉంది. గతంలో ఎన్నోసార్లు ఈ రహదారులు ప్రమాదాలు జరుగుతున్నాయని తగిన చర్యలు చేపట్టాలని సంత పాటదారుడు వాటిపై దృష్టి సారించడం లేదని ఫిర్యాదులు అందిన వాటిని మాత్రం పరిధిలోకి తీసుకోకుండా తమ పని తాను చేసుకుంటూ మరోసారి సంతపాటా నిర్వహించడం పట్ల పలువురు పెదవిరుస్తూ ఉన్నారు.

## హత్య కేసులో ముగ్గురు ముద్దాయిల అరెస్ట్

**కాకినాడ బ్యూరో /గొల్లప్రోలు మే 03సూర్య న్యూస్** కత్తిపూడి-కాకినాడ హైవే బైపాస్ చేబ్రోలు కల్వర్టు వద్ద పంట బోదిలో గుర్తు తెలియని వ్యక్తి హత్య కేసులో ముగ్గురు



ముద్దాయిలను పోలీసులు అరెస్ట్ చేశారు. సుమారు 35-40 సంవత్సరాల వయస్సు గల మగ శవం గాయాలతో కుళ్ళిన స్థితిలో గుర్తించడం జరిగింది. చేబ్రోలు విఆర్ఓ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హత్య కేసు నమోదుచేసి పిఠాపురం సిఐ జి. శ్రీనివాస్ ధర్యాప్తు చేసి సాంకేతికత సాయంతో దర్యాప్తు చేసి నిందితులను గుర్తించారు. గత నెల 28న అనకాపల్లి జిల్లా ఎలమంచిలి టౌన్ పోలీస్ స్టేషన్లో నమోదైన మిస్సింగ్ కేసుపై పరిశీలించగా శవం ధర్మవరం ప్రాంతానికి చెందిన తంగిళ్ళ లోవరాజుగా గుర్తించబడింది. అతని భార్య శ్యామల, భర్త బంధువు అయిన మోహన్ కుమార్ తో అక్రమ సంబంధానికి భర్త అడ్డంకిగా భావించి పథకం ప్రకారం మోహన్ కుమార్ స్నేహితుడు అయిన గంగాధర్ తో ముగ్గురు కలిసి లోవరాజును హత్య చేసి శవాన్ని చేబ్రోలు హైవే వద్ద పడవేసినట్టు దర్యాప్తులో తేలింది. ముగ్గురు నిందితులు మాడెం మోహన్ కుమార్,తంగేళ్ళ శ్యామల,బళ్ళా గంగాధర రావు అరెస్ట్ చేసి ఒక కారు స్వాధీనం చేసుకున్నారు. వీరిని న్యాయస్థానం నందు హాజరు పరుస్తున్నారని జిల్లా ఎస్పీ బిందుమాధవ్ తెలిపారు. హత్య కేసును ఛేదించిన పిఠాపురం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాస్, గొల్లప్రోలు ఎస్సై ఎన్. రామకృష్ణ,దర్యాప్తు బృందాన్ని ఎస్పీ అభినందించినారు.

## పుట్టినరోజు సందర్భంగా

# మజ్జిగ పంపిణీ

**చాగల్లు మే 03 సూర్య న్యూస్ :** కొవ్వూరు మండలంలో ఉన్న మానవత సంస్థ అధ్యర్యంలో 35 రోజులుగా చాగల్లు లో మజ్జిగ చలివేంద్రన్ని నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా శనివారం నాడు




చాగల్లు గ్రామానికి చెందిన ఆళ్ల రమేష్ కుమార్ కుమారైన కంటె సువర్ణ సుప్రియ పుట్టినరోజు మరియు గుడపాటి రాజా,స్రవంతి దంపతుల కుమారుడు శ్రీరామ్ కార్తికేయ జన్మ దినోత్సవము సందర్భంగా చాగల్లు లో ఉచిత మజ్జిగ పంపిణీ చేశారు ఈ సందర్భంగా మజ్జిగ చలివేంద్రన్ని గ్రామ పంచాయతీ వారి సహకారం తో 35 వ రోజుకు చేరుకుందని చైర్మన్ జుజ్జవరపు వెంకటకృష్ణ ప్రసాద్ తెలిపారు.

## 50 లక్షల మంది వాల్మీకులు (బోయ)

# జనసేన పార్టీ కి అండగా ఉంటాం

**జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, రాష్ట్ర అధ్యక్షులు,రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ బి లక్ష్మన్న**

**మంత్రాలయం మే 03 సూర్య న్యూస్ :** నియోజకవర్గం ఇంచార్జ్ జనసేన పార్టీ లక్ష్మన్న స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వాల్మీకి బోయలను ఎస్టీలుగా గుర్తించాలని ఆదిశగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు, కె పవన్ కళ్యాణ్ కృషి చేయాలని లక్ష్మన్న విజ్ఞప్తి చేశారు. త్వరలో కె పవన్ కళ్యాణ్ ని కలిసి అన్ని విషయాలు చర్చిస్తామని, కె నాగబాబు హామీ ఇచ్చారని లక్ష్మణ తెలిపారు.మేము గత 40 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నాము. మా ముందు తరం వారు కూడా పోరాటం చేశారు. అసలు ఎస్టీ లో ఉన్న వాల్మీకి బోయలను అప్పటి రాజకీయ నాయకులు వాల్మీకి బోయలను కుట్రలు చేసి ఎందుకు విభజించి పాలించారు. 1956 ముందు వరకు వాల్మీకులందరూ వాల్మీకి బోయాలందరూ ఎస్టీలు గా ఉండేవాళ్ళం.అప్పటి ఉమ్మడి రాష్ట్రం 1956లో అప్పటి ప్రభుత్వం వాల్మీకులను విభజించి పాలించారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి,వెస్ట్ గోదావరి ఐదు జిల్లాలలోని వాల్మీకి బోయలను ఎస్టీలుగా గుర్తించి, మిగిలిన జిల్లాలలోని వాల్మీకి బోయలను బీసీ (ఏ) లుగా గుర్తించారు. అంటే వాల్మీకి బోయలు బాగుపడడం అప్పటి రాజకీయ నాయకులకు ఇష్టం లేదు. వాల్మీకి బోయలను అగ్రవర్ణాల వారు రాజకీయ కొట్లాటలకు, తమకు ఊడిగం చేస్తూ తమ పల్లకిని మోయాలని వారు తమ దగ్గర వాల్మీకి బోయాలను పెట్టుకున్నారు. తరాలు మారిన వాల్మీకి బోయల బ్రతుకులు బాగుపడలేదనే చెప్పాలి. ఇప్పటికీ వాల్మీకి బోయలు విద్యా ఉద్యోగ ఆర్థిక సామాజిక రాజకీయ రంగాలలో చాలా వెనుకబడి ఉన్నారు. అందుకే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కే పవన్ కళ్యాణ్ వాల్మీకి బోయల జీవితాలు బాగు చేయుటకు నడుం బిగించాలని కోరుచున్నాము.



ప్రస్తుతం వాల్మీకి బోయల ఎస్టీ బిల్లు కేంద్రంలో పెండింగ్లో ఉంది. కనుక కే పవన్ కళ్యాణ్ మీద దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి అపారమైన గౌరవం ఉంది, అందుకే కె పవన్ కళ్యాణ్ వాల్మీకి బోయల ఎస్టీ బిల్లు కేంద్రంలో పెండింగ్లో ఉంది కనుక నరేంద్ర మోడీ కి వాల్మీకి బోయల ఎస్టీ బిల్లు కేంద్రంలో ఉభయ సభల్లో బిల్ పాస్ చేయాలని కే పవన్ కళ్యాణ్ ఒక్క మాట చెబితే చాలు 50 లక్షల మంది వాల్మీకి బోయల జీవితాలు బాగుపడతాయని అన్నారు. జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కే పవన్ కళ్యాణ్ కి 50 లక్షల మంది వాల్మీకి బోయ ఓటర్స్ అండగా ఉంటామని వారి రుణం తప్పకుండా తీర్చుకుంటామని రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు బి లక్ష్మన్న అన్నారు. రాయలసీమలోని ఎనిమిది జిల్లాలలో అత్యధిక సంఖ్యలో వాల్మీకి బోయ ఓటర్స్ ఉన్నారు. చట్ట సభ ఎన్నికలలో అభ్యర్థుల గెలుపు ఓటమిలను నిర్ణయించేది వాల్మీకి బోయ ఓటర్సే . మా వాల్మీకి బోయ యువ నాయకులను కూడా స్వాగతిస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా వాల్మీకి బోయలందరూ ఏకతాటి పైకి రావాల్సిన సమయం ఆసన్నమైనది. అందరూ ఒకే ఓటు బ్యాంకుగా మారండి. వాల్మీకి బోయల జాతి కొరకు త్యాగాలు చేయుటకు సిద్ధం కండి అని లక్ష్మన్న పిలుపునిచ్చారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ఒకే మాటపై ఒకే బాటపై ఉండి వాల్మీకి బోయాల జాతి కొరకు మన ముందు తరాల వారు బాగుపడుటకు మనమందరం త్యాగాలు చేయుటకు సిద్ధం కావాలని లక్ష్మన్న పిలుపునిచ్చారు . ఈ సమావేశంలో బి.వి రవిచంద్ర, మిడిల్ దిన్నే రాగు, బి వరప్రసాద్, బి రాఘవేంద్ర, వన్నూరి, జి వెంకటేష్, అడవిరాగు, గిడ్డయ్య, ఎం రామకృష్ణ, మరియు వాల్మీకి బోయ నాయకులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవంవేడుకలు

# నిర్వహించిన టిడిపి నేతలు

**జగ్గంపేట మే 03సూర్య న్యూస్:** ప్రాథమిక హక్కుల్లో ఒకటైన భావ ప్రకటన స్వేచ్ఛను ప్రోత్సహించే లక్ష్యంతో ఏటా మే 3న ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవాన్ని ( వరల్డ్ ప్రెస్



ఫ్రీడమ్ డే) నిర్వహించు కుంటు న్నామని అందులో భాగంగా స్థానిక టిడిపి కార్యాలయంలో పత్రిక స్వేచ్ఛ దినోత్సవం వేడుకలు నిర్వహించుకున్నామని మీడియా సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు), జగ్గంపేట, గండేపల్లి టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మీడియా, సోషల్ మీడియా కి సేవలు అందిస్తున్న పాత్రికేయులు మండపాక అప్పన్న దొరను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక హక్కుల్లో ఒకటైన భావ ప్రకటన స్వేచ్ఛను ప్రోత్సహించే లక్ష్యంతో ఏటా మే 3న ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవాన్ని నిర్వహిస్తారు. నిష్పక్షపాతంగా వార్తలు అందించే జర్నలిస్టులను గౌరవించడంతోపాటు పత్రికా స్వేచ్ఛ ప్రాముఖ్యాన్ని ప్రజలకు తెలియజేయడం ఈ రోజు ముఖ్య ఉద్దేశం. మీడియాను ప్రభుత్వం, ప్రజల మధ్య వారధిగా పేర్కొంటారు. కచ్చితమైన సమాచారాన్ని నిర్భయంగా అందించడం దీని విధి. ఈ కారణంగానే ప్రభుత్వాలు, సంస్థలు, వివిధ వ్యక్తులు మీడియాపై ఆంక్షలు విధించి.. పత్రికా స్వేచ్ఛకు ఆటంకం కలిగిస్తున్నారు. పత్రికా సంస్థలు, విలేకరులపై భౌతికదాడులకు సైతం పాల్పడుతున్నారు. వీటన్నిటిని తీవ్రంగా ఖండిస్తున్నామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి బుర్రి సత్తిబాబు, జగ్గంపేట నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు దేవరపల్లి మూర్తి, గండేపల్లి క్లస్టర్ ఇంచార్జి బొల్లం రెడ్డి రామకృష్ణ, మల్లిసాల సర్పంచ్ సర్వసిద్ధి నూక రత్నం లక్ష్మణరావు, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి కాజా, జగ్గంపేట టౌన్ తెలుగు యువత అధ్యక్షులు కొండ్రోతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### రాజధాని పునర్నిర్మాణం వేళా..

# పల్నాడు ఆశలు చిగురిస్తున్నాయ్

**ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి**

**మాచర్ల మే03 సూర్య న్యూస్ :** ఏపీ కలల రాజధాని పునర్నిర్మాణం పనులు శుక్రవారం అమరావతితో ప్రధాని చేతులు మీదిగా దిగ్విజయంగా ప్రారంభమైన వేళా.., వెనకబడ్డ



ఎగువ పల్నాడు ప్రాంత ఆశలు కూడా చిగురించబోతున్నాయని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి శనివారం ఓ ప్రకటనలో ఆశాభావం వ్యక్తం చేశారు. దాదాపు రూ. 50 వేల కోట్లతో ప్రారంభమయ్యే రాజధాని పనులతో ఎగువ పల్నాడు కూడా సామాజీక, ఆర్థిక, పారిశ్రామిక రంగాల్లో పురోగతి సాధించబోతుందని తెలిపారు. మౌళిక రంగాలు, కనీస అవసరాలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించేందుకు కూటమి ప్రభుత్వం నేతృత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మొగ్గుచూపుతున్నారని.., తద్వారా పల్నాడు ప్రాంతం కూడా పారిశ్రామీకంగా ప్రగతి సాధిస్తోందని స్పష్టం చేశారు. ఏపీ అభివృద్ధికి ప్రధాని మోదీ కట్టుబడి ఉన్నానని అమరావతి సాక్షిగా హామీ ఇచ్చారని, త్వరలో మాచర్ల నియోజకవర్గంలో రోడ్లు, తాగు, సాగు నీటి ప్రాజెక్టు నిర్మాణాలు పరుగులు పెడతాయని పేర్కొన్నారు. ఐదేళ్లుగా పాడుపడ్డ ప్రాంతంగా ఉన్న అమరావతి దినదిన ప్రవర్ధమానంగా నూతన హంగులతో, కొత్త సొగబులతో దేశానికే మకుటాయమాన రాజధానిగా చంద్రబాబు తీర్చిదిద్దుతారని జోస్యం చెప్పారు. రాజధాని పునర్నిర్మాణాలకు కేంద్రం పూర్తిగా సహకరిస్తోందని మోదీ చెప్పడం.., ఏపీ అభివృద్ధి పట్ల ఆయనకున్న దక్షత స్పష్టంగా కనిపిస్తోందని ఆయన వెల్లడించారు. ఇంతటి విపత్కర పరిస్థితుల్లో రాజధాని పనుల ప్రారంభోత్సవానికి విచ్చేసి.., ఏపీ అభివృద్ధికి అన్నీ విధాలుగా వెన్నుదండుగా నిలబడతానని ప్రధాని హామీ ఇవ్వడం పట్ల ఎమ్మెల్యే జూలకంటి హర్షం వ్యక్తం చేశారు.


### ముచ్చటగా మూడోసారి ఐటీసీకి

# బెస్ట్ మేనేజ్మెంట్ అవార్డు

**మే డే సందర్భంగా అవార్డు ప్రదానం**

**హ్యాట్రిక్ అవార్డు సొంతం చేసుకున్న ఐటీసీ అధికారిశుభాకాంక్షలు తెలిపిన పలువురు**

**బూర్గంపాడు మే 03 సూర్య న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మే డే సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల పరిధి లోని సారపాకగ్రామంలో ఉన్న



పేపర్ కర్మాగారం ఐటిసి భద్రా చలం యూనిట్ కి బెస్ట్ మేనే జ్మెంట్ అవార్డు మూడోసారి చేజిక్కించుకుంది. 2022లో ఆనాడు ఎంతో మందికి కరోనా సందర్భంగా అండగా నిలిచిన ఐటీసీ కర్మాగారానికి అభినందిస్తూ అవార్డు ప్రదానం చేయ డం జరిగింది. 2023లో భద్రా చలం, బూర్గంపాడు తదితర గోదావరి పరివాహక ముంపు ప్రాంతాలు అతలాకు త లమయ్యాయి. ప్రజలంతా భయంతో పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్నారు. అప్పుడు ఐటీసీ సంస్థ వారు మేము న్నామంటూ అందరికీ వసతు లు ఏర్పాటుచేసి భోజన ఏర్పాట్లు, తదితర సహకా రాలు అందించిన నేపథ్యంలో ప్రశంసిస్తూ అవార్డు అందజే శారు. 2025లో ఐటీసీ సేవ లను గుర్తిస్తూ కార్మికులకు అం దించే సేవలను ప్రశంసిస్తూనేడు మేడే సందర్భంగా మరో సారి మూడవ అవార్డు కూడా ఐటీసీ దక్కించుకోవడం హ ర్శించదగ్గ విషయం. ఈఅవార్డును వెంకట రామారావు హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర ప్రతినిధుల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా మూడుసార్లు అవార్డు అందుకున్న నేపథ్యం లో ఆయన బంధువులు, మిత్రులు, కుటుంబ సభ్యులతో పాటు కార్మిక నేతలు, కార్మిక సంఘం నేతలు శ్రేయోభిలాషులు, అభిమానులు అభినం దనల వర్షం కురిపించారు. దీంతో కార్మికుల మోముల్లో ఆనందం వెల్లివిరిసింది.

**నిబద్ధత కలిగిన అధికారి:-** అతనొక మంచి మనసు, ఇతరులకు హాని కలుగనీయకుండా తన విధులు నిబంధనల ప్రకారం పాటిస్తూ తనకంటూ ఒక మంచి స్థానాన్ని సంపాదించుకుంటూ ఆసియా ఖండంలోనే అత్యం త పేరు ప్రఖ్యాతలు కలిగిన ఐటీసీ కర్మాగారంలో బెస్ట్ మేనేజ్మెంట్ అవార్డు మూడేళ్లు తీసుకోవటం చాలా విశేషం. ఆయన ఎవరో కాదు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామంలో ఉన్న ప్రముఖ పేపర్ బోర్డ్ కర్మాగారం ఐటీసీ పీఎస్ పీడీ భద్రాచలం యూనిట్లో హెచ్ఐర్ డిపార్ట్మెంట్లో పని చేస్తున్న వెంకట రామారావు. నిబద్ధత కలిగిన అధికారిగా ఆయనకు పేరుంది. ఏది ఏమైనా కర్మాగారంలో తన పని తాను చేసుకుంటూ కార్మి కులతో మంచి సంబంధాలు కలిగిన అధికారిగా ఆయనకు మంచి పేరు ఉండటం మూడుసార్లు హ్యాట్రిక్ గా అవార్డు అందుకోవటం ఆయన కుటుంబ సభ్యులు, ఆయన ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

### ముగ్గురాయి కొనుగోలు పైసందిగ్ధంలో...

# పల్వరైసింగ్ మిల్లుల యజమానులు కార్మికులు

**రైల్వే కోడూరు మే 03 సూర్య న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని ఓబులవారిపల్లె మండల పరిధిలోని ఆంధ్రప్రదేశ్ కనిజాభివృద్ధి సంస్థ మంగంపేట నందు గతంలో ముగ్గురాయి విక్రయంలో అనేక అవినీతి ఆరోపణ ఎదుర్కొన్న నేపథ్యంలో కొన్ని ప్రైవేటు ప్రముఖ కంపెనీల యాజమాన్యాలు పై గనులు మింగేసిన గనులు ఉన్నారని పలు అవకతవకల అధికారులను సస్పెన్స్ ట్రాన్సుర్ చేయడం కూడా జరిగింది ఇంత జరిగిన అధికారులు యధా రాజా తథా ప్రజా రీతిగా వ్యవహార శైలి ఉండటం మరోసారి విస్మయానికి గురిచేస్తుంది అనడంలో అతిశయోక్తి లేదు ముగ్గురాయి ముడి ఖనిజం పై అదనంగా ఏపీఎండిసి యాజమాన్యం 10 శాతం రేట్లు పెంచేసరికి ఏ గ్రేట్ కొనాలి ఏ రోజు రేట్లు ఎలా ఉంటాయి తెలియక పల్వారైసింగ్ మిల్లుల యజమానులు సందిగ్ధంలో చిక్కుకున్నారు గతంలో ప్రధాన కంపెనీలు టెండర్లు పాడి అన్ని రకాల ఖనిజాలు అందుబాటులో నిర్ణీత రేటు పెట్టి విక్రయించే వారని ప్రస్తుతం కాంట్రాక్ట్ ర్ కాలం చెల్లిన



కారణంగా టెండర్లు రద్దయి గతంలో రేట్లు కన్నా 10 శాతం అదనంగా రేట్లను పెంచి ముగ్గురాయి ముడి ఖనిజం విక్రయిస్తున్నారని పాల్వరైజింగ్ మిల్లుల యాజమాన్యాలు ఆరోపిస్తున్నారు రేట్లు పెంచడం వల్ల ఏ బి సిడబ్ల్యూ గ్రేడ్ల లో ఏ గ్రేడ్ కొనుగోలు చేయాలో రేట్లు ఎప్పుడు ఎలా ఉంటాయో ఎవరి తెలియని పరిస్థితుల్లో యజమానులు ముడి ఖనిజం లోటుతో పనులు లేక కార్మికులు గగ్గోలు పెడుతున్నారు ఇప్పటికైనా ఆంధ్ర ప్రదేశ్ కణజాభివృద్ధి సంస్థ రాయి విక్రయం చేసేందుకు టెండర్లను పిలిచి ఆయా రకాల ముగ్గురాయి ముడి ఖనిజంపై శాశ్వత రేట్లను నిర్ణయించి కార్మికులను మిల్లర్ల యాజమానులను ఆదుకోవాలని ముగ్గురాయి ఆధారిత కార్మిక ప్రజానీకం కోరుతున్నారు.

## కాకినాడ బీచ్ ప్లాంటేషన్ చేపట్టేందుకు రంగం సిద్ధం

**జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి**

**కాకినాడ బ్యూరో మే 03 సూర్య న్యూస్** తీరరేఖ వెంబడి గుర్తించిన ఖాళీ భూములలో వర్షాలు ప్రారంభమైయ్యేలోపు పెద్ద ఎత్తున బీచ్ ప్లాంటేషన్ చేపట్టేందుకు రంగం సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి డిఎఫ్ఓ, పాడా ప్రోజెక్ట్ డైరెక్టర్, కాకినాడ రూరల్, యు. కొత్తపల్లి, తొండంగి తహశి ల్దారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కాకినాడ జిల్లా తీరంలో ప్రతిపాదించిన బీచ్ ప్లాంటేషన్ ప్రణాళిక పై చర్చించి ఆదేశాలు జారీ చేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ తీరానికి తుఫానుల నుండి రక్షణ కల్పించడంతో బాటు, సుందరీకరణ, ఆదాయ కల్పన, టూరిజం ప్రొమోషన్ లక్ష్యాలుగా అందుబాటులో ఉన్న ఖాళీ భూముల్లో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పెద్ద ఎత్తున మొక్కలు నాటి సంరక్షించే కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ఇందుకు తొలి దశగా కాకినాడ రూరల్ మండల్ తీరంలోని నేమాం, తమ్మవరం, యు. కొత్తపల్లి మండలంలో కొమరగిరి, తొండంగి మండలం లోని ఒంటిమామిడి, గొల్లముసలయ్యపేట, వేమవరం వద్ద సుమారు 70 ఎకరాల తీర భూములను గుర్తించడం జరిగిందన్నారు. ఈ భూములలో నాటేందుకు అనువైన వృక్ష జాతులకు చెందిన లక్ష మొక్కల సాప్లింగ్ లను వర్షాలు ప్రారంభానికి ముందే సిద్ధం చేయాలని డిఎఫ్ఓ ను కోరారు. అలాగే ఉపాది హామీ పథకం ద్వారా మొక్కలు నాటే పనులను మండల తీర్మానాలతో చేపట్టేందుకు ఈ నెల 15వ తేదీ లోపు శాంక్షన్ లు పూర్తి చేయాలని డ్వామా అదికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎఫ్ఓ డి.రవీంద్రనాథరెడ్డి, పాడా ప్రోజెక్ట్ డైరక్టర్ ఎ.చైత్ర వర్షిణి, కాకినాడ రూరల్, యు. కొత్తపల్లి, తొండంగి తహసీల్దార్లు పాల్గొన్నారు.

### జనసేన పార్టీ ఆధ్వర్యంలో...

## పాత్రికేయుల దినోత్సవ వేడుకలు

**పామిడి మే 03 సూర్య న్యూస్** పాత్రికేయుల దినోత్సవం సందర్భంగా పామిడి పట్టణంలో ఉన్నటువంటి చైతన్య స్కూల్ నందు అంతర్జాతీయ పాత్రికేయుల దినోత్సవం సందర్భంగా



సీనియర్ పాత్రికేయులు రౌతుల నాగరాజు గద్దల మల్లికార్జున కు జనసేన పార్టీ ఆధ్వర్యంలో సన్మానించారు .పాత్రికేయులు జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసం పనిచేసే నిస్వార్థ సేవకుడు ఎవరైనా ఉన్నారంటే కేవలం పాత్రికేయులు అన్నారు పాత్రికేయులు వృత్తి ప్రతిపక్ష నాయకులేమో అన్ని నిజాలే రాయమని అభివృద్ధి చేశామని చెబుతారు ప్రతిపక్ష నాయకులు మాత్రం ఎక్కడా అభివృద్ధి జరగలేదని ఆరోపిస్తారు ఇద్దరికీ సమనాయంగా పనిచేస్తూ వారి అభిమానం పొందుతున్నటువంటి పాత్రికేయుల జీవితం కత్తి మీద సాంము లాంటిది అవసరమున్నప్పుడు మా పాత్రికేయుడు అంటారు అవసరం తీరిపోయిన తర్వాత మీరు ఎవరో మాకు తెలియదని విధంగా కొంతమంది రాజకీయ నాయకులు ప్రవర్తించడం పాత్రికేయులు చాలా బాధాకరంగా ఉంటుంది ఎందుకంటే ఎవరి దగ్గర ఏమాత్రం ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ సేవ చేస్తున్నటువంటి పాత్రికేయ రంగం చాలా గొప్పదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కత్రిమల సుబ్బు, రాచపల్లి శ్రీనివాసులు, బీమా చౌదరి, కిరణ్,కంబిరెడ్డి, రాజు, సుబ్బు ఆచారి, రామ్మోహన్ రెడ్డి, బాలాజీ,మరియు జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్షావలి సంయుక్త కార్యదర్శి లాలు, వడ్డే రాము, సూర్య, కాజా, జమీర్, అంజి,లాయర్ సతీష్, కత్రిమల సుబ్బు,తదితరులు పాల్గొన్నారు.

### వలస ఆదివాసీ గ్రామాల్లో...

## ఆసిమోటోమాటిక్ ఫివర్ సర్వే

**మణుగూరు మే 03 సూర్య న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని శివలింగాపురంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నిశాంత్ రావు బృందం మండల పరిధిలో గల



వలస ఆదివాసి గ్రామమైన బుడుగుల, ఖమ్మం తోగు గ్రామాల్లో శనివారం ఆసిమోటోమాటిక్ ఫివర్ సర్వే నిర్వహించారు. రక్త నమూనాలను ఆర్.డి.టి పరీక్ష ద్వారా చేసి మలేరియా లేదని నిర్ధారించారు. అనంతరం హెల్త్ క్యాంపు నిర్వహించి పిల్లలకు, పెద్దలకు వివిధ రుగ్మతలకు మందులు అందించామని తెలిపారు. పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు టీకాలు వేయడం జరిగిందన్నారు. ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మలేరియా రాకుండా తీసుకోవాల్సిన చర్యలను డాక్టర్ నిశాంత్ రావు ఆదివాసీలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి వీరాస్వామి, హెచ్.వి అనసూర్య, హెల్త్ అసిస్టెంట్ లు - రాంప్రసాద్, కృష్ణ, సుజాత, కౌసల్య, ఎమ్.ఎల్.హెచ్.పి ప్రియా భారతి, రవి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన

**పామిడి మే 03 సూర్య న్యూస్** పట్టణంలో ఉన్నటువంటి షాదీ ఖానా నందు శనివారం హమారా ఇస్లాం డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



నిర్వహించారు ఈ శిబిరానికి దాదాపు 200 మంది వైద్య పరీక్షలు నిర్వహించారు గతంలో రాబోయే రోజుల్లో కూడా చేయించడమే గాక ఉచిత మందులు కూడా సరఫరా చేయడానికి కమిటీ సభ్యులు ముందున్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జిలాన్ భాష షాదిక్ వలి ఖాజ, అబ్దుల్ మైదు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### క్రికెట్ టోర్నీని ప్రారంభించిన

## ఎమ్మెల్యే తాతయ్య

**జగ్గయ్యపేట మే03 సూర్య న్యూస్ :** వత్సవాయి గ్రామ హై స్కూల్ నందు ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాష్ట్రస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలను శనివారం స్థానిక




నాయకులతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) క్రికెట్ బ్యాట్ ఆడి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడాకారులు సమయస్ఫూర్తితో ఆటలను ఆడాలని, క్రీడల వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, పెద్ది రామారావు, చిట్టూరి రమేష్, ఉప్పు గంట్ల రాధాకృష్ణ, కొణతాల రామకృష్ణ,మన్నె నారాయణ రావు, నరమనేని శ్రీను, నెల్లూరి శ్రీను, చెన్న బాలకృష్ణ, మండల సమైక్య కృష్ణవేణి, ఏసుపోగు రవి, రాయల మోహన్రావు, బొబ్బిళ్ళపాటి ప్రసాద్, దారెల్లి చిరంజీవి, బొల్లం పురుషోత్తం, మార్కపుడి వంశి, ఆదిమళ్ల రమేష్, అన్నెపాక దుర్గ,దాసు, వడ్లమూడి అజేష్,పీఈటీ బాబురావు, షేక్ దూద్ ,షేకు సైదా, రాయబారపు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి అధికారుల చెర నుండి గ్రామపంచాయతీ ని కాపాడండి

**భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్**

**వేంపల్లి మే 03సూర్య న్యూస్:** మేజర్ పంచాయతీలో పనిచేసే అవినీతి అధికారులను పక్కనపెట్టి గ్రామపంచాయతీని కాపాడాలని మండల తెదేపా కన్వీనర్ సింగారెడ్డిరామ మునిరెడ్డి, జిల్లా భాజపా ప్రధాన కార్యదర్శి గాలి ప్రసాద్ జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మిని కోరారు . డిపిఓ శనివారం వేంపల్లిలో పారిశుద్ధ పరిస్థితులను పరిశీలించేందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు ఆమెను కలిసి పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. కడప జిల్లా లోనే మేజర్ పంచాయతి అయిన వేంపల్లి గ్రామ పంచాయతి లో 2019, నుంచి 2022, మధ్య కాలం లో అప్పటి ఈ ఓ, మల్లికార్జున్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ హరికృష్ణలు, కలిసి నీటి పన్నులు , ఇంటి పన్ను , ఇంటి యజమానుల పేర్లు మార్పులు , కొత్త ఇళ్ళ నిర్మాణ ప్లాన్ అప్రువల్స్ విషయం లో దొంగ బిల్లులు ఫోర్జరీ సంతకాలతో ప్రజల నుంచి లక్షలు వసూలు చేసి దిగమింగారన్నారు ఈ విషయం అప్పట్లో సదరు అధికారులు 60 లక్షలకు పైగా ప్రజల డబ్బు దిగమింగిన విషయం వెలుగు చూసిందన్నారు ఇటివల అవినీతి ఆరోపణల పై గ్రామ పంచాయతి ఈ ఓ" సస్పెండ్ అయ్యారని, అవినీతి



లో పాత్ర ఉన్న అప్పటి ఈ ఓ, ను ఉన్నత అధికారులు చక్రాయపేట కు బదిలీ చేయడం జరిగిందన్నారు. అయితే అవినీతికి పాల్పడిన జూనియర్ అసిస్టెంట్ ఇక్కడే ఉంటూ రికార్డులు తన వద్ద ఉంచుకొని సిబ్బందిపై రుబాబు చేస్తున్నారన్నారు. జూనియర్ అసిస్టెంట్ అవినీతిపై పులివెందుల డిఎల్పిఓ, విచారణ జరుపు తున్నారని, ప్రజల సొమ్ము లక్షల్లో తిన్న అతన్ని ఇక్కడి నుంచి డిప్యుటేషన్పై వేరే చోటికి పంపాలన్నారు. సదరు జూనియర్ అసిస్టెంట్ ఇక్కడే కొనసాగితే దొంగ చేతికి తాళాలు ఇచ్చినట్లు అవుతుందని వారు పేర్కొన్నారు. గత ఈఓ , కూడా ఈ జూనియర్ అసిస్టెంట్కు 20 నెలలుగా ఎలాంటి రికార్డులు ఇవ్వకుండా పక్కన పెట్టారని వారు గుర్తు చేశారు, తామిచ్చిన ఆధారాలను క్షుణ్ణంగా చూసి సదరు జూనియర్ అసిస్టెంట్ పై చర్యలు తీసుకోవడమా లేక డిప్యుటేషన్పై పంపడమా ఏదో ఒకటి చేయాలి అన్నారు. వారిచ్చిన అవినీతి ఆధారం చూసిన డిపిఓ రాజ్యలక్ష్మి, తప్పనిసరిగా ఈ వ్యవహారంపై పులివెందుల డిఎల్పిఓ రమాదేవితో ,విచారణ జరిపించి సదరు జూనియర్ అసిస్టెంట్ , హరికృష్ణను విధులకు దూరంగా పెడతామని వారికి డిపిఓ, హామీ ఇచ్చారు.

సూర్య

ఆదివారం 04 మే, 2025

### విింజమూరులోని సి హెచ్ సి లో డయాలసిస్ కేంద్రాన్ని నూతనంగా ప్రారంభించిన ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ

# మంత్రి వై సత్య కుమార్ యాదవ్



**ఉదయగిరి మే 03సూర్య న్యూస్ :** కూటమి ప్రభుత్వం గత పది నెలలుగా వైద్య ఆరోగ్య రంగంలో పెను మార్పులకు శ్రీకారం చుట్టినట్లుగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. శనివారం ఉదయగిరి నియోజక వర్గంలోని వింజమూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో 5 పడకల డయాలసిస్ సెంటర్ ను మంత్రి సత్య కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అత్యంత వెనుకబడిన ఉదయగిరి నియోజకవర్గం తన సొంత నియోజక వర్గం లాంటిదన్నారు. భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సహచర్యంలో ఉదయగిరి తో ప్రత్యేక అనుబంధం నెలకొందన్నారు. ప్రధానమంత్రి నేషనల్ డయాలసిస్ పథకం కింద గత ప్రభుత్వంలో 5 సంవత్సరాల కాలంలో కేవలం 21 ఏర్పాటు చేస్తే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం పది నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 18 డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేసిందన్నారు. అందులో ఉమ్మడి నెల్లూరు జిల్లాలో మూడు డయాలసిస్ సెంటర్లు మంజూరు చేశామని తెలిపారు. రాష్ట్రంలో డయాలసిస్ రోగులు పెరుగుతున్న వైనంపై శాస్త్రీయంగా పరిశోధించామని, కేవలం గత ప్రభుత్వంలో నాణ్యతలేని మద్యం తాగటం వల్లనే కిడ్నీ కేసులు విపరీతంగా పెరిగినట్లుగా గమనించామన్నారు. గత ప్రభుత్వం ప్రజారోగ్యంతో చెలగాటమాడటంతో కొన్ని వేల కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయి రోడ్డున పడ్డాయన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం నాణ్యమైన మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ కింద 4200 కోట్ల రూపాయల నిధులను వ్యయం చేస్తున్నామన్నారు. అదేవిధంగా స్టెమి కార్యక్రమం ద్వారా దాదాపు 2800 మంది ప్రాణాలు కాపాడామన్నారు. గుండెపోటుకు గురైన వారికి గోల్డెన్ అవర్ లో అందించేందుకు 45000 ఖరీదు చేసే ఇంజక్షన్లను ఉచితంగా అందజేస్తున్నామన్నారు. అదేవిధంగా నాలుగు కోట్ల పది లక్షల మందికి ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయాలని లక్ష్యంగా పెట్టుకొని, ఇప్పటివరకు మూడు కోట్ల మందికి పరీక్షలు నిర్వహించామన్నారు. వివిధ రకాల క్యాన్సర్లను ప్రాథమిక దశలోనే గుర్తించినట్లయితే ప్రాణాలు కాపాడుకునే అవకాశం ఉంటుందన్నారు. అందుకోసమే ప్రివెంటివ్ అంకాలజీ యూనిట్లు పెట్టేందుకు నిర్ణయించామన్నారు. అదేవిధంగా ఉదయగిరి నియోజకవర్గంలో పిపిపి పద్ధతిలో 100 నుండి 200 పడకల మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించేందుకు అనుమతిస్తున్నామన్నారు. అలాగే ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ మాట్లాడుతూ, ప్రజా సమస్యలను తెలుసుకొని పరిష్కరించే ఏకైక ప్రభుత్వం తమదన్నారు. ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి శాఖలో ఎన్నో విధాల మార్పులు తెచ్చారన్నారు. ముఖ్యంగా కార్డియాక్ అరెస్టు అయిన వారి విషయంలో 45000 ఖరీదు చేసే ఇంజక్షన్లను ప్రభుత్వ వైద్యశాలల్లో అందుబాటులో ఉంచి ఉచితంగా అందజేయడం గొప్ప విషయమన్నారు. అలాగే నియోజకవర్గంలోని 83 విలేజ్ క్లినిక్లలో పనిచేసే సిబ్బంది అలసత్వం వీడి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. అదేవిధంగా ఉదయగిరి జిల్లా కేంద్రంనకు సుదూరంగా ఉన్న దృష్ట్యా ఆరోగ్యపరంగా మరిన్ని వసతులు కల్పించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి , కంభం విజయరామిరెడ్డి , వంటేరు వేణుగోపాల్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ చంచల బాబు యాదవ్ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాత, డి సి హెచ్ ఎస్ మునుస్వామి, మరియు బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.


### సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్

## పోస్టుల భర్తీకి మే వరకు పొడిగింపు

**నెల్లూరు మే 03 సూర్య న్యూస్** ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ కోర్ట్, నెల్లూరు వారు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా యూనిట్‌లోని నెల్లూరు, కోవూరు, కావలి మరియు ఆత్మకూరు లలో ఖాళీగా ఉన్న నాలుగు సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్‌ల పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి గడువును ఈ నెల 31 తేదీ వరకు పొడిగించినట్లు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి జి.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీగా ఉన్న నాలుగు పోస్టులకు కేవలం ఇద్దరు అభ్యర్థులు మాత్రమే తమ దరఖాస్తులను సమర్పించినందున, ఈ నోటిఫికేషన్ యొక్క చివరి తేదీని 30 రోజులు పొడిగించారు. ఆసక్తిగల అభ్యర్థులు నోటిఫికేషన్‌లో పేర్కొన్న అర్హతల ప్రకారం నిర్ణీత ప్రొఫార్మాలో తమ దరఖాస్తులను ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ కోర్ట్, నెల్లూరులో మే 31సాయంత్రం 05.00 గంటలలోపు సమర్పించవలసిందిగా కోరారు.

# లేబర్ చట్టాలపై అవగాహన

**హిందూపురం మే 03సూర్య న్యూస్:** స్థానిక పట్టణం లోని త్యాగరాజునగర్ లొ కార్మిక చట్టాలపై అవగాహన సదస్సుశుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా




లోక్ అదాలత్ పి ఎల్ వి లు మాట్లాడుతూ కార్మికులు, ఉద్యోగ సంస్థలు, కార్మిక సంఘాలు మరియు ప్రభుత్వం మధ్య సంబంధాలను నియంత్రించే చట్టాలు, నిబంధనలు మరియు పాలసీల సమితి అనే అంశాలపై ఈ చట్టాలు కార్మికుల హక్కులు, బాధ్యతలు మరియు పని పరిస్థితులను రక్షిస్తాయని అలాగే యజమానుల బాధ్యతలను నిర్దేశిస్తాయని తెలిపారు. కార్మిక చట్టాల ప్రాధాన్యత కార్మికుల హక్కుల రక్షణ కార్మిక చట్టాలు కార్మికుల హక్కులు, ఉదాహరణకు కనీస వేతనం, పని గంటలు, సెలవులు, సమాన వేతనం మరియు పని ప్రదేశంలో భద్రతలను రక్షిస్తాయనీ పేర్కొన్నారు.కార్మిక చట్టాలు పని పరిస్థితులను మెరుగుపరచడానికి సహాయపడతాయి. ఉదాహరణకు పని గంటలు, విశ్రాంతి విరామాలు మరియు పని ప్రదేశంలో భద్రత కల్పించాలి.కార్మిక చట్టాలు యజమానుల బాధ్యతలను నిర్దేశిస్తాయి, ఉదాహరణకు కార్మికులకు వేతనం చెల్లించడం, పని పరిస్థితులను మెరుగుపరచడం మరియు చట్టాలను పాటించడం.భారతదేశంలో కార్మిక చట్టాలు వివిధ రంగాలకు వర్తిస్తాయని విశదీకరించారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ పి ఎల్ వీ లు కే.మాళప్ప, గోపాలకృష్ణ, శశి కుమార్,చంద్ర కాంత్ ,పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బాధితులకు మెరుగైన...

# వైద్య సౌకర్యాలు కల్పించండి : జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా







**కర్నూలు మే 03సూర్య న్యూస్:** శ్రీశైలం దర్శనానంతరం తిరిగి వస్తూ నంద్యాల జిల్లా బైర్లూటి సమీపంలో ప్రమాదానికి గురై గాయపడిన బాధితులకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆసుపత్రి అధికారులను ఆదేశించారు. ఆదోని పట్టణ వాసులు శ్రీశైలం దర్శనానంతరం తిరిగి వస్తూ నంద్యాల జిల్లా బైర్లూటి సమీపంలో ప్రమాదానికి గురై గాయపడి కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సందర్భంగా శనివారం వారిని జిల్లా కలెక్టర్ పరామర్శించారు.పురుషుల మరియు స్త్రీల వార్డులలో చికిత్స పొందుతున్న వారి దగ్గరకు వెళ్ళి జిల్లా కలెక్టర్ వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఆందోళన చెందవద్దని, మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ బాధితులకు ధైర్యం చెప్పారు. గాయపడ్డ వారందరికీ మెరుగైన వైద్య చికిత్స అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు.జిజిహెచ్ సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు గాయపడ్డ వారి ఆరోగ్య పరిస్థితి, చికిత్స వివరాలను కలెక్టర్ కు వివరించారు.. జిల్లా కలెక్టర్ ఆసుపత్రి పర్యటనలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు,ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ విజయకుమార్, నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి రంగస్వామి , జిల్లా అధ్యక్షుడు వీరన్న పాల్గొన్నారు.

### ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-1 మెయిన్స్

# తొలిరోజు పరీక్ష

**జిల్లా కలెక్టర్ లక్ష్మీశా**

**ఎన్టీఆర్ బ్యూరో మే03 సూర్య న్యూస్ :** ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు శనివారం ప్రారంభం కాగా తొలిరోజు తెలుగు పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని, జిల్లాలో మొత్తం



1,801 మంది అభ్యర్థులకుగాను 1,161 మంది (64.46 శాతం) మంది హాజరయ్యారని జిల్లా కలెక్టర్ డా జి లక్ష్మీశ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ నెల 3వ తేదీ నుంచి 9వ తేదీ వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరగనున్నాయి. రాత పరీక్ష (ట్యాబ్ ఆధారిత, డిస్క్రిప్టివ్) ఉదయం 10 గంటల నుంచి ఒంటిగంట వరకు జరుగుతుంది. విజయవాడలో ఆరు కేంద్రాల్లో ఈ పరీక్షలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో కలెక్టర్ లక్ష్మీశ శనివారం ఉదయం బిషప్ అజరయ్య బాలికల జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రంలో అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసేందుకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఫర్నిచర్, లైటింగ్, తాగునీరు, మరుగుదొడ్లు, మెడికల్ క్యాంప్ తదితర ఏర్పాట్లను పరిశీలించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పరీక్ష నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు.లైజనింగ్ అధికారులు, అసిస్టెంట్ లైజనింగ్ అధికారులు, సూపర్‌వైజర్లు తదితరులు పటిష్ట సమన్వయంతో పనిచేయాలన్నారు. భద్రత పరంగా కూడా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.

### అశ్విన్ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన

## వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్

**హిందూపురంమే 03సూర్య న్యూస్ :** స్థానిక పట్టణానికి చెందిన వై సి పి వాల్మీకి యూవ నాయకుడు లోకేష్ కుమారుడు అశ్విన్ కరెంట్ షాక్ తొ మృతి చెందడం జరిగింది.ఈ



విషయం తెలుసుకొని వై సి పి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ అశ్విన్ మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అక్రమ కేసువిషయం లొ జైలులో ఉన్న వైసిపి యువ నాయకుడు వాల్మీకి లోకేష్ కుమారుడు (అశ్విన్) నిన్నటి రోజున ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ గురై మృతి చెందిన విషయం తెలవగానే బాధతో తన తలను జైలు గోడకు బాదుకోవడంతో తలకు దెబ్బ తగిలి శ్వాస తీసుకోవడానికి ఇబ్బందిగా ఉండడంతో, చికిత్స అనంతరం సబ్ జైలు దగ్గర లోకేష్ ను పరామర్శించి, హిందూపురం లోని ముదిరెడ్డిపల్లి లో వాల్మీకి లోకేష్ స్వగృహం నందు (అశ్విన్) పార్థీవ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ ఈ కార్యక్రమం లొ హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త కురుబ దీపిక వేణురెడ్డి, రాష్ట్ర మహిళ విభాగ ప్రధాన కార్యదర్శి మధుమతి,జిల్లాలోని వైసీపీ నాయకులు, వాల్మీకి లోకేష్ ను పరామర్శించి, ధైర్యంగా ఉండు నీకు ఎప్పుడు మేము, పార్టీ అండదండగా ఉంటామని భరోసా ఇచ్చారు.వందలాది మంది వై ఎస్ ఆర్ సి పి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### కిషోర్ బాలికలకు సమాజంపై...

# అవగాహన కల్పించాలి

**హిందూపురం మే 03 సూర్య న్యూస్:** స్థానిక పట్టణంలోని 13వ వార్డు ఎన్టీఆర్ కాలనీ అంగన్వాడి కేంద్రంలో హిందూపురం ప్రాజెక్టు ఐసిడిఎస్ సిడిపిఓ శాంతి ఆదేశాల మేరకు



సూపర్వైజర్ అనిత సూచన మేరకు ఈనెల రెండు నుండి జూన్ 10వ తేదీ వరకు కిషోర్ వికాసం పై వేసవి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మహిళా సంరక్షణ కార్యదర్శి కవిత తెలిపారు. 11 నుంచి 18 సంవత్సరాలలోపు ఆడపిల్లలని కిషోర్ బాలికలగా గుర్తించబడుతారు కిషోర్ బాలికలకు చదువు పైన, పోషకాహారం పైన ,వ్యక్తిత్వ వికాసం పైన ,పరిసరాలు, సమాజం గురించి అవగాహన కల్పించారు. ఈ వేసవి శిక్షణ కార్యక్రమాలను ఉపయోగించుకోవాలన్నారు, ఆరోగ్యపరంగా, ఆర్థికంగా, సామాజికంగా, ఎలా నడుచుకోవాలో తెలియజేశారు, ఎలాంటి జాగ్రత్త తీసుకోవాలో ,ఈ శిక్షణ షెడ్యూల్ ప్రకారం తెలియజేశారు, ఈ షెడ్యూల్ ఉన్నంతవరకు కిషోర్ బాలికలు అందరూ విషయాన్ని శ్రద్ధగా వినాలన్నారు , కిషోర్ వికాసమే రేపటి నవ సమాజానికి నాంది కనుక బాల్య వివాహాలు జరగకుండా తమను తామే రక్షించుకోవాలన్నారు, సమాజంలో జరిగే అనర్థాల బారిన పడకుండా స్వీయ రక్షణ కోసం కొన్ని ట్రిక్స్ నేర్చుకోవాలని ,ఆర్థికపరమైన సూచనలను అవలంబించాలన్నారు, కిషోర్ బాలికలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందితే సమాజం బాగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు లక్ష్మీదేవి ,లక్ష్మి, మంజుల, ఖాసింబి,కిషోర్ బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి పునర్నిర్మాణానికి నూతన శుభారంభం

**ఎన్టీఆర్ బ్యూరో మే03 సూర్య న్యూస్ :** మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేశ్ అమరావతి రాజధాని పర్యటన సందర్భంగా తండోపతండాలుగా తరలి వచ్చిన ప్రజలకు



పునర్నిర్మాణం విషయంలో భరోసా కల్పించిన మోదీ కి ప్రజలు, రైతులు మరియు అభివృద్ధి కోరే ప్రతి తెలుగు వ్యక్తి తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్ అన్నారు. శనివారం జగ్గయ్యపేటలో విలేకరుల సమావేశంలో రఘురామ్ మాట్లాడారు.ఈ పర్యటన దశాబ్దకాలపు ప్రజల పోరాటానికి న్యాయం చేయడమే కాకుండా, గతంలో ఆరంభించిన రాజధాని నిర్మాణాన్ని మళ్లీ గట్టి పునాది మీద నిలబెట్టే సంకేతంగా నిలిచింది. ఈ నలుగురు నేతలు ఒకే వేదికపై కనిపించడం రాష్ట్ర రాజకీయ చరిత్రలోనే అరుదైన ఘట్టం. ఇది ప్రజల ఆకాంక్షలకు గౌరవంగా మారిన దృశ్యంగా నిలిచిందని అన్నారు. నరేంద్ర మోదీ అమరావతి భవిష్యత్తుపై వెలిబుచ్చిన వ్యాఖ్యలు ప్రజలలో నూతన ఆశను రేకెత్తించాయి. రాజధాని నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వం తమ మద్దతు కొనసాగిస్తుందన్న నమ్మకాన్ని ఆయన ప్రసంగం నుండి ప్రజలు గ్రహించారు. “అమరావతి అభివృద్ధి మాత్రమే కాకుండా, ఇది ఆంధ్రప్రదేశ్ కలలకి ప్రతీకగా మారుతుంది” అన్న ఆయన మాటలు ప్రజల హృదయాలను తాకాయి.ప్రపంచబ్యాంకు, ఏడీబీల నుంచి 15 వేల కోట్ల రుణం మంజూరైంది. జర్మనీకి చెందిన డెవలప్మెంట్ బ్యాంకు కేఎఫ్‌డబ్ల్యూ నుంచి రూ.5 వేల కోట్లు, హడ్కో నుంచి 15,400 కోట్లు రుణాలు కల్పించడం హర్షణీయమని అన్నారు.

# నిస్వార్థ సేవలకు గుర్తింపు ఉంటుంది

## డాక్టర్ చంద్రశేఖర్ వైద్యునిగా అందించిన సేవలే వైస్ ఛాన్స్ లర్ ను చేశాయి:జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా

**కర్నూలు మే 03సూర్య న్యూస్:** కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కార్డియాలజీ విభాగపు అధిపతి డాక్టర్ చంద్రశేఖర్ అందించిన వైద్య సేవలు ఆయనను ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ను చేశాయని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.జి. జి, హెచ్ సూపర్ స్పెషాలిటీ కార్డియాలజీ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ చంద్రశేఖర్ ను ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ గా నియమించిన సందర్భంగా శనివారం కార్డియాలజీ విభాగపు సమావేశ మందిరంలో నిర్వహించిన సన్మాన సభలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... డాక్టర్ చంద్రశేఖర్ వైద్యులుగా జిల్లా ఆసుపత్రిలో పనిచేయడం అందరి మన్ననలు పొందడం వలన పదవీ విరమణ తర్వాత కూడా కార్డియాలజీ విభాగానికి అధిపతిగా కొనసాగిస్తూ ఉండడం , ఇక్కడే పనిచేస్తూ ఉండడం వలన ఆయన ఈ రోజు ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ కి వైస్ ఛాన్సలర్ గా నియమింపబడ్డారని తెలిపారు. ఆయనను వైస్ ఛాన్స్ లర్ గా ఎన్నుకోవడం గొప్ప విషయం అని కలెక్టర్ తెలిపారు. “ మనం చేసే సేవలే మనకి గుర్తింపుని తీసుకు వస్తాయని “ జిల్లా కలెక్టర్ తెలిపారు.







ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ కి రాయలసీమ నుండి వైస్ ఛాన్స్ లర్ గా ఎన్నుకోబడ్డ మొట్ట మొదటి వ్యక్తి డాక్టర్ చంద్రశేఖర్ అని తెలిపారు. మన డాక్టర్ వైస్ ఛాన్సర్ గా నియమింపబడడం వలన కర్నూలు మెడికల్ కాలేజీ కి మరియు జిల్లా ఆసుపత్రికి మరింత మంచి జరుగుతుందని , అదనంగా సౌకర్యాలు వచ్చే అవకాశం పుష్కలంగా ఉంటాయని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ... కర్నూలు జిల్లా పర్ల లోనే ఇంటర్మీడియట్ చదివాను, ఇక్కడే మెడికల్ కాలేజీ లో చేరానని తెలిపారు. వివిధ కోర్సుల అనంతరం కార్డియాలజీ విభాగంలో దాదాపు 20 సంవత్సరాల సేవలు చేస్తూ విభాగాన్ని అభివృద్ధి చేశానని, హాస్పిటల్ సూపరిండెంట్ గా కూడా పనిచేశానని తెలిపారు. ఉమ్మడి జిల్లా ప్రజలు, నాయకుల ఆశీర్వాదంతో ఈరోజు ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ గా నియమింపబడ్డానని అందుకు అందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని తెలిపారు. ముఖ్యంగా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు నన్ను గుర్తించి నాకు ఛాన్సలర్ గా అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని తెలియజేశారు. రాష్ట్రంలో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, 19 ప్రైవేట్ మెడికల్ కాలేజీలు ఉన్నాయని, అన్నింటిని సందర్శించిన తరువాత కార్యాచరణ సిద్ధం చేసుకుని చర్యలు తీసుకుంటానని తెలియజేశారు. కర్నూలు మెడికల్ కాలేజ్ మరియు ఆసుపత్రి అభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ సమయంలో అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఆసుపత్రి సూపరిండెంట్ వెంకటేశ్వర్లు , మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ చిట్టి నరసమ్మ డాక్టర్ చంద్రశేఖర్ సేవల ను కొనియాడుతూ అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణారెడ్డి మెమోరియల్ గోల్డ్ మెడల్ సాధించిన డాక్టర్ మహేష్ %వీణ% ని , డాక్టర్ చంద్రశేఖర్ మరియు కలెక్టర్ పి.రంజిత్ బాషా ల ను సన్మానించారు.

ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరమును...

## సద్వినియోగం చేసుకోండి: రోటరీ క్లబ్

**ధర్మవరం మే 03 సూర్య న్యూస్:** పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) ఈనెల 11వ తేదీ ఆదివారం ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరంలో నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహ, కార్యదర్శి నాగభూషణం, కోశాధికారి సుదర్శన్ గుప్తా, క్యాంపు చైర్మన్ కొండయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని సాంస్కృతిక మండలి లో శిబిర కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిబిరం రోటరీ క్లబ్, శంకరా కంటి ఆసుపత్రి బెంగళూరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారి సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిబిర దాతలుగా కీర్తిశేషులు పిన్ను సూర్యనారాయణ జ్ఞాపకార్థం భార్య వసుంధరమ్మ , కుమారులు సురేష్ బాబు,సునీల్ కుమార్ కుటుంబ సభ్యులు వ్యవహరిస్తున్నారని తెలిపారు. కంటి నిపుణులు సలహాలతో కళ్ళలలో ఉచిత లెన్స్ కూడా అమర్చబడునని తెలిపారు. కంటి పరీక్షలు చేయించుకునేవారు ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఓటర్ గుర్తింపు కార్డులలో ఏదైనా రెండు జిరాక్స్ కాపీలు, మూడు ఫోటోలు ఫోన్ నెంబర్ తో తప్పక రావాల్సి ఉంటుందని తెలిపారు. బీపీ, షుగర్ అధికంగా ఉన్నవారు పరీక్షలు నిర్వహించుకొని తగ్గిన తర్వాత రావాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో సత్రశాల ప్రసన్నకుమార్,శ్రీనివాసరెడ్డి, రత్నశేఖర్ రెడ్డి, నరేంద్ర రెడ్డి, శివయ్య, దాతలు పిన్ను సురేష్ బాబు, పెరుమాళ్లదాస్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



పేదల పట్ల గొప్ప మనస్సు చాటుకుంటున్న

## ఈఎంసీ ఫౌండేషన్

**పేద పిల్లలకు వృద్ధులకు వితంతువులకు నిత్యవసర సరుకులు పంపిణీ**

**ఉదయగిరి మే 03 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారు బుచ్చిరెడ్డిపాలెం మండలం న్యూ రామచంద్రపురం గ్రామంలోని మహిమ వర్షిప్ చర్చ్ ఆవరణంలో ఉన్నటువంటి చిన్నారులకు, వృద్ధులకు, అనాథలకు మరియు వితంతువులకు నిత్యవసరకులు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈఎంసీ ఫౌండేషన్ కార్యనిర్వాహకులు పి ఎడ్వర్డ్ మాట్లాడుతూ స్థానిక సంఘ కాపరులు పాస్టర్ జాషువా డానియల్, పాస్టర్ ఇస్సాకు వారు అందించిన సమాచారం మేరకు ఈరోజు ఈ కార్యక్రమం చేయడం జరిగిందని అన్నారు. అలాగే దేవుని కృపను బట్టి ఎన్నో సంవత్స రాలుగా పేదల పట్ల చేస్తున్నటువంటి ఇటువంటి సేవా కార్యక్రమాల ద్వారా చాలా సంతో షంగా ఉందని ఆయన అన్నారు. కనుక చిన్నపిల్లలు చక్కగా చదువుకొని, క్రమశిక్షణతో మెలిగి, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. అలాగే వృద్ధులు, అనాధలు, పేదల పట్ల ఈఎంసీ తమ వంతు తమ దృష్టికి వచ్చిన ప్రతి విషయంలో సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జాషువా దానియేలు, పాస్టర్ ఇస్సాక్, బ్రదర్ రవి మరియు సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.




కఠినాత్మక హృదయాలను కుదిపేసిన...

## పౌరాణిక రంగస్థలం


**పామిడి మే03 సూర్య న్యూస్** మండల కేంద్రమైన వజ్రకరూర్ గ్రామంలో పామిడి స్వరరాగ నాటక సమితి ఉచిత శిక్షణాలయం ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ప్రదర్శింపబడిన సత్యహరిద్రశ్చం అను రంగస్థలం పౌరాణిక నాటక ప్రదర్శనం కఠినాత్మక ప్రజల హృదయాలను కూడా కలుషితం చేసినది.రంగస్థల పౌరాణిక నాటక కళలు అంతరించిపోతున్న అరుణంలో నిరుపేద కళాకారులను ఆదుకునే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం తెలుగు భాష సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఉచిత రంగస్థల పౌరాణిక నాటకములు మంజూరు చేసినది.అందులో భాగంగా వజ్రకరూరు గ్రామంలో శుక్రవారం రాత్రి ప్రదర్శించిన సత్యహరిశ్చంద్ర నాటకం చూపరులను మనోభావాలపై ఆలోచింపచేసింది. ఆ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎం దేవరాజు నరహరి ఆంథోని నారాయణరెడ్డి మస్తాన్ వన్నూరప్ప అనితకుమారి నాగవేణి లు తమ తమ మధురగానము తోపాటు పోటీపడి నటనా చాతుర్యం కణపరచడంతో ప్రజలు వన్సు మోర్ల మరి మరి పాడించుకుని కళాకారులకు కనక వర్షం కురిపించారు. నాటకంను చూచుటకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం విశేషం. కళాకారులకు ప్రజలు సన్మానం చేశారు.



కే.టీ.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

## ప్రతిభ చూపిన ఎన్సిసి క్యాడేట్లు

**రాయదుర్గం మే 03 సూర్య న్యూస్** స్థానిక కే.టి.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రాయదుర్గం ఎన్సిసి విభాగానికి చెందిన ఐదుగురు క్యాడేట్స్ ఇటీవల కర్నూలులో జరిగిన ఇంటర్ డైరెక్టరేట్ షూటింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో ప్రతిభ కనపరిచారు. ఈ సందర్భంగా ఎన్సిసి క్యాడెట్లు అరవింద్, వంశీ, ఆసియా భాను, గౌతమి, లీలావతులను కళాశాల ప్రిన్సిపాల్ డా" ఆర్.రఘురామమూర్తి అభినందించడం జరిగింది. ఈ విధంగానే ఎన్సిసి యూనిట్ కు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన అభిలషించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా" శ్రీనివాసులు, ఎన్సిసి ఏ.ఎన్.ఓ కిరణ్ జక్కల, అధ్యాపకులు పరీషాఫిర్దోష్,సునీల్ కన్నా,బాల నరసింహులు, బాబు ఎన్. ఎస్. ఎస్. పి. ఓ. డి. నారాయణ మరియు ఎన్సిసి క్యాడెట్లు పాల్గొన్నారు.




# అరాచకం పరాకాష్టకు చేరింది

**నో స్కీమ్స్ ఓన్లీ స్కామ్స్..సంపద సృష్టి పేరుతో స్కాం లు చేస్తున్నారు**

**నెల్లూరు బ్యూరో మే03 సూర్య న్యూస్**

వైసీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో వెంకటగిరి వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరాచకం పరాకాష్టకు చేరింది అని అన్నారు..నో స్కీమ్స్ ఓన్లీ స్కామ్స్.. సంపద సృష్టి పేరుతోస్కాంలు చేస్తున్నారు ఆరోపించారు.జగన్మోహన్ రెడ్డి ఆలోచన నుండి పుట్టిన వాలంటీర్ వ్యవస్థ గురించి ఎన్నికలకు ముందు గౌరవ వేతనం 5 వేల నుండి 10 వేలు ఇస్తామని చెప్పి రాష్ట్ర వ్యాప్తంగా వున్న 2లక్షల పైన వాలంటీర్ లను జీవో లేదు అనే కారణంగా తొలగించారన్నారు. విజయవాడ వరదల సమయంలో ప్రజలు అందరూ వాలంటీర్ లను తలచుకున్నారు అని గుర్తు చేశారు.వాలంటీర్ ఇంచార్జ్ గా నాగార్జున ను నియమించారు,వెంకటగిరి లోనే ఈ ప్రక్రియ మొదలుపెట్టాం అని తెలిపారు. ఇక రానున్న రోజుల్లో జగన్ 2.0 కార్యకర్తలకే పెద్దపీట వెయ్యనున్నారని చెప్పారు. వెంకటగిరి నియోజక వర్గంలో జరిగే అన్యాయాలు అక్రమాలు చూస్తూ ఉన్నామని,పోలీసు స్టేషన్ లోనే కేసులు విచారణ తీర్పు లు జరుగుతున్నాయి చెప్పారు.వెంకటగిరి మున్సిపాలిటీ లో చైర్ పర్సన్ పై అవిశ్వాసం పెట్టిన కూటమి నేతలు ఓడిపోయారు అని తెలిపారు.వెంకటగిరి నియోజక వర్గంలో ప్రభుత్వ భూములు లాక్కోవడం,ఇసుక కనిపిస్తే దోచుకోవడం పక్క రాష్ట్రాలకు తరలించేస్తున్నారు చెప్పారు.కలువాయి మండలంతెలుగురాయపురం రాజుపాలెం వద్ద అక్రమంగా ఇసుక రీచ్ లు ఏర్పాటు చేసి రోడ్లు వేసి ఇసుక తరలిస్తూనే ఉన్నారు,అధికారులకు చెబితే తూతూ మంత్రం గా తనిఖీలు చేపట్టడం తప్ప చర్యలు లేవు.ఎంత దారుణం అంటే అక్రమ ఇసుక తరలిస్తున్న టిప్పర్ రోడ్డులో ఆగిపోతే ఆ విద్యార్థులు నడుచుకుంటూ వెళ్లారు అని చెప్పారు.అక్రమార్కులు భయపడే రోజులు పోయాయి అని అధికారులు, ప్రభుత్వం ఏమి చేస్తున్నారు అని ప్రశ్నించారు..అక్రమ ఇసుక మొత్తం బెంగుళూరుకు తరలిస్తున్నారు. సైదాపురం లో క్వార్జ్ అక్రమ మైనింగ్ పై ఓ సినిమా తీయొచ్చు అని చెప్పారు.అధికారికంగా మైన్స్ ఉన్న వారిని బెదిరించి 50 శాతం వాటా మాకే ఇవ్వాలి అంటూ మైన్ లు మొత్తం తమకే ఇస్తే వ్యాపారం చేసి వచ్చిన దానిలో 50 శాతం ఇస్తా అంటున్నారు.ఫిని క్వార్జ్ ప్రైవేటు లిమిటెడ్..జనవరి 25, 2025 లో 5 మంది డైరెక్టర్ లుగా మన్నెమాల విజయ కుమార్ రెడ్డి ఎండీ గా మేకా రవీంద్ర బాబు,ముళ్ళపూడి ప్రభాకర్ రావు,వీర్రాజు మావూరి, డైరెక్టర్ లు గా ఒక కంపెనీ స్థాపించారు అని నాలుగు నెలల ముందు స్థాపించిన ఫిని క్వార్జ్ కంపెనీ ఒక్కటే క్వార్జ్ ఖనిజం మొత్తం ఎగుమతులు చేస్తుంది,మరి ఎన్నో సంవత్సరాలుగా వున్న కంపెనీలు మాత్రం మూత బడిపోయాయి..మేం అధికారం లోకి వస్తె ఈ కంపెనీ అక్రమ వ్యవహారాలు అన్ని బయటకు తీస్తామన్నారు.. నెంబర్ ప్లేట్ లేని వాహనాలు వాడుతూ అరాచక శక్తులు విజిలెన్స్ అధికారులుగా వ్యవహరిస్తున్నారు.డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎందుకు మౌనంగా ఉన్నట్టు,అడవుల్లో కూడా అక్రమ మైనింగ్ చేస్తుంటే మాట్లాడరా?కాకినాడ లో సీజ్ ద షిప్ అన్న పవన్ సైదాపురం లో జరుగుతున్న అక్రమ మైన్ పై మాట్లాడాలి మరి ఈ గొంతు ఎందుకు మూగబోయింది అంటూ ప్రశ్నించారు.రౌడీ షీటర్ లతో అక్రమ మైన్ లు నడిపిస్తున్నారు అని తెలిపారు.అక్రమ మైనింగ్ చేస్తే అనుమతులు అవసరం లేదు,అక్రమ ఇసుక తరలిస్తుంటే అనుమతులు అవసరం లేదు,కానీ అక్రమ మైన్ లు సందర్శకోసం వెళుతున్న వైసిపి నాయకులను మాత్రం అనుమతులు తీసుకోవాలని పోలీసులు అడ్డుకుంటారు..అక్రమ వ్యవహారాలు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకు వెళతాం అని తెలిపారు.కూటమి ప్రభుత్వం ఒక్క రూపాయి తో వురసా కంపెనీకి 60 ఎకరాలు ఇవ్వడం ఏంటి?..సంపద సృష్టి అంటే రాష్ట్రం లో అన్ని వనరులు దోచుకోవడమేనా....? ప్రధాన మంత్రి సభలో లోకేష్ స్టేజ్ మీద ఎందుకు కూర్చున్నారో?సంక్షేమ పథకాలు అమలు చేయకుండానే గతం లో కంటే ఎక్కువ అప్పులు చేశారు,ఆ డబ్బులు ఎక్కడకు పోయాయే అమరావతి రాజధాని అనేది పెద్ద కూటమి ప్రభుత్వం మరో రెండేళ్లు మాత్రం అధికారం లో ఉంటుంది 2027 లో జమిలి ఎన్నికలు వస్తాయి వైసిపి సింగిల్ లార్జెస్ట్ పార్టీ గా అవతరించబోతుంది ఇది పక్కా. అని ధీమా వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమం లో నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి తో పాటు సైదాపురం మండల కన్వీనర్ మనరపు రవి, వైసిపి నాయకులు ప్రభాకర్ రెడ్డి,రాపూరు మండల కన్వీనర్ మధురెడ్డి , కలువాయి మండల కన్వీనర్ కృష్ణా రెడ్డి,నారాయణ రెడ్డి , శ్రీనివాసులరాజు మరి కొంతమంది మండల నాయకులు పాల్గొన్నారు.







ప్రభుత్వ మద్దతు ధరతో

## జొన్నలు కొనుగోలు

**జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్**

**నంద్యాల మే 03సూర్య న్యూస్:** ప్రభుత్వ మద్దతు ధరతో జొన్నలు కొనుగోలు చేసే నేపథ్యంలో నంద్యాల జిల్లాలో 30 వేల టన్నుల జొన్నల కొనుగోలుకు అనుమతి వుందని జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జొన్నల కొనుగోలు అంశాలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ జిల్లాలో 30 వేల టన్నుల జొన్నల కొనుగోలుకు గాను ఇప్పటివరకు 5000 మెట్రిక్ టన్నుల జొన్నలు మాత్రమే కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఇంకా 25 వేల టన్నుల జొన్నలు కొనుగోలు చేసేందుకు అవకాశం ఉందన్నారు. రైతు సేవా కేంద్ర పరిధిలో వ్యవసాయ సిబ్బంది ద్వారా షెడ్యూలింగ్ చేసుకున్న తర్వాతనే జొన్నలు అన్లోడింగ్ కి తీసుకొచ్చేలా రైతులకు తెలియజేయాలని సంబంధిత అధికారులను సూచించారు. ఎలాంటి షెడ్యూల్ చేయకుండా జొన్నలు తీసుకొస్తే సంబంధిత రైతుల జొన్నలు కొనుగోలు చేయబడవని తెలిపారు. షెడ్యూల్ చేయించుకున్న ప్రతి రైతు తమ పత్రాలు అనగా ఆధార్, బ్యాంకు పాస్ బుక్ మరియు పొలం పాస్ బుక్ ను కచ్చితంగా తీసుకురావడంతో పాటు అపాయింట్ చేసిన ఏజెన్సీ వారికి ఇచ్చి ఆన్లైన్లో ట్రక్ షీట్ జనరేట్ చేయించుకొనేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు తమ జొన్నల వెహికిల్స్ ని అన్లోడింగ్ గోడౌన్ కి తీసుకొని వచ్చి రెండు మూడు రోజులు నిరీక్షించవద్దని జేసీ తెలిపారు. రైతులెవ్వరు అపోహలకు గురికావద్దని, %ఖీూూ% నాణ్యతా ప్రమాణాల ప్రకారము ఉన్న ప్రతి రైతు జొన్నలను కొనుగోలు చేస్తామని జేసీ వివరించారు.



రైతుల పొలాల భూసార పరీక్షలు

## నిర్వహించిన -విహెచ్ ఓ బావని

**రైల్వే కోడూరు మే 03 సూర్య న్యూస్:** కొర్లకుంట పంచాయతీ రైతు భరోసా కేంద్రం సిబ్బంది వీహెచ్ఓ బావని ఆధ్వర్యంలో రైతుల పొలాల నుండి మట్టిని సేకరించి భూసార పరీక్షలు నిర్వహించారు రైతులకి భూభాగాలను బట్టి ఏ పంటకి ఏ భూమి అనుగుణంగా సత్ఫలితాలు ఇస్తుందో రైతులకి అవగాహన కల్పించి వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఓ బావని రామరాజు వెంకట్రాజు లక్ష్మి గ్రామ రైతులు పాల్గొన్నారు.



## పేదల వైద్యుడు ముఖ్యమంత్రి చంద్రబాబు : ఎమ్మెల్యే సత్యానందరావు

**బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధుల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

**కోనసీమ /రావులపాలెం మే 03 సూర్య న్యూస్:** వివిధ అనారోగ్య సమస్యలతో పలు ప్రయివేటు ఆసుపత్రులలో చికిత్స పొందిన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి సాయం చేస్తున్న ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల డాక్టర్ లాంటివారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే అందజేశారు.చెక్కులు పొందిన వారు పమ్మి వెంకట్రావు , ఆత్రేయపురం 60,000,పెనుమల్ల నాగ కుమారి , ఆత్రేయపురం 20,000,దొమ్మేటి వైష్ణవి, మెర్లపాలెం,37,551,వరసాల శ్యామల, ర్యాలీ 37,378,యర్రా ఏసుదాసు, దేవరపల్లి 40,000, ?నేతల కమల కృష్ణ కుమారి, దేవరపల్లి 25,000, ?మార్గాన రాజేష్,ఈతకోట - 23,400,కముజు సత్యనారాయణ, ఈతకోట 70,000,వీరవాసరపు మురళి కృష్ణ, గోపాలపురం2, 15,241, సానబోయిన నాగవెంకటరమణ, పొడగట్లపల్లి 40,000, యర్రంశెట్టి వేంకట సత్యనారాయణ, రావులపాడు 60,000, ?గొలుగూరి రామకృష్ణ శంకర రెడ్డి, రావులపాలెం 2,52,013, బంగారు జాన్సన్,రావులపాలెం 2,26,912,కొనాల సాయి కార్తీక్ రెడ్డి,ఊబలంక 1,45,920, ? బొక్కా శ్రీనివాస్, వెదిరేశ్వరం 52,384,చొడపనీడి రాంబాబు, కొత్తపేట, 39,114,పలివెల వంశీ కృష్ణ,కొత్తపేట, 77,250,లేళ్ల బుల్లబ్బాయి,మోడెకుర్రు 67,470,గొలకోటి రామ తులసి,మోడేకుర్రు,30,786, ?నూకల త్రిమూర్తులు,వానపల్లి, 30,786, ? నాగిరెడ్డి వీరన్న, చెముడులంక 89,211, ?దాసరి వెంకటేశ్వరరావు,జొన్నాడ - 55,000 నంద్యాల కొండావతి,మడికి 52,712,కోటిపల్లి వీర వెంకట సత్యనారాయణ మూర్తి,పెనికేరు 50,950,సూరపురెడ్డి పద్మజ,సంధిపూడి 45,350, నేటి దఫాలో మొత్తం 18,44,428, (పద్దెమ్మిది లక్షల నలభై నాలుగు వేల నాలుగు వందల ఇరవై ఎనిమిది రూపాయలు) రూపాయలు విలువ గల చెక్కులు పంపిణీ చేసినట్టు సత్యానందరావు తెలిపారు.చెక్కులు మంజూరుచేసినముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే సత్యానందరావు కృతజ్ఞతలు తెలిపారు.



# ఉద్యోగ, ఉపాధి అవకాశాలకై యువత ఉద్యమించాలి

**దేవనకొండలో ఘనంగా ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవం...ఏఐవైఎఫ్ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ మండల కార్యదర్శి బి.ఎస్. అబ్బాస్**

**దేవనకొండ మే 03సూర్య న్యూస్:** నేడు దేశవ్యాప్తంగా యువత అనేక సవాళ్లను ఎదుర్కొంటుందని ప్రధానంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారని తద్వారా ఉద్యోగ , ఉపాధి అవకాశాల సాధన కోసం యువత ఉద్యమించాల్సిన ఆవశ్యకత ఉందని సిపిఐ మండల కార్యదర్శి ఎం. నరసారావు, ఏఐవైఎఫ్ మాజీ మండల కార్యదర్శి బి.ఎస్ అబ్బాస్ లు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) 66వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని దేవనకొండ మండల కేంద్రం నందు గల సిపిఐ కార్యాలయం ముందు ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు బి. రవికుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ముందుగా ఈకార్యక్ర మంలో ఏఐవైఎఫ్ పతాకాన్ని ఏఐవైఎఫ్ మాజీ మండల కార్యదర్శి బి. ఎస్. అబ్బాస్ గారు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... దేశ భవిష్యత్తును నిర్మించాలన్న నవీన భారతాన్ని నిర్మించాలన్నా అది యువతతోనే సాధ్యమవుతుందని వారన్నారు. విద్యా వైద్యం ఉపాధి హక్కుల సాధన కోసం దేశంలోని కోట్లాదిమంది యువత పక్షాన నిలబడి పోరాడుతున్న ఏకైక సంఘం ఏఐవైఎఫ్ మాత్రమేనన్నారు. కేంద్రంలో 11 ఏళ్ల క్రితం అధికారాన్ని కైవసం చేసుకునే ముందు అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలు ఎంతవరకు నిలబెట్టుకున్నారనేది యువత గ్రహించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి యువజన వ్యతిరేక విధానాలపై పోరాటాలు కొనసాగించాలని వారు తెలిపారు.







సమగ్ర యువజన విధానం ద్వారా నిర్దిష్టమైన ఉద్యోగ ఉపాధి అవకాశాలు యువతకు కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు, యువజన సంఘం నాయకులు శేఖర్, భాస్కర్, తహ, పరమేష్, విజయ్, రాజశేఖర్, సురేంద్ర, నాగరాజు, రఫీ, విజయ్, షబ్బీర్, దొరబాబు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

ఆదివారం 04 మే, 2025

## జిల్లా స్థాయి సభ్యులుగా శేషం.సుదర్శన్

**జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్ చేతుల మీదగా నియామక పత్రం అందుకున్న శేషం సుదర్శన్**

**నెల్లూరు మే 03 సూర్య న్యూస్** జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ వెట్టి చాకిరీ నిర్మూలన చట్టం కమిటీ సభ్యులుగా మర్రిపాడు మండలం, రాంపల్లి గ్రామానికి చెందిన శేషం సుదర్శన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శనివారం కలెక్టరేట్లో జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్ ఐఎఎస్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ మేరకు శేషం సుదర్శన్ గతంలో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా అనేక అంశాలు మరియు కేసులపై



జిల్లా అధికారులను సమన్వయం చేసుకొని సేవలు అందించిన ఆయన మరోసారి జిల్లా విజిలెన్స్ కమిటీలో అవకాశం లభించడం విశేషం. ఈ సందర్భంగా శేషం సుదర్శన్ మాట్లాడుతూ కార్మికుల హక్కులు, బడిబాట పట్టే చిన్న పిల్లలచే వెట్టి చాకిరి చేయించే పారిశ్రామిక రంగాలు వివిధ సంస్థల్లో పనిచేస్తున్న వారిని గుర్తించి ఆ యొక్క సమస్యలను జిల్లా అన్నతస్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కమిటీలో నాకు చోటు కల్పించిన జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ఐఎఎస్ వారికి, జాయింట్ కలెక్టర్ కార్తీక్ మరియు జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ ఐపీఎస్ వారికి అదేవిధంగా సోషల్ వెల్ఫేర్ డిడికి ధన్యవాదాలు తెలియజేశారు.

## వర్ధంతి సందర్భంగా అభాగ్యులకు అన్నదాన కార్యక్రమం

**: రజిని ట్రస్ట్ రక్త బంధం ట్రస్ట్**

**ధర్మవరం మే 03 సూర్య న్యూస్** పట్టణం కి చెందిన రజిని ట్రస్టు-రక్త బంధం ట్రస్టు ఆధ్వర్యంలో నామాలకి చెందిన కీర్తిశేషులు ముత్యాల నారాయణరెడ్డి 5 వర్ధంతి సందర్భంగా ధర్మవరం రైల్వే స్టేషన్ చుట్టుపక్కల నిరాశ యాత్రీకులకు అన్నదానము చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగరాజు, మాట్లాడుతూ నామాలకి చెందిన ముత్యాల నారాయణరెడ్డి 5 వర్ధంతి సందర్భంగా అభాగ్యులకు అన్నదానంచేయడం గొప్పదానం ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉంది. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు కన్నా వెంకటేష్,మాట్లాడుతూ మన ఇంట్లో జరిగే ఫంక్షన్లకు కానీ వర్ధంతి కానీ మనకు ఉన్నదాంట్లో కొంతైనా పేదవారికి పంచడం చాలా సంతోషకరమని తెలియజేశారు ట్రస్ట్ సభ్యులు సురేష్, మాట్లాడుతూ అన్నదానము రక్తదానం చేయాలనుకున్నవాళు 9391553146,9731135903 ఫోన్ నెంబర్ సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, కన్నా వెంకటేష్, సమాజ సేవకులు కేతా లోకేష్, సురేష్, నాగరాజు, జయ శంకర, తాతయ్య,తదితరులు పాల్గొన్నారు.





## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముస్లింలకు క్షమాపణ చెప్పాలి

**టిప్పు సుల్తాన్ ఇత్తహాదుల్ ముస్లీమీన్ కమిటీ డిమాండ్**

**గుంతకల్లు మే 03 సూర్య న్యూస్ :** పట్టణం పాత బస్టాండు వద్ద ఉన్న టిప్పు సుల్తాన్ ఇత్తహాదుల్ ముస్లీమీన్ కమిటీ కార్యాలయం విలేకరుల సమావేశం నిర్వహించటం



జరిగింది. ఈ సందర్భంగా నాయకులుపత్రికా ముఖంగా మాట్లాడుతూ బాధ్యతాయుతమైన నటువంటి పదవిలో ఉంటూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ విధంగా మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా నిరాధారమైనటువంటి ఆరోపణలను ముస్లింలపై చేయడాన్ని టి.ఐ.ఎం తీవ్రంగా ఖండిస్తోంది అని వెంటనే ముస్లిం సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు. కాశ్మీర్ లోని పహల్గామ్ ఉగ్రవాద దాడికి గురి అయిన వారి ఆత్మ శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ ఈ విషయంపై సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకొని సమగ్ర విచారణ చేసి వెంటనే తగు చర్య తీసుకోవాలని మరియు దీనిపై రాజకీయం చేస్తూ తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇది కేవలం ఎన్నికల రాజకీయ అస్త్రంగా కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్నటువంటి విద్వేష రాజకీయాలు దీన్ని ప్రజలు గమనించాల్సిన అవసరం ఉంది ప్రతి ఒక్కరిని పేరు అడిగి దాడి చేశారని వస్తున్నటువంటి ప్రచారం ఎంత మాత్రం నిజమున్నదో తెలియాలి. అయినప్పటికీ అక్కడి యాత్రికులను రక్షించినటువంటి సయ్యద్ ఆదిల్ హుసేన్ షా ప్రాణాలనుఫణంగా పెట్టి యాత్రికులను రక్షించిన వ్యక్తి ఒక ముస్లిం అని గమనించాలి. ముస్లింలు పూర్తిగా ఉగ్రవాదులుగా అభివర్ణించడం ఇది సరైన విషయం కాదు గతంలో గుజరాత్, మాలేగావ్,బివండి మక్కా మసీద్ బాంబ్ బ్లాస్ట్ వంటీ పలు ఘటనలు ముస్లింలపై జరిగిన ఊచ కోతలు సంఘ్ పరివార్ చేసిన వాటిని పూర్తిగా హిందూ సమాజాన్ని ఏనాడు ఏ ఒక్క ముస్లిం ఆపాదించలేదు అలాంటిది ముస్లిం ఉగ్రవాదులుగా రాజకీయ లబ్ధి కోసం తప్పుడు ప్రచారం చేస్తున్న మతవాద రాజకీయ పార్టీలను వ్యతిరేకించాలని తెలియజేస్తున్నం. అదేవిధంగా గత 2014 నుంచి బిజెపి ప్రభుత్వం అధికారం వచ్చినప్పటి నుంచి హిందువుల ఓట్లను పోలరైజ్ చేయటానికి బిజెపి హిందువులను అభద్రతాభావంలో ఉంచి గత మూడు సార్లు అధికారంలోకి రావడం జరిగింది. ఇది దేశ ప్రజలు గమనించవలసిన అవసరం ఉంది అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలో వచ్చినప్పటి నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హిందువులపై దాడులు జరుగుతున్నాయని భయాందోళనకు గురి చేస్తూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో బిజెపి పాగా వేయటానికి ప్రయత్నం చేస్తుంది ఇది రాష్ట్ర ప్రజలు గమనించాల్సిన అవసరం ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో టిప్పుసుల్తాన్ ఇత్తహాదుల్ ముస్లీమీన్ కమిటీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎం.డి.ఆర్ ఖాలిల్, జిల్లా అధ్యక్షుడు మౌల,మాజి పట్టణ అధ్యక్షుడు దాదా ఖాలాందర్,కార్యదర్శి ఇంబ్రన్, గౌరవ అధ్యక్షుడు మాసుద్,కార్యదర్శులు పంపు భాషా,సహాయ కార్యదర్శి సిలార్ షేక్షవలి, నాయకులు అబ్దుల్ భాసిద్,అయుబ్ ,ఖాజా,జలాలుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్

**తల్లిదండ్రులు గర్వపడే స్థాయికి పిల్లలు ఎదగాలి: జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల మే 03సూర్య న్యూస్:** పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి రాయలసీమ జోన్ లో జిల్లాను మొదటి స్థానంలో ఉంచడానికి కృషి చేసిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అభినందించారు. శనివారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. డిఈఓ జనార్ధన్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, డిసిఓ శ్రీదేవి, విద్యార్థినీవిద్యార్థులు, తల్లి దండ్రులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఈ ఏడాది మార్చి మాసంలో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో 81 శాతం ఉత్తీర్ణత సాధించి రాయలసీమ జోన్ లోనే జిల్లాను ప్రథమ స్థానంలో నిలబెట్టేందుకు కృషి చేసిన విద్యార్థులను అభినందిస్తూ ప్రశంసించారు. పదవ తరగతి పరీక్షలు ఏ ఉత్సాహంతో చదివి ఉత్తీర్ణులయ్యారో అదే ఉత్సాహం, తపనతో జీవితంలో ఆఖరి మెట్టు వరకు కొనసాగించాలని విద్యార్థులకు ఉద్బోధించారు. పదవ తరగతి ఉత్తీర్ణతతోనే మురిసిపోకుండా భవిష్యత్తులో రాబోయే పోటీ పరీక్షలలో విజయాలు సాధించేందుకు నిరంతర సాధన చేపట్టాలన్నారు. మన దేశంలో నిర్వహించే రాష్ట్ర, జాతీయ పరీక్షలపై విద్యార్థులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మీ చుట్టుపక్కల పరిసర ప్రాంతాలతో పాటు, రాష్ట్రం, దేశంలో





జరుగుతున్న అన్ని అంశాలపై అవగాహన కలిగి వుంటూ ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకుంటూ ఉండాలన్నారు. పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థుల తల్లిదండ్రులు చాలా సంతోషంగా ఉన్నారని... తల్లిదండ్రులు గర్వపడే స్థాయికి పిల్లలు ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. తల్లిదండ్రులు, గురువులు చెప్పిన విషయాలు తప్పనిసరిగా వింటే ఉత్తమ ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కలెక్టర్ చెప్పారు. పెద్దలు ఎంతో అనుభవ పూర్వకంగా చెప్పే మాటలే భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదగడానికి దోహద పడతాయని జిల్లా కలెక్టర్ విద్యార్థులకు హితవు పలికారు. పిల్లలకు అవసర మయ్యే వస్తువులు, పాఠ్యపుస్తకాలు తల్లిదండ్రులే సమకూరు స్తారని... ఆడంబర వస్తువులు కావాలని తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టవద్దని పిల్లలకు బోధించారు. జిల్లాలో ఇంకా 19 శాతం విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు ఉత్తీర్ణత సాధించలేకపో యారని... కారణాలు విశ్లేషించుకుని త్వరలో రాబోయే సప్లిమెంటరీ పరీక్షల్లో పాస్ అయ్యే విధంగా చదివించి మెలకువలు నేర్పించాలని ఉపాధ్యాయులను తల్లి దండ్రులను ఈ సంద ర్భంగా కలెక్టర్ కోరారు. విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణత సాధిస్తే వచ్చే ఆనందం అధికంగా ఉంటుందని ఉంటుందని అందుకు విద్యార్థులు సహకరిం చాలన్నారు. అనంతరం పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులను జిల్లా కలెక్టర్ బహుమతులను అందజేసి అభినందించారు. అదే విధంగా వారి అభ్యున్నతి కోసం కృషి చేసిన ఉపాధ్యాయులను కూడా కలెక్టర్ శాలువాతో సత్కరించారు.

**మంత్రి సత్యకుమార్ యాదవ్ తరపున ఆలయానికి పట్టు వస్త్రాల సమర్పించిన**

## మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు

**చైర్మన్ చెన్నం శెట్టి ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధికి 15 లక్షల ఖర్చు**

**- మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు**

**ధర్మవరం మే 03 సూర్య న్యూస్** పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం వారి బ్రహ్మోత్సవాలకు (ఈనెల 4వ తేదీ నుండి 14వ తేదీ వరకు) భక్తాదులు అధిక సంఖ్యలో తరలిరావా లని మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం బ్రహ్మోత్సవాలు ముందు రోజు మూలవిరాట్ విగ్రహాలకు ధర్మారం ఎమ్మెల్యే, ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ తరపున హరీష్ బాబు పట్టు వస్త్రాలను ఆలయ అర్చకులకు అందజేశారు. అదేవిధంగా బిజెపి నాయకులు జింకా రామాంజనేయులు కూడా ఉత్సవ విగ్రహాలకు పట్టు వస్త్రాలను సమర్పించారు. తొలుత హరీష్ బాబు, జింకా రామాంజనేయులు లకు ఆలయ అడహక్ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీష్, అర్చకులు కోనేరాచార్యులు, మకరంద బాబు, భాను ప్రకాసు వేదమంత్రాలు, మేళ తాళాలతో, కేరళ పంచమ వాయిద్యాలతో అన్నమయ్య సేవామండలి అధ్యక్షులు పోరాల్ల పుల్లయ్య వారి శిష్య బృందం వారికి స్వాగతం పలికారు. తదుపరి వీరి పేరిటన ప్రత్యేక అర్చనలు, పూజలు నిర్వహించారు. తదుపరి బ్రహ్మోత్సవాలకి ఆలయ అలంకరణ పనులను వారు పరిశీలించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు గురించి అర్చకులు, చైర్మన్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. భక్తులకు, దాతలకు, పుర ప్రముఖులకు, ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని తెలిపారు. తదుపరి ఆలయ కమిటీ అడ హక్కు కమిటీ చైర్మన్ హరీష్ బాబును, జింక రామాంజనేయులు ఘనంగా సత్కరించారు. అనంతరం హరీష్ బాబు మాట్లాడుతూ చైర్మన్ చెన్నం శెట్టి జగదీష్ తన సొంత ఖర్చులతో (15 లక్షలకు పైగా) ఆలయ రూపురేఖలను మార్చడం జరిగిందని, రంగులతో, పెయింటింగులతో, సాంప్రదాయ పద్ధతిలో భక్తి వాతావరణంలో ఉండే విధంగా నేడు ఆలయం ఆహ్లాదకరమైన భక్తి మార్గంలో ఉండడం పట్ల వారు అభినందించారు. సనాతన ధర్మముతో తాను ముందుకు వెళ్లడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. నేడు ఆలయం చక్కటి రంగులతో కూడిన అలంకరణ ఉండడం అభినందనీయమని తెలిపారు. 10వ తేదీన నిర్వహించబడే బ్రహ్మరథోత్సవం (తేరు పండుగ) కార్యక్రమానికి వేలాది సంఖ్యలో భక్తాదులు తరలిరావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య సేవా మండలి శిష్య బృందం, మంత్రి కార్యాలయ సిబ్బంది, బిజెపి నాయకులు, భక్తాదులు, తదితరులు పాల్గొన్నారు.



## అన్న క్యాంటీన్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సత్యానందరావు

**ఆత్రేయపురం మే 003 సూర్య న్యూస్:** పేదలకు అయిదు రూపాయలకే భోజనం అందించే లక్ష్యంతో పని చేస్తున్న కూటమి ప్రభుత్వం కొత్తపేటలో నూతన అన్న క్యాంటీన్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో కొత్తపేట పంచాయితీ పరిధిలో అన్న క్యాంటీన్ ఏర్పాటు స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్థలాన్ని పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోని రైతు బజార్ ప్రక్కన ఉన్న సత్రంలో అన్న క్యాంటీన్ ఏర్పాటుకు సిద్ధమయ్యారు. అతి త్వరలోనే పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే సత్యానందరావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



**పాస్టర్ల గౌరవ వేతనం మంజూరు పై**

## ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

**గుంతకల్లు మే 03 సూర్య న్యూస్ :** పట్టణం లో రెండో వార్డ్ నందు ఉన్న చర్చిలో,యువగలం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన మాట ప్రకారం క్రిస్టియన్ సోదరులకు చర్చి ఫాదర్ లకు గౌరవ వేతనంగా నెలకు 5,000 రూ చొప్పున 7 నెలలు వారి ఖాతాలో జమ చేసినందుకు కృతజ్ఞత సభ ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి కి థాంక్యూ సీఎం అంటూ నినాదాలు చేస్తూ కృతజ్ఞతలు తెలిపిన గుంతకల్లు పాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి పాల్గొని మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలో 35 చర్చలకు సంబంధించిన పాస్టర్లకు 35ли35000=12,25000 రూ జమ చేయడం జరిగిందని, అలాగే రాష్ట్ర వ్యాప్తంగా 4827 మంది పాస్టర్లకు 30 కోట్ల రూపాయలు లబ్ధి పొందారని తెలియజేశారు. ఇంకా మిగిలిన పాస్టర్లకు జూన్ నెలలో అప్లై చేసుకునే అవకాశం ఉంటుంది అని సూచించారు. ప్రభుత్వం క్రైస్తవులకు అనేక రకాల ప్రభుత్వ పథకాలు అందిస్తుందని విదేశీ విద్య, క్రిస్టియన్ కార్పొరేషన్ లను సద్వినియోగం చేసుకోవాలని ఇచ్చిన మాట ప్రకారం గౌరవ వేతనం అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి మనమంతా రుణపడి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బి ఎస్.కృష్ణారెడ్డి, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటెస్వామిదాస్,2 వార్డ్ కౌన్సిలర్ మెహరిన్నిసా బేగం, వార్డ్ ఇంచార్జ్ మొక్కన్న గారి సాయి, డాక్టర్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు, తలారి మస్తానప్ప, కౌన్సిలర్ ప్రభాకర్, చిప్పగిరి ప్రతాప్, నందీశ్వర్, పాస్టర్ ఓబులేష్, ఆనంద్ రెడ్డిమరియు కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పత్రికలు ఎప్పుడూ ప్రజల పక్షమే

**మండల-మహిళా అధ్యక్షురాలు చిట్టెమ్మ**

**పత్రికా దినోత్సవ సందర్భంగా విలేకరుల కు అభినందనలు**

**చిన్నగొట్టిగల్లు ఏప్రిల్0 3 సూర్య న్యూస్:** పత్రికలు ఎప్పుడూ ప్రజలు పక్షాన ఉంటాయని చిన్నగొట్టిగల్లు మండల మహిళా అధ్యక్షురాలు చిట్టెమ్మ అన్నారు శనివారం పత్రికా దినోత్సవం సందర్భంగా విలేకరులకు ఆమె అభినందనలు తెలిపారు. ఈ సం దర్భంగా అధ్యక్షురాలు చిట్టెమ్మ మాట్లాడుతూ ప్రజాస్వామ్య మనుగడకు నాలుగోవ స్తంభంగా నిలిచేది పత్రికలు, మీడి యానే అని అందులో పనిచేసే జర్నలిస్టులకు స్వేచ్ఛ అవసరమని అన్నారు. అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో విధినిర్వహణలు చేయడం జర్నలిస్టులకే సాధ్యమని అన్నారు. తీవ్రమైన ఒత్తిళ్ళ నడుమ విధి నిర్వహణ చేస్తున్న జర్నలిస్టులకు స్వేచ్ఛ అవసరమని తెలిపారు. మీడియా ఎల్లప్పుడూ ప్రజల పక్షానే ఉండాలని, అది అత్యంత ప్రాధాన్యత అని వెల్లడించారు.



## కార్డియాలజీ విభాగం లో నూతన బెడ్లను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా

**దాత డాక్టర్ విజయ కృష్ణారెడ్డి రెడ్డిని అభినందించిన జిల్లా కలెక్టర్**







**కర్నూలు, మే 03సూర్య న్యూస్:** కర్నూలు సర్వ జన ఆస్పత్రి కార్డియాలజీ విభాగం లో 30 నూతన బెడ్లను జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా శనివారం ప్రారంభించారు. గతంలో కార్డియాలజీ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ గా పనిచేసిన స్వర్గీయ డా.రామకృష్ణారెడ్డి కుమారుడు డా.విజయ కృష్ణారెడ్డి పది లక్షల రూపాయల తో కార్డియాలజీ విభాగానికి ఆధునిక సౌకర్యం గల 30 బెడ్స్ ను బహూకరించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ వీటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా పేస్ మేకర్ వేయించుకున్న రోగులు, సర్జరీ లు చేయించుకున్న వారు మరియు గుండె సంబంధిత చికిత్స పొందుతున్న రోగుల వద్దకు వెళ్లి పరామర్శించారు..వారికి జరిగిన ఆపరేషన్, అందుతున్న చికిత్స వివరాలను రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ రోగులకు అందిస్తున్న చికిత్స, అందుతున్న వైద్యసేవల వివరాలను జిల్లా కలెక్టర్ కు వివరించారు. తదుపరి కార్డియాలజీ విభాగం క్యాత్ లాబ్ లో జరుగుతున్న యాంజియోగ్రామ్ సర్జరీని జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా వీక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ సర్జరీ చేస్తున్న విధానాన్ని మానిటర్లో చూపించి కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్, ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ, డిప్యూటీ సూపరింటెండెంట్ సీతారాములు, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, సంబంధిత డాక్టర్లు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## డి.ఎస్.సి 2025 సెకండరీ గ్రేడ్ టీచర్ అభ్యర్థులకు

# ఉచిత ఆన్ లైన్ కోచింగ్

**- కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు**

**కర్నూలు మే 03సూర్య న్యూస్:** పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు సహకారం తో జిల్లా యువజన సంక్షేమ శాఖ - సెట్కూరు - జిల్లా విద్యా శాఖ, కర్నూలు ఆధ్వర్యంలో



కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని డి.ఎస్.సి 2025 సెకండరీ గ్రేడ్ టీచర్ అభ్యర్థులకు YES పబ్లికేషన్స్ ద్వారా యూట్యూబ్ లో ఉచిత online శిక్షణ తరగతులు నిర్వహించుటకు నిశ్చయించి తత్సంబంధిత గోడపత్రికలను కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా , కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు సీఈఓ-సెట్కూరు, జిల్లా విద్యా శాఖధికారి, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి ఎస్ పబ్లికేషన్స్ ప్రతినిధి వెంకటరామి రెడ్డి, మొదలగువారు ఆవిష్కరించారు.పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా బస్తిపాటి నాగరాజు గారు మాట్లాడుతూ తెలుగు దేశం ఏర్పడిన వెంటనే గౌరవ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గారు డి.ఎస్.సి ఫైల్ పై సంతకం చేసి ఇచ్చిన మాట ప్రకారం మెగా డి.ఎస్.సి నోటిఫికేషన్ విడుదల చేయడమైనదని గత వైసిపి ప్రభుత్వం లో కర్నూలు జిల్లాలో టీచర్ల తీవ్రమైన కొరత ఉండి విద్యార్థుల అభివృద్ధి కి తీవ్ర ఆటంకంగా ఉండినది అని, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారు కర్నూలు జిల్లా పై ప్రత్యేక శ్రద్ధ చూపి అత్యధిక టీచర్ పోస్టులను కేటాయించారని, అందులో 1680 సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులను కేటాయించారని, కర్నూలు పార్లమెంట్ పరిధిలోని అభ్యర్థులు కోచింగ్ కొరకు అనేక వ్యయ ప్రయాసలకు గురి అవుతున్న విషయం ను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రం లో ఉత్తమ కోచింగ్ అందిస్తున్న %జూ% పబ్లికేషన్స్ వారితో మాట్లాడి కర్నూలు పార్లమెంట్ పరిధిలో ని అభ్యర్థులకు ఉచిత ఆన్ లైన్ కోచింగ్ అందిస్తున్నామని తెలిపారు.జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా మాట్లాడుతూ డి.ఎస్.సి 2025 సెకండరీ గ్రేడ్ టీచర్ అభ్యర్థులకు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతం వారు కూడా వారు ఉన్న ప్రదేశం లోనే అందుబాటులో ఉండే విధంగా యూట్యూబ్ ద్వారా ఉచితంగా శిక్షణ ఇచ్చి వారికి ఉద్యోగావకాశాలు మెరుగు పరిచడం ఈ కోచింగ్ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు అందరు శ్రద్ధగా ప్రిపేర్ కావాలని, ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.తదుపరి సీఈఓ సెట్కూరు డా!! వేణుగోపాల్ మాట్లాడుతూ అభ్యర్థులు ఆన్ లైన్ శిక్షణ కొరకు ఫోన్ నెం 9292207601 కు వాట్సాప్ ద్వారా తమ పేరు, అడ్రస్ వివరాలు తెలుపుతూ ఆధార్ కార్డు, %ఆ.జు.% సర్టిఫికెట్ కాపీలను పంపి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులకు యూట్యూబ్ లింక్ పంపి %జూ% పబ్లికేషన్స్ వారి ద్వారా %జుజ ఔ% సిలబస్ కు చెందిన పాఠాలు, ప్రశ్నపత్రాలు మొదలగునవి యూట్యూబ్ ద్వారా అందుబాటులో ఉంచబడునని, రిజిస్ట్రేషన్ కు ఆఖరు తేదీ 07-05-2025 అని తెలిపారు.తదుపరి జిల్లా విద్యా శాఖధికారి శ్యామ్యూల్ పాల్ మాట్లాడుతూ నిరుద్యోగ టీచర్ అభ్యర్థులకు ఇది మంచి అవకాశం అని, భవిష్యత్తు లో ఇటువంటి కార్యక్రమాలు వర్చువల్ విధానంలో మరిన్ని చేయదాతమని తెలిపారు.

## నంద్యాల జిల్లాను సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దండి

**వ్యసన విముక్తి కేంద్రం (డి అడిక్షన్ సెంటర్) ను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయండి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల మే03 సూర్య న్యూస్:** నవోదయం 2.0 కార్యక్రమం క్రింద నంద్యాల జిల్లాను సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి




సంబంధిత అధికారులను ఆదేశం చారు. శనివారం కలెక్టర్ చాంబర్ లో మద్య వ్యసనం వల్ల కలిగే దుష్ప్రభావాలు - నియంత్రణ పై కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ రవికుమార్, డిఆర్ఓ పిడి శ్రీధర్ రెడ్డి, డిఎంహెచ్ఓ వెంకటరమణ, డిఈఓ జనార్దన్ రెడ్డి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెంట్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ నవోదయం 2.0 కార్యక్రమం క్రింద 129 గ్రామాలను సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్ది సారా రహిత నంద్యాల జిల్లాగా తీసుకొచ్చేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు సారా వల్ల కలిగే అనర్థాలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా డోన్, బనగానపల్లి, ఆత్మకూరు మండలాల పరిధిలో 19 గ్రామాలు ఏ కేటగిరీగా, 19 గ్రామాలు బి కేటగిరీగా, మిగిలిన గ్రామాల్లో సారా విక్రయ కేంద్రాలు ఉన్నాయని... ఆయా గ్రామాల పరిధిలో సారా వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు.ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో వ్యసన విముక్తి కేంద్రం (డి అడిక్షన్ సెంటర్) ను పూర్తి స్థాయి ఏర్పాటు చేసిన మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ జి.రాజకుమారి సూపరింటెంట్ ను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం మద్యం వ్యసనపరుల కోసం వ్యసన విముక్తి కేంద్రం (డి అడిక్షన్ సెంటర్) లో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేసి కార్పొరేట్ స్థాయిలో సేవలందించాలని సూచించిందన్నారు. వ్యసన పరుల కోసం ప్రత్యేక వార్డును ఏర్పాటు చేసి పురుషుల కోసం ఐదు, స్త్రీల కోసం ఐదు బెడ్లు ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా ట్రీట్మెంట్ కోసం నమోదయ్యే వారి పేర్లను గోప్యంగా ఉంచి వారికి వైద్యం అందజేస్తామనే భరోసాను కల్పించాలన్నారు. ప్రతి నెల రెండవ, నాలుగవ శనివారాల్లో మద్యం నివారణపై అవగాహన కల్పించాలన్నారు. నవోదయం కార్యక్రమం క్రింద అవగాహన కల్పించడం ద్వారా గడ్డివేములపల్లి గ్రామాన్ని సారా రహిత గ్రామంగా తీర్చిదిద్దడం జరిగిందని ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ కలెక్టర్ కు నివేదించారు. డోన్ మండలంలోని అలెబాద్ తాండాలో పెద్ద ఎత్తున సారా తయారీ చేస్తున్నారని అక్కడి నుంచి సుమారు 10 ప్రాంతాలకు సరఫరా చేయడం జరుగుతుందని ఆ తాండా పై దృష్టి సారించి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ కు వివరించారు.

## మందుబాబులకు అడ్డగా మారిన

# ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణాలు

**ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణంలో మందుబాబులు పడేసిన మద్యం సీసాలు**

**రుద్రవరం మే 03 సూర్య న్యూస్:** మందుబాబులకు మద్యం సేవించడానికి ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణాలు అడ్డాగా మారుతున్నాయని ఆయా గ్రామాలకు చెందిన వారు



ఆరోపిస్తున్నారు. మండల కేంద్రం లోని మండల ప్రజా పరిషత్ సమావేశ భవన సమీపంలో , ఉన్నత పాఠశాల మైదానంలో, పెద్ద కమ్మలూరు ఉప ఆరోగ్య కేంద్ర ప్రాంగణం, చిన్న కమ్మలూరు సచివాలయ, దేవాలయాల ప్రాంగణాలలో ఇలా పలు గ్రామాలలోని బడులు, గుడులు, సచివాలయాలు, ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణాలలో మద్యం సేవిస్తూ మందుబాబులు అడ్డాగా మారుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# టిఆర్ఎస్ నాయకులు పై భగ్గుమన్న కాంగ్రెస్ నేతలు

**మినీ రవీంద్ర భారతి పై ఇరు పార్టీల వివాదాస్పదం**

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం..కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి**

**మిర్యాలగూడ టౌన్ మే0 3 సూర్య న్యూస్** మిర్యాలగూడ పట్టణం మినీ రవీంద్రభారతిలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నిన్న బి ఆర్ ఎస్ పార్టీ వాళ్ళు ఇదే వేదికగా మా శాసనసభ్యులు బిఎల్ఆర్ పై అవాకులు చవాకులు పేలుతూ టిఆర్ఎస్ పార్టీ మాజీ శాసనసభ్యులు భాస్కరరావు తదితర నాయకులు. వారు చేసినటువంటి అవినీతి పనులను కప్పిపుచ్చుకోవటాని వారు నోటికి వచ్చినట్లుగా మాట్లాడటం జరిగింది.మినీ రవీంద్ర భారతి పేరుని ఎలాంటి అనుమతులు లేకుండా వారి ఇష్టారాజ్యంగా కెసిఆర్ కళాభారతిగా నామకరణం చేయడం ఎంతవరకు సమంజసమో ఇక్కడ ఉన్న మీడియా మిత్రులందరికి కూడా తెలుసునని అన్నారు.అదేవిధంగా ఈ మినీ రవీంద్ర భారతి 2006లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ జైపాల్ రెడ్డి తీసుకు వచ్చినటువంటి నిధులతో శంకుస్థాపన చేసుకుని దాని నిర్మాణ ప్రారంభం చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఎంపీ గుత్తా సుఖేందర్ రెడ్డి ఒక కోటి ముప్పై 1.30 లక్షల పందును తీసుకురావడం జరిగింది. మిగిలిన మొత్తాన్ని టి ఎఫ్ యు ఐ డి సి నిధుల ద్వారా తీసుకువచ్చి దాదాపుగా 9 కోట్ల చిల్లర వ్యయంతో ఈ మినీ రవీంద్రభారతిని నిర్మాణం చేసారు.దీనిలో మొదటగా కాంట్రాక్ట్ తీసుకున్నటువంటి వారు నష్టపోయే విధంగా ఈ బిఆర్ఎస్ పార్టీ వాళ్ళు బిల్లు రాకుండా చేసి వారిని దివాలా తీయించి ఆ వర్కులను భాస్కరరావు వారి బినామీలకు ఇప్పించి ఎస్టిమేట్లను పలుమార్లు మార్చి బిల్లులు ఎక్కువగా రాయించుకొని నాసిరకం పనులు చేసినటువంటి ఘనత మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు. నిన్న మాట్లాడుతూ సెంట్రల్ ఏసి చేయించానని చాలా గొప్పగా చెప్పుకున్నారని



వారు అంత గొప్పగా సెంట్రల్ ఏసి చేయిస్తే మొన్న జరిగినటువంటి ప్రభాకర్ పదవి విరమణ కార్యక్రమంలో కూలర్లు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని ఎద్దేవా చేశారు. భాస్కరరావు హయాంలో డి ఈ సాయి లక్ష్మితో అన్ని దొంగ బిల్లులు రాయించుకుని అందులో అన్ని నాసిరకం వర్కులు చేసి వారి బిల్లులు పాస్ చేయించుకునేందుకు అప్పటి సీఎం కేసీఆర్ పేరుని పెట్టి బిల్లులు పాస్ చేయించుకోవాలని దురేశంతో కేసీఆర్ కళాభారతిగా పేరు పెట్టారని అధికారికంగా దానికి ఎలాంటి ఆనవాళ్లు లేవని అది కేవలం మినీ రవీంద్ర భారతి గానే పిలవబడుతుందని అన్నారు.మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు క్యాంప్ ఆఫీస్ ఆయన కట్టించిందని అందులో ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఉండవద్దని మాట్లాడారు. అయితే క్యాంప్ ఆఫీస్ అనేది కేసీఆర్ అబ్బ సొత్తు గానీ భాస్కరరావు అబ్బ సొత్తు గానీ కాదని అది తెలంగాణ ప్రజల ఆస్తి అని ఎమ్మెల్యేగా ఎవరు ఉంటే వారు అందులో ఉండే అధికారం ఉందని అన్నారు. ఆంధ్ర ప్రాంతంలోని నాదెండ్ల నుండి వచ్చి ఇక్కడ జానా రెడ్డి,సూట్ కేసులు మోస్తూ అక్కడి మాటలు,ఇక్కడి మాటలు చేరవేస్తూ అందరి వాడైనా ప్రియతమ నేత జానారెడ్డి ని మోసం చేసి మాయమాటలు చెప్పి ఎమ్మెల్యే అయి. గెలిపించిన పార్టీని నమ్మి సీటు ఇచ్చిన పెద్దలు జానా రెడ్డి ని మోసం చేసిన విషయం తెలంగాణ ప్రజలందరికీ తెలుసు అన్నారు.ఎంపీ రఘువీర్, ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి అభివృద్ధిని చూసి ఓర్వలేక ఈ బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్నారు. ప్రజలే వారికి తగిన బుద్ధి చెబుతారని వారన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, మాజీ ఎంపీటీసీ బెజ్జం సాయి, జడ్పీటిసి నాగు నాయక్,కిసాన్ సెల్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిలి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి,కొమ్ము శ్రీనివాస్,పాతూరు ప్రసాద్,బండి యాదగిరి రెడ్డి, రుణాల్ రెడ్డి,రవి నాయక్, కొమ్మన నాగలక్ష్మి,పందిరి అనిత,అంగడప గిరిధర్, జావీద్,మూవీస్ యాదగిరి, గుంజ శ్రీను,చల్లా వెంకన్న, గంధం క్రికెటర్ జానీ,మల్లాల అమృత రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలు జిల్లా మైనార్టీ అధ్యక్షుడుసలీం, జిల్లా ఎన్ఎస్ఈ అధ్యక్షుడు ఆరిఫ్, పగడాలనాగిరెడ్డి, రమేష్ నాయక్,బంటు లక్ష్మీనారాయణ,మేకల శ్రీనివాస్,బాసాని గిరి,గోదాల జానకి రామ్ రెడ్డి,గౌట్టిముక్కల లక్ష్మణ్, అబ్దుల్లా, బెజ్జం నాగరాజు, బూడిద సైదులు, విష్ణు,ఉబ్బపెల్లి కాశయ్య, బంటు వీటి,బంటు శీను, గోవర్ధన చారి, ఆంగోత్ చక్రి,అవుల శీను యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అజార్, వెంకటకృష్ణ, పట్టణ అధ్యక్షుడు ఫర్హేజ్ ఖాన్, సోషల్ మీడియా కన్వీనర్ శరత్,సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

# చెవిరెడ్డివన్ని ...ఉత్తర ప్రగల్భాలే


**- మండల పార్టీ అధ్యక్షుడు బెల్లంకొండ మురళి**

**మీ ప్రభుత్వం హయాంలో చేసిన ఉపాధికి రీ ఆడిట్ కు సిద్ధమేనా?**

**-మండల క్లస్టర్ ఇన్చార్జి శివకుమార్**

**మీ హయాంలో ప్రభుత్వ నిధులన్ని నీ సొంత సోకులకే అంటూ పార్టీ శ్రేణులు ఫైర్**

**చిన్నగొట్టిగల్లు మే 03 సూర్య న్యూస్** ఎమ్మెల్యే పులివర్తి నాని పై మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేస్తున్న ఆరోపణలు అన్ని పసలేనివంటూ టిడిపి చిన్నగొట్టిగల్లు మండల



పార్టీ అధ్యక్షుడు బెల్లం కొండ మురళి మండి పడ్డారు. శనివారం భాకరాపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు బెల్లం కొండ మురళి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు బెల్లంకొండ మురళి మాట్లాడుతూ ఎమ్మెల్యే పులివర్తి నాని చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. చిన్నగొట్టిగల్లు మండల రైతులకు 284 మినీ గోకులాలను అందించిన ఘనత ఎమ్మెల్యే పులివర్తి నాని దేనని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో రైతులకు ఎన్ని మినీ గోకులాలను ఇచ్చారో భహిర్గతంగా చెప్పగలవా అంటూ ప్రశ్నించారు. మండల క్లస్టర్ ఇన్చార్జ్ కొట్టే శివకుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన పది నెలల్లోనే రైతులకు కావాల్సిన పనులన్నీ ఉపాధి హామీ పథకం ద్వారా స్వచ్ఛందంగా మంజూరు అవుతున్నాయని వెల్లడించారు. ఈ ప్రభుత్వం చేసిన ఉపాధి పనులకు ఇప్పటికే ఒక సోషల్ ఆడిట్ నిర్వహణ కూడా జరగలేదని ఆరోపించే ముందుగా తెలుసుకోవాలన్నారు. 2022 -23 ఆడిట్ లో పాల్గొన్న రైతులు ఇద్దరేనని, ఆ ఇద్దరు రైతులకే కోట్ల రూపాయల పనులకు లెక్క చెప్పింది మీరు కాదా అని ఎదురు ప్రశ్నించారు. మీ ప్రభుత్వ హయాంలో ఉపాధి పనులలో అవినీతి లేకుంటే రీ ఆడిట్ చేయడానికి మీరు సిద్ధమేనా అని అన్నారు. చిట్టేచెర్ల పంచాయతీ లీడర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ మీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ నిధులతో చేసిన పనులన్నీటికి నీ పేరు పెట్టుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎమ్మెల్యే పులివర్తి నాని పల్లె ప్రగతి ని సాధించే దిశగా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారని అన్నారు. అది చూసి ఓర్వలేకపోతున్నారని, ప్రజల సంక్షేమాన్ని కోరే వారిగా మీరు ఉంటే ఇకనైనా అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మల్లికార్జున రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సునీత దామోదర్, మాజీ సర్పంచ్ సుబ్రహ్మణ్యం, సర్పంచ్ నాగవెంగయ నాయుడు, చంద్రశేఖర్ రెడ్డి,జేడీ బాలాజీ,, సురేంద్ర నాయుడు, రాజగోపాల్ నాయుడు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చెవిరెడ్డి అసత్య ఆరోపణలు మానుకో

**మండల పార్టీ అధ్యక్షుడు దేశిరెడ్డి రఘునాథ్ రెడ్డి**

**చిన్నగొట్టిగల్లు మే 02 సూర్య న్యూస్ :** చెవిరెడ్డి అసత్య ఆరోపణలు మానుకో తెలుగుదేశం పార్టీపై అసత్య ఆరోపణలు మాట్లాడితే సహించే ప్రసక్తే లేదని ఎరావారిపాలెం మండలం




తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ పులివర్తి నాని ఎమ్మెల్యే అయ్యాక ఆయన చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక ఎదో ఒక ఆరోపణ చేయడం మాజీ ఎమ్మెల్యే కు అలవాటు ఐ పోయిందని అన్నారు. టిడిపి ప్రభుత్వం ఎప్పుడు పారదర్శకంగా గా నే ఉంటుందని గత పదినెలల్లోనే ఎంతో అవనీతి జరిగిపోయినట్లు చెప్పున్న మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి 2019 నుంచి 2024 వరకు కూడా ఎంత అవనీతి జరిగిందో ప్రజలకు తెలియజేస్తే బాగుంటుంది అన్నారు. పనులు లేకనే బిల్లు లు చేసి వైసీపీ నాయకుల జేబులు నింపారని తెలిపారు. అంతేకాకుండా మండలం లో మామిడి చెట్లు పెట్టుకోవడానికి అనుమతి ఉన్న రైతుల కు మెటీరియల్ రూపం లో వచ్చే మొత్తాన్ని తమ కు కావాల్సిన వారి ఖాతా ల కు మళ్లించిన ఘనత వైసీపీ నాయకులదని క్యాటిల్ షెడ్స్ వల్ల పాడి రైతులకు ఎంతో ఉపయోగం ఉంది ఎక్కడ లేని విధంగా ఒక మండలానికి నాలుగు వందల కు పైగా మంజూరు చేయించిన ఘనత మా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికే దక్కిందన్నారు అభివృద్ధిని చూసి ఓర్వలేక. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎదో ఒక ఆరోపణ చేయడం సిగ్గుచేటు అన్నారు. వైసీపీ అధికారం లో ఉండగా ప్రజలకు చెందాల్సిన ఉపాధిహామీ నిధులు వైసీపీ నాయకులు బొక్కేయడం తో ప్రజలు చీకొట్టారు అన్నారు. చెవిరెడ్డి నిరాధార ఆరోపణలు చేయడం మానుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని టిడిపి నాయకులు హెచ్చరించారు. అంతేకాకుండా 2019 నుంచి 2024 వరకు జరిగిన అవనీతి పై సమగ్ర విచారణ జరపాలని అధికారులు ను విన్నవించుకుంటున్నాం అని తెలిపారు. తప్పుచేసి ప్రజల సొమ్ము స్వాహా చేసిన ప్రతి ఒక్కరికి శిక్ష తప్పదని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండలపార్టీ అధ్యక్షులు దేశిరెడ్డి రఘునాథ్, ప్రధానకార్యదర్శి మహేష్ నాయుడు, రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ మధు, యువత అధ్యక్షులు నిరంజన్, సిరివేలు రఘు, రాజశేఖర్ నాయుడు,తంకోన బోర్డు చైర్మన్ సోమనాథ్ రెడ్డి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కుంబా నాగరాజు, మీడియా కోఆర్డినేటర్ చిన్నపరెడ్డి, విశ్వనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

# కబ్జా కోరల్లో కావలి వెంగళరావునగర్..!

**శివాలయం కోనేటి స్థలం బడా నేతల హస్తం లో..?**

**నెల్లూరు మే03 సూర్య న్యూస్** కావలి పట్టణంలోని వెంగళరావునగర్ శివాలయానికి చెందిన కోనేటి స్థలం ఆక్రమణకు గురైంది . గతంలో రథోత్సవాల సమయంలో కోనేటి చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించడం ఆనవాయి తీగా ఉండేది. అయితే ప్రస్తుతం కోనేటి స్థలాన్ని ఆక్రమించడంతో భవిష్యత్తులో రథోత్సవాలు నిర్వహించడం, ఉత్సవ మూర్తులను కోనేటి చుట్టూ తిప్పడం సాధ్యం కాదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కోనేటి స్థలానికి వాయవ్య దిశలో ఉన్న ఖాళీ స్థలాన్ని కొందరు ఆక్రమిస్తున్నారని తెలుస్తోంది. ఇదివరకే ఈశాన్య దిశలో కొంత స్థలం కబ్జాకు గురికాగా, ఇప్పుడు దాని పక్కనే ఉన్న ఈ స్థలంపై కొందరు కన్నేశారు.ఇప్పటికే అక్కడ గృహ నిర్మాణ సామగ్రిని సైతం తరలించి నిల్వ చేసుకున్నారని సమాచారం.కరోనా మహమ్మారి కారణంగా గత కొన్నేళ్లుగా ఆలయంలో వార్షికోత్సవాలు జరగలేదు. ముక్కుబడిగా ఆలయ నిర్వహణ మాత్రమే కొనసాగింది.అయితే ఇప్పుడు పరిస్థితులు మారుతున్న తరుణంలో కోనేటి చుట్టు ఉన్న సుమారు 20





అంకణాల స్థలం కబ్జాకు గురికావడం విచారకరం.దాదాపు అర్థ శతాబ్దం క్రితం వెంగళరావునగర్ అటవీ ప్రాంతంగా ఉండేది. ఆ తర్వాత అది డీఫారెస్ట్ చేయబడింది. అప్పట్లో వివిధ వర్గాల వారికి నివాసాలతో పాటు పార్కులు, ఆలయాలు, ప్రార్థనా మందిరాల కోసం స్థలాలు కేటాయించారు. సుమారు 40 ఏళ్ల క్రితం మున్సిపల్ రిజర్వ్ స్థలంలో శివాలయం, కోనేరు ఏర్పడ్డాయి. దాతల సహకారంతో కోనేరును అభివృద్ధి చేయాలని అనుకుంటున్న సమయంలో ధర్మకర్త మృతి చెందారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో రథోత్సవం నిర్వహించాలన్నా, పాత పద్ధతిలో కోనేటి చుట్టూ ప్రదక్షిణలు చేయాలన్నా వీలు కాని పరిస్థితి నెలకొంది.దేవుడి స్థలాన్ని పేదవారు కానటువంటి వ్యక్తులు ఆక్రమించడంపై స్థానికులు ఆగ్రహం..వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా పట్టణ ప్రణాళికా విభాగం అనుమతితోనే ఎవరైనా నిర్మాణాలు చేపట్టాలి. అయితే ఇక్కడ ఎలాంటి అనుమతులు లేకుండానే నిర్మాణాలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు. మున్సిపల్ స్థలాన్ని ఆక్రమిస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం విమర్శలపాలవుతోంది పట్టణ ప్రజలు..ఈ విషయంపై కావలి పురపాలక కమిషనర్ జి. శ్రావణ కుమార్, పట్టణ ప్రణాళికా విభాగ అధికారి వివేక్ స్పందిస్తూ, ఆక్రమణ విషయం తమ దృష్టికి రాలేదని తెలిపారు. వెంటనే అక్కడ పరిశీలించి, ఆక్రమణలను అడ్డుకుంటామని హామీ ఇచ్చారు. ఏది ఏమైనా ఈ ఆక్రమణలపై చర్యలు తీసుకుంటారా లేదా వేచి చూడాలి.

సూర్య
ఆదివారం 04 మే, 2025

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:ఎస్సై వరప్రసాద్



**రుద్రవరం మే 03 సూర్య న్యూస్:** వేసవికాలంలో గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వరప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ వేసవి కాలం లో ప్రజలు ఊర్లకు వెళ్ళడం, ఆరుబయట లేదా మేడ మీద నిద్రించడం జరుగుతుంది. దీంతో దొంగతనాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నందున ప్రజలు తమ డబ్బులు, బంగారం మరియు విలువైన వస్తువులను ఇంటిలో ఉంచకుండా బ్యాంక్ లో కానీ,మరే ఇతర చోట కానీ భద్రంగా ఉంచుకోవలెను. అలాగే దేవాలయాల్లో విలువైన వస్తువులు, హుండీ లో నగదు ఉంచకుండా ప్రతి రోజు గుడి నుండి తీసి భద్రపరుచుకోవలెను. ఇలా చేయడం వల్ల దొంగతనాలు దోపిడీల నుంచి రక్షణ ఉంటుందని ఎస్ఐ తెలిపారు.

### ఏపీయూడబ్ల్యూజే యూనియన్
## సర్వసభ్య సమావేశం

**పాల్గొన్న ఏపీ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**
**కొత్తపేట నియోజకవర్గ రిపోర్టర్లకు నూతన పదవులు**

**కోనసీమ/ బ్యూరో ఆత్రేయపురం మే 03 సూర్య న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఏపీడబ్ల్యూజే జిల్లా సర్వసభ్య కమిటీ సమావేశంలో నూతన కార్యవర్గం



రామరామచంద్రపురంలో జరిగింది. జిల్లా యూనియన్ సమావేశంలో ఐజేయు జాతీయ కార్యదర్శి సోమసుందరం సమక్షంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఏపీడబ్ల్యూజే అధ్యక్షుడు స్వాతి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా హుస్సేన్ వ్యవహరించారు. ఎన్నికల కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, రామచంద్రపురం వైకాపా కోఆర్డినేటర్ పిల్లి సూర్య ప్రకాష్ పాల్గొన్నారు. కొత్తపేట నియోజకవర్గానికి చెందిన కార్య నిర్వహణ కార్యదర్శి గా పెరవలి వెంకటేశ్వరరావు,లంకలపల్లి ఫణీంద్ర కుమార్ ఉపాధ్యక్షులు, ముదునూరు శ్రీనివాసరాజు జాయింట్ సెక్రటరీ, కార్యవర్గ సభ్యులుగా కొండేటి గంగాధర్ ఉమ్మడిశెట్టి వెంకటేశ్వరరావు, దేగల బాబి నామడి శివాజీ, ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారికి కొత్తపేట నియోజవర్గ విలేకరులంతా శుభాకాంక్షలు తెలిపారు.

### దీర్ఘాకాల సెలవుపై బోగోలు...
## పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ జహీర్

**కావలి మే03 సూర్య న్యూస్ :** గత కొంతకాలంగా అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ బోగోలు పంచాయతీ లో గతంలో ఎన్నడూ లేని విధంగా అవినీతి కి పాల్పడిన పంచాయతీ కార్యదర్శి దీర్ఘాకాల సెలవుపై వెళ్లారు. గతంలో బోగోలుకు చెందిన ప్రజలు జిల్లా కలెక్టర్ కి ప్రజావిజ్ఞప్తుల దినంలో పంచాయతీ కార్యదర్శి అవినీతిపై ఫిర్యాదు ఇచ్చిన సంగతి తెలిసిందే ..ఈ ఫిర్యాదు ఇంకా విచారణకు జరపకముందే పంచాయతీ సెక్రెటరీ దీర్ఘకాల సెలవులకు వెళ్లడం పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి అంతేకాకుండా పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ జహీర్ అవినీతిపై గతంలో అనేక పత్రికలలో కథనాలు ప్రచురించాయి. కానీ వీటిపైన విచారణ ఇంత వరకు జరగలేదు ఈవిషయమై విచారణ జరిపేందుకు ఒక మండల స్థాయి అధికారిద్వారా జిల్లా అధికారులకు బారీ స్థాయిలో ముడుపులు చెల్లించినట్టు ఆరోపణ లేకపోలేదు. ఏది ఏమయినా జిల్లా అధికారులు ఇకనైనా స్పందించి ఈ కార్యదర్శిపై విచారణ జరిపి చర్యలు తీసుకొనకపోతే న్యాయ స్థానం ని ఆశ్రయించేదానికి సిద్ధం అవుతారని హెచ్చరిస్తున్నారు బోగోలు మండల వైఎస్ఆర్ సీపీ నాయకులు ప్రజలు...

## విడవలూరు లో వేసవి విజ్ఞాన శిబిరం



**విడవలూరు మే 03 సూర్య న్యూస్** విడవలూరు లైబ్రరీ లో వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు కథలు చెప్పడం పుస్తక సమీక్ష డ్రాయింగ్ మరియు ఆటల పోటీలు పెట్టడం జరిగింది. ఈ వేసవి విజ్ఞాన శిబిరానికి గ్రామ ప్రజలు తమ పిల్లలను పంపించి వారి భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని లైబ్రరీన్ నిరూప కోరారు.

## కొడవలూరు లో వేసవి విజ్ఞాన శిబిరం



**కొడవలూరు మే 03 సూర్య న్యూస్ :** విడవలూరు లైబ్రరీ లో వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు కథలు చెప్పడం పుస్తక సమీక్ష డ్రాయింగ్ మరియు ఆటల పోటీలు పెట్టడం జరిగింది. ఈ వేసవి విజ్ఞాన శిబిరానికి గ్రామ ప్రజలు తమ పిల్లలను పంపించి వారి భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని లైబ్రరీయన్ రాజేశ్వరి కోరారు.

**నియోజవర్గంలో పలువురు వికలాంగులకు వీల్ చైర్స్, ట్రై సైకిల్స్, చెవిటి మెషిన్లు**
## ఉపకరణాలు అందజేత:శాసనసభ్యులు బత్తుల బలరాం

**తూర్పుగోదావరి /రాజానగరం మే 03సూర్య న్యూస్:** ఎంఈఓ కార్యాలయం వద్ద పాఠశాల విద్యా శాఖ - సమగ్ర శిక్ష వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక



అవసరాలు గల విద్యార్థులకు ఉపకరణాలు పంపిణీ కార్యక్రమం - 2025 కార్యక్రమంలో పాల్గొన్న రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో రాజానగరం, సీతానగరం, కోరుకొండ, గోకవరం మండలాలకు చెందిన పలువురు వికలాంగులకు వీల్ చైర్స్, ట్రై సైకిల్స్, చెవిటి మెషిన్ లు, ఇతర ఉపకరణాలు అందజస్తారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమ ప్రభుత్వమని ప్రతీ ఒక్కరి అవసరాలను తెలుసుకుని వారికి అన్ని రకాలుగా కూడా సహకారంగా ఉంటుందన్నారు.అందులో భాగంగానే నేడు ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఉపకరణాలు పంపిణీ కార్యక్రమం ద్వారా వికలాంగులకు ఉపకరణాలు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాజానగరం ఎంపీడీఓ , జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# దళితుల స్మశానం కబ్జా..? అడ్డొస్తే చంపేస్తాం..!

**చౌడేపల్లి మే 03 సూర్య న్యూస్ :** మండలం లోని పెద్దలకుంట్ల పంచాయతీ చిప్పిలివారిపల్లి గ్రామంలో స్థానికుల కథనంమేరకు దళితులు స్మశానం కబ్జాకు గురి అయింది. చిప్పిలి వెంకటరమణ అతని కుమారుడు రెడ్డప్ప మరియు చిప్పిలి చిన్నరెడ్డప్ప వారు.సుమారు 1966 నుండి ఇప్పటి వరకు దళితులు సమాధులను సుమారు 30 దాకా ఉన్నవి అయితేకబ్జా చేశారు.వెంకటరమణ రెడ్డప్ప చిన్న రెడ్డప్ప సమాధులను ట్రాక్టర్ తో రెండో తేదీన రాత్రి సమయంలో సమాధులను దున్నేశాడు.ఈ విషయమై సురేష్.





రెడ్డప్ప ఇది సమాధుల భూమి కదా నువ్వు ఎందుకు దున్నేస్తావని అడగగా ఈ భూమి మాది నువ్వు ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అడ్డం వస్తే ట్రాక్టర్లతోనే తొక్కి చేస్తానని బెదిరించారు.అంతేకాకుండా భూమిని గత మూడుతరాలుగా వాళ్ళ పూర్వీకులు స్మశానం గా వాడుకుంటున్నారని, ఆ విషయం తెలిసికూడా ఇతను కొనుగోలు చేశాడని,దీని సర్వే నెంబర్ 248/3 నందు 66 సెంట్లు ఉందని, రెడ్డెప్ప యాదవ్ 2021 లో కొనుగోలు చేశాడని,స్మశానం నాకు సంబంధం లేదని చెప్పారు, శుక్రవారం రాత్రి సుమారు ఎనిమిది గంటలకు ట్రాక్టర్ సహాయంతో సమాధులను దున్నివేయడం జరిగినది.ఈ విషయం పైన శనివారం తాహాశిల్దార్ కు, పోలీస్ స్టేషన్ లో గ్రామస్తులు పిర్యాదు చేశారు.

**తాహాశిల్దార్ వివరణ :-** సమస్య శనివారం మాదృష్టికి వచ్చినదని, సోమవారం,మండల సర్వేయర్,గ్రామ రెవిన్యూ అధికారులను పంపి గ్రామస్తులను విచారణ చేసి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

### పురిటి పిల్లల ఐసీయూ ప్రారంభించిన
## రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్

**నెల్లూరు మే 03 సూర్య న్యూస్** సింహపురి వైద్య సేవ సమితి రిజిస్టర్డ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జయభారత్ హాస్పిటల్‌లో పురిటి పిల్లల ఐసీయూ (నవజాత శిశు ఇంటెన్సివ్ కేర్



యూనిట్) నూతనంగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ ఐసీయూ యూనిట్‌ను ప్రారంభించా రు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ %-% "సింహపురి వైద్య సేవ సమితి ట్రస్ట్ గత నాలుగు దశాబ్దాలుగా పేదలకు, సామాన్యులకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందిస్తూ, నిజమైన సేవా దృక్పథాన్ని చూపుతోంది. దాతల సహకారంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న జయభారత్ హాస్పిటల్ యాజమాన్యం అభినందనీయమైంది. భవిష్యత్తులో మరిన్ని ప్రజోపయోగ కార్యక్రమాలు నిర్వహించడానికి మా సంపూర్ణ సహకారం ఉంటుంది" అని చెప్పారు. మద్యం విధానాలపరంగా గత ప్రభుత్వం చేసిన విఫలతలను ప్రస్తావించిన మంత్రి %-% "నాసిరకం మద్యం కారణంగా అనేక పేద ప్రజలు డయాలసిస్ బాధితులవగా, వారి బాధలు అర్థం చేసుకున్న కూటమి ప్రభుత్వం గత 10 నెలలలో 18 నూతన డయాలసిస్ కేంద్రాలు ప్రారంభించింది. ఈ రోజు వింజమూరు, పొదలకూరు కేంద్రాల ప్రారంభం జరిగినది. త్వరలోనే వెంకటగిరిలో కూడా డయాలసిస్ సెంటర్ ప్రారంభం అవుతుంది" అని తెలిపారు."గత తొమ్మిది సంవత్సరాలలో కేవలం 45 డయాలసిస్ కేంద్రాలు మాత్రమే ఏర్పాటు కాగా, కూటమి ప్రభుత్వం పదేళ్లలోనే 18 కేంద్రాలను ఏర్పాటు చేయడం గర్వకారణం. ప్రధానమంత్రి నేషనల్ డయాలసిస్ ప్రోగ్రాం ద్వారా ఈ సేవలు మరింత విస్తరించాయి" అని మంత్రి వివరించారు.ఈ కార్యక్రమంలో సింహపురి వైద్య సేవా సమితి ప్రధాన కార్యదర్శి నాగారెడ్డి హరికుమార్ రెడ్డి, వైస్ చైర్మన్ బాల సుబ్బారావు, కోశాధికారి గుర్రం సుధాకర్, ఆర్టీసీ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, జయభారత్ హాస్పిటల్ జనరల్ మేనేజర్ గురు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### ఎకగ్రీవంగా లేపాక్షి మండల
## పిడిఎస్‌యూ కమిటీ ఎంపిక

**హిందూపురం మే 03సూర్య న్యూస్ :** స్థానిక నియోజకవర్గం పరిధిలోని లేపాక్షి మండల పి డి ఎస్ యూ విద్యార్థి సంఘం కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.




శనివారం పి డి ఎస్ యూ నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగాపి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బాబావలి హాజరు కావడం జరిగింది ఈ సందర్భంగా నూతన పి డి ఎస్ యూ మండల కమిటీని 11 మంది తో ఎన్నుకోవడం జరిగింది మండల అధ్యక్ష కార్యదర్శులుగా విక్రమ్ నందిషులను ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా శివ నాగేంద్ర దేవా సహాయ కార్యదర్శిగా సురేష్, సుహేల్, అంజి,ముగ్గురు కమిటీ సభ్యులుగా ఎన్నిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి విద్యార్థులను కలుపుకొని పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వ విద్యా పరిరక్షణకై పోరాడుతూ విద్యా ప్రవేటీకరణ కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా భవిష్యత్తు ఉద్యమాలు ఉంటాయని తెలిపారు ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా కార్యదర్శి బాబావలి మరియు లేపాక్షి మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ సైకిల్ బోల్తా ఇద్దరికీ గాయాలు

**రుద్రవరం మే 03 సూర్య న్యూస్:** మండలంలోని రెడ్డిపల్లి గ్రామ సమీపంలో మోటార్ సైకిల్ పై నుంచి పడి ఇద్దరికి గాయాలైనట్లు గ్రామస్తులు తెలిపారు. శనివారం గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు నంద్యాలకు చెందిన మనోజ్, మరో వ్యక్తి మోటార్ సైకిల్ పై అహోబిలం వెళ్లి తిరిగి ఇంటికి వెళుతుండగా రెడ్డిపల్లి గ్రామ సమీపంలోకి రాగానే రోడ్డుపై కుక్క లు అడ్డు రావడంతో మోటార్ సైకిల్ అదుపుతప్పి ఇద్దరు కిందపడ్డారన్నారు. ఈ ప్రమాదంలో ఇద్దరికీ గాయాలు కావడంతో రుద్రవరంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించార న్నారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం ఇద్దరినీ మెరుగైన చికిత్స కోసం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు గ్రామస్తులు తెలిపారు.

## మీడియా ఎప్పుడూ ప్రజల పక్షమే


**పత్రిక స్వేచ్ఛ దినోత్సవాన్ని పురస్కరించుకొని**
**ఏపీయూడబ్ల్యూజే అనుబంధ ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో**
**సీనియర్ విలేకరి ఈనాడు ప్రసాద్‌కు ఘన సన్మానం**
**ఆర్ వి ఎస్ సి వి ఎస్ హై స్కూల్ ప్రాంగణంలో మొక్కలు నాటడం**


**చిలకలూరిపేట మే 03సూర్య న్యూస్:** ప్రజాస్వామ్య మనుగడకు నాలుగోవ స్తంభంగా నిలిచే పత్రికలు, మీడియాకు అందులో పనిచేసే జర్నలిస్టులకు స్వేచ్ఛ అవసరమని ఆర్‌వీఎస్ సీవీఎస్ హై స్కూల్ ప్రధా నోపాధ్యాయులు ఉప్పలపాటి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం అంతర్జాతీయ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే అనుబంధ ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టు, సీనియర్ నటుడు వంకాయలపాటి ప్రసా ద్‌ను ఘనంగా సన్మానించారు. పాఠశాల ఆవరణలో నిర్వహిం చిన ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉప్పలపాటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసాద్ ఈనాడు దినపత్రికలో అత్యధిక కాలం పనిచేసి అనేక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లటానికి దోహదపడ్డారని, ఇటీవల నటనలో రాష్ట్ర ప్రభుత్వ కందుకూరి పురస్కారం కూడా అందుకున్నారని, అటువంటిని మహోన్నత వ్యక్తిని ఎంచుకొని సన్మానం చేయడం సముచిత నిర్ణయమన్నారు. అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో విధినిర్వహణ చేయడం జర్నలిస్టులకే సాధ్యమని అన్నారు. తీవ్రమైన ఒత్తిళ్ళ నడుమ విధి నిర్వహణ చేస్తున్న జర్నలిస్టులకు స్వచ్ఛ అవసరమని తెలిపారు. మీడియా ఎల్లప్పుడూ ప్రజల పక్షమే ఉండాలని, ఆదే అత్యంత ప్రాధాన్యత అని వెల్లడించారు. కార్యక్రమంలో పాల్గొన్న మరో అతిథి కళాశాల ప్రిన్సిపాల్ ఎం. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజలపట్ల, సమాజంపట్ల బాధ్యతతో వ్యవహరించాలన్నారు. సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించే జర్నలిస్టులకు గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు అడపా అశోక్ కుమార్ మాట్లాడుతూ ఈనాడు ప్రసాద్‌గా సుపరిచితుడైన ప్రసాద్‌ను సన్మానించుకోవడం తమకు గర్వంగా ఉందని, ఆయన మార్గదర్శకత్వంలో సూచనలు అందుకొని క్లబ్ సభ్యులు పయణించాలని సూచించారు. అనంతరం ముఖ్య అతిథులు, క్లబ్ సభ్యులు కలిసి ఆర్ వి ఎస్ సి వి ఎస్ హై స్కూల్ ఆవరణంలో మొక్కలు నాటటం జరిగింది .కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి షేక్ దరియావలి, కొండపాటి రమేష్, పెనుమల మనోహర్, మర్రిపూడి వాసు, నరసింహ శ్రీకాంత్, కొచ్చర్ల చందు, నాదెండ్ల సుందరబాబు, రావిపాటి రాజా, తదితరులు ఉన్నారు.



# భద్రాచలంలో ఆశీలు తప్పు... పర్ణశాలలో ఒప్పా...!?

### అంతుచిక్కని ద్వంద్వ నీతి.. నిద్రావస్థలో సంబంధిత అధికారులు












**చర్ల మే 03 సూర్య న్యూస్:** దక్షిణ అయోధ్య అని పిలువబడే భద్రాచలంలోని శ్రీ సీతారామ స్వామి వారిని దర్శించుకునేందుకు దేశ నలుమూలల నుంచి భక్త జన సమూహం తరలివస్తూ ఉంటుంది. ఇదొక నిరంతర ప్రక్రియ కొనసాగుతూనే ఉంటుంది. కానీ అలాంటి భక్తులకు అడుగడుగునా మోసాలు, అగచాట్లు ఎదుర్కోవాల్సి వస్తోంది. ప్రతి ఒక్కరూ డబ్బున్న వారే ఉండరు కదా... అందులో కొందరు కొన్ని సంవత్సరాల నుంచి ప్రణాళిక రూపొందించుకొని డబ్బు కూడబెట్టుకొని మిడిల్ క్లాస్ కుటుంబాలు స్వామి వారి దర్శనానికి వస్తుంటారు. అలాంటి వారి నుంచి ఆదిలోనే హంసపాదులా పర్ణశాల ఎంట్రన్స్ లో ఆశీలు రూపేణా కొంత మొత్తం చెల్లించి ప్రవేశించాల్సి ఉంది. కానీ ఇక్కడి కాంట్రాక్టర్లు ఆశీలు రశీదును బదలాయించి దానిపై అధిక ధరలతో సొమ్ములు కాజేస్తున్నారు. ఇదంతా బహిరంగంగానే జరుగుతున్నా.. సంబంధిత అధికారులు కానీ... అటువైపు వచ్చే ఏ ఇతర అధికారులకు ఎందుకింత వసూలు చేస్తున్నారనే ధైర్యం చేయలేకపోవ%వ%డం సిగ్గుచేటుగా ఉందని పలువురు ప్రశ్నిస్తున్నారు. పర్ణశాలలో ఆశీలు దందా మూడు పూలు ఆరు కాయలుగా యథేచ్ఛగా కొనసాగుతోంది. శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకోవడానికి పర్ణశాల వచ్చే భక్తులకు పర్ణశాల గ్రామ ప్రవేశ ద్వారంలోని ఆశీలు రూపంలో దందా జరుగుతుంది. భద్రాచలంలో కనిపించే ఆశీలు దందా, పర్ణశాలలో కనిపించకపోవడం విడ్డూరంగా ఉంది. పర్ణశాలలో ఎక్కడ కూడా ఆశీలుకు సంబంధించి రేట్ల పట్టిక ఎక్కడా కనిపించదు. వారు ఇచ్చే రశీదుపై సర్పంచ్ లేదా గ్రామ పంచాయతీ అధికారి సంతకం ఉండదు. వాళ్లు ఎంత ఇస్తే నోరు మూసుకొని అంతేచెల్లించి వెళ్లాల్సిందే. భద్రాచలంలో జరిగితే తప్పు... మరి పర్ణశాలలో జరిగే ఆశీలు దందా అందరికీ ఎందుకు కనిపించదు.. అక్కడ పాట పాడుకున్నది పలుకుబడి ఉన్న వారనా... ఇంత జరుగుతున్నా అధికారులు కనీసం చర్యలు తీసుకోలేకపోవడం వెనుక మతలబేంటో మరి అర్థంకాని పరిస్థితి నెలకొంది. తక్షణమే పర్ణశాల గ్రామం మొత్తం ఆశీలు పట్టిక బోర్డులు ఏర్పాటు చేయాలని, వారు ఇచ్చే రశీదులపై అధికారులు నిఘా పెట్టాలని వచ్చీపోయే యాత్రికులు, భక్తులు వేడుకుంటున్నారు.